అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటి, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, జల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలని, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :298 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 11 - మే - 2026

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది.

అమరావతి, మే 10 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు.. మిగతా..2లో

గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందని కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

హైదరాబాద్, మే 10: తెలంగాణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ వెన్నుపోటు పొడిచిందని, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పుడు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచిస్తున్నారని రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.

అభివృద్ధి చేసింది మేమే.. సమాధానం చెప్పండి! మిగతా..2లో

నాపై దుష్ప్రచారం చేస్తున్నారు..
వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్

- జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
- జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్, మే 10: జై శ్రీరామ్ నినాదంతోనే గడీలను బద్దలుకొట్టామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...
ఆ పెద్ద మనసుతో సహకరించండి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి

హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మిగతా..2లో

ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌తో మంత్రి కోమటిరెడ్డి భేటీ..
తెలంగాణ ప్రాజెక్టులపై చర్చ

- ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోశ్ కుమార్ యాదవ్‌తో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదివారం సమావేశం అయ్యారు.
- ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.

హైదరాబాద్, మే 10 : ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోశ్ కుమార్ యాదవ్‌తో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (Minister Komatireddy Venkat Reddy) (ఆదివారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు. హైదరాబాద్‌లో మిగతా..2లో

రాజకీయాలు, ప్రభుత్వాల కంటే
సమాజమే శక్తివంతం

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- ధ్యాన్ మందిరాన్ని ప్రారంభించిన ప్రధాని భారత ఆధ్యాత్మిక విలువలు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయని వ్యాఖ్య

ఢిల్లి : రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే అత్యంత శక్తివంతమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సమాజ శక్తిని మేల్కొల్పినప్పుడే ఏ ఉద్యమమైనా విజయవంతమవుతుందని

విజయ్ ప్రమాణ స్వీకారానికి
భార్య, పిల్లలు గైర్హాజరు

- విజయ్ తల్లిదండ్రులు శోభ, ఎస్.ఏ. చంద్రశేఖర్, నటి త్రిష హాజరు
- విజయ్ భార్య సంగీత స్వర్ణలింగం, పిల్లలు జాసన్ సంజయ్, దివ్య సాషాలు మాత్రం గైర్హాజరు

ఢిల్లి : తమిళనాడు ముఖ్యమంత్రిగా అతిథుల మధ్య ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు విజయ్ . ఈ కార్యక్రమానికి విజయ్ తల్లిదండ్రులు శోభా చంద్రశేఖర్, ఎస్.ఏ. చంద్రశేఖర్, సన్నిహితులు, పార్టీ నాయకులు, మద్దతుదారులు హాజరయ్యారు. వీరితో పాటు నటి త్రిష కృష్ణన్ కూడా ఈ కార్యక్రమంలో కనిపించారు. అయితే, విజయ్ భార్య సంగీత స్వర్ణలింగం, పిల్లలు జాసన్ సంజయ్, దివ్య సాషాలు మాత్రం హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇంత ముఖ్యమైన కార్యక్రమానికి భార్యాపిల్లలు రాకపోవడం గమనార్హం. సోషల్ మీడియా వేదికగా అనేక మంది నెటిజన్లు స్పందిస్తున్నారు. "నటి త్రిష విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. మరోవైపు ఇంత ముఖ్యమైన కార్యక్రమంలో ఆయన భార్య, పిల్లలు లేకపోవడం చూసి చాలా మంది విచారంగా ఉన్నారు" అని ఒక నెటిజన్ రాసుకొచ్చారు. దీంతో పాటు 'ప్రతివాది విదేశాలకు వెళ్లడం, బహిరంగ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. దీనివల్ల పిటిషనర్, పిల్లలు పదేపదే అవమానానికి గురయ్యారు' మిగతా..2లో

తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు
శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

- ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన
- భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ
- ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ

ఢిల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

ప్రధాని ప్రారంభించిన, శంకుస్థాపన చేసిన కీలక ప్రాజెక్టుల వివరాలు ఇవి:

సింగపూర్‌లో మంత్రి
నారా లోకేష్ పర్యటన...



- సోమవారం సింగపూర్‌లో పర్యటించనున్న మంత్రి నారా లోకేష్
- జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు
- ప్రముఖ సంస్థల సీఈవో, సీఎఫ్ఓలతో సమావేశం కానున్నారు
- డీపీ ఆర్కిటెక్ట్స్ ప్రతినిధులతోనూ భేటీ కానున్న లోకేష్

చంద్రబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా
భేటీ అయిన ప్రధాని మోదీ

- జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ
- ప్రధానికి సాదర స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్

అమరావతి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హైదరాబాద్ పర్యటకు విచ్చేశారు. ఈ క్రమంలో, జూబ్లీహిల్స్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి వెళ్లారు. తమ ఇంటికి వచ్చిన ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుమారుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబుతో మోదీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించుకున్నారు. ఈ భేటీలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు సమాచారం. అదే సమయంలో, తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై మాట్లాడుకున్నట్టు తెలుస్తోంది. ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే.

హైదరాబాదులో మోదీ పర్యటన

నాడు పీకలు కోసి..
నేడు నీతులు మాట్లాడటమా?

- వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు
- నాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా
- విద్యా, వైద్య రంగాలను జగన్ సర్కార్ నాశనం చేసిందని ఆరోపణ
- ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టింది వైసీపీయేనని ఫైర్
- పీపీపీ విధానంతోనే మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

చంద్రబాబు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయిన ప్రధాని మోదీ

ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాల నేపథ్యంలో ఈ భేటీ జరగడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు, ప్రధాని మోదీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ గచ్చిబౌలిలో సింధు ఆసుపత్రిని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సింధు ఆసుపత్రిని పరిశీలించారు.

సింగపూర్‌లో మంత్రి నారా లోకేష్ పర్యటన...

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. సోమవారం (మే 11) నాడు ఆయన సింగపూర్ లో పర్యటించనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి అవకాశాలే లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా ఆయన పలు కీలక సమావేశాల్లో పాల్గొంటారు. షెడ్యూల్ ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు ఎంటీఐ కార్యాలయంలో జరిగే జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో లోకేష్ పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం సింగపూర్‌లోని సన్ టెక్ సిటీలో వరుస భేటీలు జరపనున్నారు. మధ్యాహ్నం 1:30 గంటల నుంచి 2:30 గంటల వరకు కమోడిటీస్ ఇంటిలిజెన్స్ సెంటర్ (సీఐసీ) సీఈవో, సీఎఫ్ఓలతో సమావేశమవుతారు. ఆ తర్వాత 2:30 నుంచి 3 గంటల వరకు డీపీ ఆర్కిటెక్ట్స్ సంస్థ ప్రతినిధులతో లోకేష్ భేటీ అవుతారు. రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశాల్లో ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది.

ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌తో మంత్రి కోమటిరెడ్డి భేటీ.. తెలంగాణ ప్రాజెక్టులపై చర్చ

పలు జాతీయ రహదారి ప్రాజెక్టులపై మాట్లాడారు. రీజనల్ రింగ్ రోడ్ పనులు త్వరగా ప్రారంభించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ విజయవాడ చీ౦-65ను 8 లేన్ల విస్తరణపై చర్చించారు. డెత్ రోడ్‌గా మారిన చీ౦-65పై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు. ఎల్బీనగర్ హయత్‌నగర్ మధ్య 7.1 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదించినట్లు వివరించారు. నాగపూర్ తరహాలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాలని కోరారు. ఇప్పటికే డీపీఆర్‌ని వీశీ౯౦కు పంపినట్లు వెల్లడించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు సంతోశ్ కుమార్ యాదవ్ తెలిపారు. మంత్రి కోమటిరెడ్డితో పాటు స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్ సహా ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.. వేదికపై కంటతడి పెట్టిన బండి సంజయ్

జై శ్రీరామ్ నినాదంతోనే పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చామని, అదే నినాదంతో తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడుతూ.. తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారంటూ కంటతడిపెట్టుకున్నారు. తాము సనాతన ధర్మం కోసం పనిచేస్తున్నామని అన్నారు. తమ ధర్మాన్ని కించపరిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. బండి సంజయ్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'జై శ్రీరామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. జై శ్రీరామ్ నినాదమే మాలో పోరాటపటిమ నింపింది. జై శ్రీరామ్ అంటే కాంగ్రెస్ నేతలు భయపడుతున్నారు. పార్టీకి తలవంపులు తెచ్చే పనులు నేను చేయను. రాజకీయంగా ఎదుర్కోలేకే నాపై దుష్ప్రచారం చేస్తున్నారు. భయపడడానికి నేను ఫామ్‌హౌస్‌లోని ఎలుకను కాను. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయి?'.. 'రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. బీజేపీ నేతలు భేదాభిప్రాయాలు వీడాలి. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పోరాడాలి. మోదీ లేనిదే తెలంగాణలో ప్రభుత్వం నడవదు. బెంగాల్‌లో బీజేపీకి గెలుపు అంత సులభంగా రాలేదు. 300 మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం చేశారు. కేరళలోనూ బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. నిధులు ఇచ్చేది మనం.. అభివృద్ధి చేసేదీ మనమే' అని అన్నారు.

విజయ్ ప్రమాణ స్వీకారానికి భార్య, పిల్లలు గైర్హాజరు

అంటూ సంగీత విడాకుల పిటిషన్‌లో పేర్కొన్న విషయాలను గుర్తుచేశారు. "కొత్త సీఎం, కొత్త రాణి? దళపతి విజయ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. కానీ అసలు కథ ముందు ఉంది! భార్య లేదు, పిల్లలు లేరు, కానీ విజయ్ తల్లితో త్రిష ఉన్నారు? ఇది విడాకుల వదంతులను నిజం చేయడమా లేక అనధికారిక నిర్ధరణా? మాటల కన్నా సంగీత గైర్హాజరే ఎక్కువగా మాట్లాడుతోంది!" అని మరో యూజర్ వ్యాఖ్యానించారు. కుటుంబం అందరి దృష్టిని ఆకర్షించాల్సి ఉండాలి. కానీ వారు ప్రమాణ స్వీకారానికే గైర్హాజరయ్యారు. విజయ్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ఆయన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత, కుమారుడు జాసన్ సంజయ్, కుమార్తె దివ్య సాషా ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఇదిలా ఉంటే కార్యక్రమంలో మొత్తం దృష్టి అంతా త్రిష మీదకు మళ్లింది. తమిళనాడుకు ఇది నిజంగా ఎంజీఆర్ – జయలలిత లాంటి సంఘటనే" అని మరొకరు రాశారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు.

పంచాయతీ అభివృద్ధికి కేంద్రం గుర్తింపు..

గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలిచాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబుకు పవన్ అభినందనలు

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి కూడా పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతి కోసం సీఎం అందిస్తున్న సహకారం కీలకమని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

ఒకే చెట్టుకు 14 రకాల మామిడి పండ్లు- చూసేందుకు జనం క్యూ- ఓ రైతు ప్రయోగాల ఫలితం

ఏడాదిలో 6 నెలలు మామిడి పండ్లు కాస్తూనే ఉంటాయి

14 కొమ్మలకు 14 రకాల పండ్లు- రైతు ఉకాభాయ్ భట్టి సుదీర్ఘ ప్రయోగాల ఫలితమిది

ఏ రకం మామిడి చెట్టుకు ఆ రకం మామిడి పండ్లే కాస్తాయి. కానీ ఓ ప్రగతిశీల రైతు ఇంటి ప్రాంగణంలో ఉన్న మామిడి చెట్టుకు ఏకంగా 14 రకాల మామిడి పండ్లు కాస్తాయి. అత్యంత అరుదైన దేశీయ రకాల మామిడి పండ్లు ఈ చెట్టుకు కాస్తున్నాయి. సాధారణంగానైతే మామిడి సీజన్ 2-3 నెలలే. కానీ ఈ స్పెషల్ మ్యాంగో ట్రీపై 14 రకాల పండ్లు వేర్వేరు సమయాల్లో పూతకు, కాపునకు వస్తాయి. దాదాపు 6 నెలల పాటు నిరంతరం ఏదో ఒక రకం మామిడి పండ్లను ఈ చెట్టు ఇస్తూనే ఉంటుంది. ఇంతకీ ఈ విశిష్టమైన వృక్షం ఎక్కడుంది దీనికి 14 రకాల మామిడి పండ్లు ఎలా కాస్తున్నాయి? ఇందుకోసం ఆ ప్రగతిశీల రైతు ఏం చేశారు? ఈ కథనంలో తెలుసుకుందాం.

ఇలా సాధ్యమైంది?

గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా గిర్ కేసర్ రకం మామిడి పండ్ల తోటలకు నిలయం. ఈ జిల్లాలోని ధారి తాలూకా దిటాలా గ్రామానికి చెందిన ఓ ప్రగతిశీల రైతు పేరు ఉకాభాయ్ భట్టి. ఆయన ఇంటి ప్రాంగణంలో ఒక దేశీయ మామిడి చెట్టు ఉంది. ఆ చెట్టుపైనే 14 రకాల మామిడి పండ్లను పండించాలని ఉకాభాయ్ భావించారు. ఇందుకోసం ప్రయోగాత్మకంగా మల్టిపుల్ టాప్ వర్కింగ్ అనే ప్రత్యేకమైన అంటుకట్టే పద్ధతిని ఆయన ఉపయోగించారు. దేశీయ మామిడి చెట్టుకు ఉన్న ప్రధానమైన లావుపాటి కొమ్మలను కొంత ఎత్తులో కత్తిరించారు. కత్తిరించిన కొన్ని రోజులకు ఆ గాయాల భాగాల నుంచి కొత్తగా లేత కొమ్మలు పుట్టుకొచ్చాయి.గుజరాత్‌లోని ప్రసిద్ధ గిర్ కేసర్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 14 రకాల నాణ్యమైన మామిడి చెట్ల కొమ్మలను ఉకాభాయ్ సేకరించారు. చెట్టుకు ఉన్న 14 వేర్వేరు కొత్త కొమ్మలపై, సేకరించిన 14 రకాల మామిడి కొమ్మలను విడివిడిగా అంటుకట్టారు. ఒక కొమ్మపై కేసర్, ఇంకొక కొమ్మపై అల్ఫోన్సో, మరో కొమ్మపై లంగ్డా ఇలా ప్రతీ కొమ్మకూ ఒక రకాన్ని అమర్చి గ్రాఫ్టింగ్ టేప్‌తో గాలి చొరబడకుండా గట్టిగా కట్టేశారు. కొన్ని వారాల్లోనే ఆ 14 రకాల కొమ్మలు ప్రధాన వృక్షంతో పూర్తిగా కలిసిపోయి, ఆ చెట్టు నుంచి వచ్చే పోషకాలతో స్వతంత్రంగా పెరగడం ప్రారంభించాయి. ఆయా గ్రాఫ్టింగ్ జాయింట్ల కింద వచ్చే నాటు చిగుళ్లను ఆయన ఎప్పటికప్పుడు తుంచేస్తూ, కేవలం అంటుకట్టిన రకాలే పెరిగేలా జాగ్రత్త పడ్డారు. ఈ విధంగా ఒకే చెట్టుపై 14 రకాల మామిడి పండ్లను ఉకాభాయ్ విజయవంతంగా

మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు... ఆ పెద్ద మనసుతో సహకరించండి

మొదటి పేజి తరువాయి

మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్ల నిధులిచ్చింది

మొదటి పేజి తరువాయి

తెలంగాణ అభివృద్ధిలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వ పాత్రను వివరిస్తూ కిషన్ రెడ్డి కీలక గణాంకాలను వెల్లడించారు. గత 11 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఏకంగా రూ. 12 లక్షల కోట్ల నిధులను కేటాయించిందన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల కోసం రూ. 1.85 లక్షల కోట్లు ఇచ్చామన్నారు. ఇందులో భాగంగా 5 వందేభారత్ రైళ్లు, 42 రైల్వేస్టేషన్ల అభివృద్ధి, అలాగే 3 బుల్లెట్ ట్రైన్స్ కూడా తెలంగాణకు కేటాయించామని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సన్న బియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం నిధులు ఇస్తోందని స్పష్టం చేశారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ప్రసంగించిన కిషన్ రెడ్డి.. 'ఇవన్నీ రాహుల్ గాంధీ ఇచ్చారా? లేక కేసీఆర్ తెచ్చారా? ఇది మోదీ ప్రభుత్వ నిబద్ధత కాదా?' అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై విమర్శలు చేస్తూ.. ఆయన కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ మత రాజకీయాలకు తెరలేపిందని, పేరుతో ప్రభుత్వం ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తోందని మండిపడ్డారు.

గాంధీ కుటుంబం చేతిలో తెలంగాణ బందీ

'పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ, ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలో చిక్కుకుపోయింది. అబద్ధపు గ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటు. కానీ మేము మాట తప్పం కాబట్టే కేంద్రంలో 3సార్లు అధికారంలోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

ఎక్కడైనా బీజేపీదే విజయం!

దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ కూటమి అధికారంలో ఉండటమే మా పనితీరుకు నిదర్శనమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత

ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలిచామని, ఈసారి ఆ విజయపరంపర మరింత కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ విముక్తి చెందాలంటే అది కేవలం 'మోదీ గ్యారంటీ'తోనే సాధ్యమని ఆయన పునరుద్ఘాటించారు.

నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా?

మొదటి పేజి తరువాయి

అమరావతి : వైసీపీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి.. నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

వైద్య రంగంలో వాస్తవాలు ఇవి

ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్‌ను ఏపీకి తీసుకొచ్చింది చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. "ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం తప్ప జగన్ చేసిందేమిటి? రూ.8,480 కోట్ల అంచనాతో 17 కాలేజీల నిర్మాణానికి కేంద్రం నిధులు మినహా రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు" అని ఆరోపించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పనులు ఆలస్యమవుతాయనే ఉద్దేశంతోనే ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని ఎంచుకున్నామన్నారు.

ఈ విధానం ద్వారా రెండేళ్లలో 2500 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. పీపీపీ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కేటాయించి పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.

విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారు

జగన్ రెడ్డి హయాంలో విద్యా రంగం పూర్తిగా నాశనమైందని కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 మధ్య విద్యా ప్రమాణాల్లో మూడో స్థానంలో ఉన్న ఏపీ, 2019-24 నాటికి 19వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు. "ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. వేలాది స్కూళ్లను మూసివేసి గ్రామీణ విద్యార్థులను చదువుకు దూరం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత 62 శాతానికి పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని 85 శాతానికి పెంచిన ఘనత నారా లోకేశ్‌ది. అధికారంలోకి రాగానే 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం" అని తెలిపారు. జగన్ పాలనలో విద్యార్థులు కనీసం అంకెలు, అక్షరాలు కూడా గుర్తించలేని స్థితికి దిగజారారని 'అసర్' సంస్థ నివేదికను ఉటంకించారు. నాడు-నేడు పేరుతో రంగులేసుకుని వేల కోట్లు దిగమింగారని, ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.

ఆస్తులు తాకట్టు పెట్టింది మీరు కాదా?

పీపీపీ పేరుతో ఆస్తులు దోచిపెడుతున్నారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలను రవీంద్ర తిప్పికొట్టారు. రాష్ట్ర ఆస్తులను, చివరికి తాగుబోతులను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులను ప్రైవేటుకు కట్టబెట్టారని, అమరావతి భూములను తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఒక్క విశాఖలోనే కలెక్టరేట్‌తో సహా 13 కీలక ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రూ.1600 కోట్లు అప్పు చేశారని, దీనిని ప్రజాధనం దుర్వినియోగం అంటారని అన్నారు.

వ్యవస్థల విధ్వంసం, అరాచక పాలన

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవస్థల విధ్వంసం తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదని మంత్రి అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి, అమరావతిని చంపి, పోలవరాన్ని నాశనం చేశారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలపై దాడులు, ప్రశ్నించిన వారిపై హత్యలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. మద్యంపై వేల కోట్లు దండుకుని, ఆ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారని అన్నారు. చివరికి ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కును అమ్మేయడానికి కూడా ప్రయత్నించిన నీచుడు జగన్ అని, ఈ దుర్మార్గాలను నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యమే బట్టబయలు చేశారని పేర్కొన్నారు. "చిన్నప్పుడు చదువుకున్న శాకాహారిగా మారిన మొసలి కథలా వైసీపీ నేతల కబుర్లు ఉన్నాయి. అడుగడుగునా అరాచకాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు" అని కొల్లు రవీంద్ర తీవ్రంగా విమర్శించారు.

తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు. కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు. గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు. పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు. ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు.

సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే శక్తివంతం

మొదటి పేజి తరువాయి

అన్నారు. సమాజాన్ని ఏకం చేయడంలో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ విశేష పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఆదివారం బెంగళూరు పర్యటనలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్తగా నిర్మించిన ధ్యాన్ మందిర్ ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'భారత ఆధ్యాత్మిక విలువలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ పురాతన సంప్రదాయాల నుంచే స్ఫూర్తి కొనసాగుతోంది. ఆ స్ఫూర్తితోనే 45 ఏళ్ల క్రితం శ్రీశ్రీ రవిశంకర్ 45 ఏళ్ల క్రితం ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనే విత్తనం నాటారు. ఈరోజు అది మహా వటవృక్షంలా ఎదిగింది. ఏ ఉద్యమమైనా సమాజ శక్తి తోడైతేనే విజయం సాధిస్తుంది. ప్రతి ముఖ్యమైన కార్యక్రమానికి సమాజ శక్తిని మేల్కొలపడం అత్యవసరం. నేను ఎప్పుడూ ఒక విషయాన్ని నమ్ముతాను. రాజకీయాలు, ప్రభుత్వాల కంటే సమాజమే ఎక్కువ శక్తివంతం. దేశ నిర్మాణంలో ప్రజలు చురుకుగా పాల్గొంటేనే ఏ ప్రభుత్వం విజయవంతమవుతుంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'తన కోసం కాదు- ఇతరుల కోసం జీవించడం'

భిన్నత్వంలో ఏకత్వమే మన దేశాన్ని కలిపి ఉంచుతోందని ప్రధాని మోదీ అన్నారు. 'భారత్ అనేక వైవిధ్యాలతో నిండిన దేశం. ఎన్నో భాషలు, సంప్రదాయాలు, ఆచారాలు, పూజా విధానాలు ఉన్నాయి. ఈ అంతా కలిపి ఉంచే మూల సూత్రం ఏమిటన్న ప్రశ్న మనలో

తలెత్తుతుంది. దానికి సమాధానం మన కోసం కాకుండా ఇతరుల కోసం జీవించడం. సంకల్పం స్పష్టంగా ఉండి, సేవాభావంతో పని చేస్తే ప్రతి ప్రయత్నం మంచి ఫలితాలనే ఇస్తుంది.' అని మోదీ చెప్పారు. సభ జరిగిన ప్రాంగణంలోని పద్మాకార పైకప్పును ప్రస్తావిస్తూ ప్రధాని సరదాగా వ్యాఖ్యానించారు. 'ఇంకేం జరిగినా మనమందరం కమలం నీడలోనే ఉన్నాం. గురుదేవ్ ఆశీస్సులతో ఈ కమలం దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది' అని పేర్కొన్నారు.

డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రగామి : మోదీ

డిజిటల్ యుగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని కూడా ప్రధాని ప్రస్తావించారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందని చెప్పారు. స్టార్టప్ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని, మౌలిక వసతులు, అంతరిక్ష సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుత పురోగతి సాధిస్తోందని తెలిపారు. ఈ విజయాల వెనుక యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత్ కేవలం శాస్త్రీయ ఆవిష్కరణల్లో భాగస్వామి మాత్రమే కాదని, అనేక రంగాల్లో నాయకత్వం వహిస్తోందని అని మోదీ పేర్కొన్నారు. సాంకేతికత ద్వారా దూరంగా ఉన్నవారు కూడా వెంటనే కలిసే పరిస్థితి వచ్చిందని, అయితే ప్రపంచంతో అనుసంధానం ఎంత ముఖ్యమో మనతో మనం అనుసంధానం కావడం కూడా అంతే అవసరమని ప్రధాని వ్యాఖ్యానించారు. మానసిక ప్రశాంతత కలిగిన, సామాజిక బాధ్యత గల యువతే వికసిత్ భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. యోగా, ధ్యానం, మానసిక ఆరోగ్య కార్యక్రమాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు.

పెట్రోల్ బంక్ లో తాగునీటి సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు..

బోనగిరి రాజేష్..

విజేత:మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో వినియోగదారుల కోసం తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసినందుకు టీఆర్‌పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల పెట్రోల్ బంక్‌లో తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రతిరోజూ పెట్రోల్ బంక్‌ను వినియోగించే వాహనదారులకు ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించిన పెట్రోల్ బంక్ యాజమాన్యానికి, సంబంధిత అధికారులకు టీఆర్‌పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వినియోగదారులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రజా సేవలో మంచి ఉదాహరణగా నిలిచారని ఆయన అన్నారు.

బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



విజేత:మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్ళపల్లి మండలం ఆకినపల్లి గ్రామంలో శనివారం రోజున గ్రామ ప్రజలందరూ కలిసి ఎంతో అంగ రంగా వైభవంగా నిర్వహిస్తున్న బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే "గండ్ర వెంకట రమణా రెడ్డి. మొగుళ్ళపల్లి మాజీ జెడ్పిటిసి – ప్రస్తుత పర్లపల్లి గ్రామ సర్పంచ్ – జోరుక సదయ్య. ముందుగా వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మరియు జోరుక సదయ్య మొక్కలు సమర్పించారు. వారు మాట్లాడుతూ భూలక్ష్మి మహాలక్ష్మి బొడ్రాయి కృపతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని వారు వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారివెంట సొసైటీ డైరెక్టర్ "మెట్టు వెంకటస్వామి", మాజీ సర్పంచ్ "దూడపాక భద్రయ్య", మాజీ ఉప సర్పంచ్ "ఐలుకొమూరు", గ్రామశాఖ అధ్యక్షుడు "ఎలవేని శ్రీనివాస్", సరిగొమ్ముల సతీష్, గడ్డం శ్రీధర్, పాకాల గురునాథ్ రెడ్డి, పాకాల అశోక్ రెడ్డి, దూడపాక సమ్మయ్య, సుంకిత వీరస్వామి, రమేష్ రేళ్ళ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, కక్కెర్ల ప్రదీప్, సిలివేరు మహేందర్, మామిండ్ల హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్..

విజేత: జయశంకర్ భూపాలపల్లి: హైదరాబాదులోని జెన్వి కన్వెన్షన్ హాల్లో భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడం ఉమేష్ గౌడ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కొడవటంచ ఆలయ చైర్మన్ శ్రీ నాయినేని సంపత్ రావు ,రేగొండ పి.ఎ.సి.ఎస్ చైర్మన్ విజన్ రావు , సూరం వీరేందర్ ,పత్తి ప్రభాకర్ ,మేకల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే దొంగతనం గ్రామంలో కలకలం

విజేత కృష్ణ : కృష్ణ మండలం గుడెబాల్లూరు గ్రామంలో పట్టపగలే ఇంట్లో దొంగతనం జరగడంతో స్థానికంగా కలకలం రేగింది. గ్రామానికి చెందిన కురువ నర్సప్ప అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే, ఇంటి యజమాని పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలో ఉన్న బంగారు నగలు, నగదును అపహరించుకుపోయారు. సుమారు రూ.మూడు లక్షలు విలువైన సొత్తు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు పగలగొట్టి ఉండడం గమనించి లోపలికి వెళ్లి చూడగా బీరువాలో ఉన్న వస్తువులు చెల్లచెదురుగ పడి ఉండడం తో బోరున ఏడ్చారు దొంగతనం జరిగింది అని తెలుసుకున్నారు పోలీసులకు ఫిర్యాదు చేశారు పట్టపగలు ఇలా దొంగతనం జరగడంతో గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు గస్తీ పెంచాలని గ్రామస్థులు కోరూతున్నారు

మంత్రి కొడుకైనా సరే నిష్పక్షపాత విచారణ జరగాల్సిందే!

పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి నూపా సరోజిని డిమాండ్

విజేత, ములకలపల్లి : హైదరాబాద్‌కు చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ అత్యాచారానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నూపా సరోజిని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను నిరసిస్తూ ఆదివారం ములకలపల్లి. నందు పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూపా సరోజినీ మాట్లాడుతూ.. అధికార గర్వంతో, పదవుల అండతో మహిళలపై, ముఖ్యంగా మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడటం సభ్యసమాజం తలదించుకునే విషయమని అన్నారు. ఫామ్‌హౌస్‌కు పిలిపించి, మద్యం తాగించి అఘాయిత్యం చేయడం బండి భగీరథ క్రూరత్వానికి పరాకాష్ట అని మండిపడ్డారు.పక్షపాతం లేని విచారణ: "కేంద్ర మంత్రి కొడుకు అనే కారణంతో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు."చట్టం అందరికీ ఒక్కటే: "సామాన్యుడికి ఒక న్యాయం, మంత్రి కొడుక్కి ఒక న్యాయమా? పెట్ బషీరాబాద్ పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలి." "తప్పు చేసి పైగా ఎదురుదాడి చేస్తూ బాధితురాలి కుటుంబంపైనే ఎక్స్‌టార్షన్ కేసులు పెట్టడం సిగ్గుచేటు. ఇది బాధితులను మానసికంగా వేధించడమే." మంత్రి బండి సంజయ్ తన పదవికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని, నిందితుడికి ఎటువంటి రాజకీయ అండదండలు అందకుండా చూడాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలను ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు ములకలపల్లి మండల కమిటీ నాయకురాల ఇరప జయ. అప్పక లాలమ్మ. కడారి మంగమ్మ. సోడే ముత్తమ్మ. మడకం భీమమ్మ. సోడె సరోజినీ. తదితరులు పాల్గొన్నారు

ఉల్టా కేసుపెట్టి మరింత ఇరుక్కున్న బండి భగీరథ్

నిర్మల్‌లో ఎలాంటి కేసు పెట్టలేదు

ఆరోపణలు కొట్టిపారేసిన ఎస్పీ జానకి షర్మిల

విజేత కరీంనగర్ ప్రతినిధి : మైనర్ అమ్మాయిని లైంగికంగా వేధించాడు అని ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ ఆ కేసులోనుండి బయటపడేందుకు చేసిన ఎత్తుగడే ఆయనను మరింత ఇందులో ఇరికించింది అని న్యాయనిపుణులు అంటున్నారు. బాధితురాలు, ఆమె తల్లితండ్రులు బండి భగీరథ్ మీద ఫిర్యాదు చేస్తున్నారు అనే కంగారులో బండి సంజయ్ టీం వెంటనే కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలి మీదనే ఉల్టా కేసు బుక్ చేయించారు. అయితే ఇరుక్కుపోయాననే భయం వల్లనో, లేదా నిజాలను దాచాలనే ప్రయత్నం వల్లనో బండి భగీరథ్ ఆ ఫిర్యాదులో ఆ అమ్మాయితో జరిగిన అనేక అంశాలను పూసగుచ్చినట్టు రాశాడు. ఇప్పుడు అవే బాధితురాలు పెట్టిన పోక్సో కేసులో కీలక సాక్ష్యాలుగా మారాయి. మైనర్‌తో ఇష్టపూర్వక లైంగిక సంబంధాలు కలిగి ఉన్నా అది పోక్సో చట్టం కింద నేరమే. అలాంటిది బాధితురాలు స్పష్టంగా తనను మత్తులోం ఉంచి లైంగిక దాడికి పాల్పడ్డాడు అని ఫిర్యాదు చేశాక, చట్టం ప్రకారం దాని పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయి. బాధితురాలు ఆర్థికంగా బలమైన కుటుంబం నుండే వచ్చింది. కాబట్టి వాళ్లు బెదిరిస్తే రూ 50,000 ఇచ్చాను అని బండి భగీరథ్ ఫిర్యాదులో పేర్కొనడం ఆయనను ఇంకా ఇరికిస్తుంది. ఏ తప్పూ చేయకపోతే రూ 50,000 ఎందుకు ఇస్తారు ఎవరైనా? అయినా కేంద్ర మంత్రి కొడుకును బెదిరించే సాహసం ఎవరైనా చేస్తారా? "హనీ ట్రాప్" చేశారు అని ఫిర్యాదు చేయడం కూడా బండి భగీరథ్‌ను దోషిగా నిర్ధారిస్తుంది. ఒకసారి అటువైపు మైనర్ బాలిక ఉన్నాక హనీ ట్రాప్ అనే పదమే చెల్లుబాటు కాదు. ఏప్రిల్ నెలలో నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో సదరు అమ్మాయి మీద ఇంకో కేసు బుక్ అయ్యింది అని బండి భగీరథ్ ఫిర్యాదులో ఒక అబద్ధం రాశాడు. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల అలాంటి కేసు ఏదీ నమోదు కాలేదు అని కొట్టిపారేయడంతో బండి భగీరథ్ మరింత ఇరుక్కున్నాడు. మొత్తానికి కేసు నుండి తప్పించుకోవడానికి బండి సంజయ్ పుత్రరత్నం చేసిన ఎత్తుగడ ఆయనకే బెడిసికొట్టింది.

నిరుపేద కుటుంబానికి రామకృష్ణ సేవాసమితి ఆర్థిక చేయూత

అనారోగ్యంతో మృతిచెందిన యువకుడి కుటుంబానికి రూ.5 వేల సాయం

విజేత, చొప్పదండి : రామకృష్ణసేవాసమితిచొప్పదండి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుపేదల అంత్యక్రియల ఆర్థిక సహాయ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఒక కుటుంబానికి ఆర్థిక చేయూత అందించారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు, పాత వేదురుగట్ట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో నివాసం ఉంటున్న కడమంచి రమేష్ (35) యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న వారి కుటుంబ సభ్యులు సహాయం కోసం రామకృష్ణ సేవాసమితిని సంప్రదించారు.వెంటనే స్పందించిన దాత తాటిపెల్లి అజిత్ చంద్ర తండ్రి రవీందర్ రామకృష్ణ సేవాసమితి సత్సంగ్ వ్యవహారాల ఇంచార్జ్ ఉడుత శంకరార్య చేతుల మీదుగా బాధితకుటుంబానికిరూ.5,000/- నగదుఅందజేశారు ఈ సందర్భంగా ఉడుత శంకరార్య మాట్లాడుతూ కడమంచి రమేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ ఈశ్వరుడు ప్రసాదించాలని కోరారు.ఆపద సమయంలో ఆదుకున్న తాటిపెల్లి అజిత్ చంద్రకి, రామకృష్ణ సేవాసమితికి కడమంచి రమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలిపారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కొక్కుల కనకన్న, సభ్యులు పడకంటి కృష్ణ,సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

బండి సంజయ్ రాజీనామా చేయాలి

విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా చొప్పదండి అసెంబ్లీ పరిధిలోని బోయినపల్లి మండలంలో బిఆర్ఎస్ నాయకుడు కొంకటి శేఖర్ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలని ఆదివారం డిమాండు చేశారు బండి సంజయ్ కుమారుడిపై పై వచ్చిన ఆరోపణలపై వెంటనే ఎఫ్ ఐ ఆర్ ఫోక్సో కేసు నమోదు చేయాలని ఆయన అన్నారు బాధితురాలికి న్యాయం చేయడంలో ఆలస్యం జరుగుతోందని రాజకీయ ఒత్తిళ్ల వల్ల కేసు నమోదు కాలేదని విమర్శించారు బేటి బచావో నినాదం కేవలం ప్రకటనలకే పరిమితమా అని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం పక్కదారి

విజేత,కరీంనగర్ : కరీంనగర్లో పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం బహిరంగంగానే పక్కదారి పడుతుంది రాత్రివేళ ద్విచక్ర వాహనంపై ప్రభుత్వ ముద్ర ఉన్న సంచుల్లో బియ్యాన్ని తరలిస్తున్న వీడియో సామాజిక మధ్యమాల్లో వైరల్ గా మారింది గుట్టు చప్పుడు కాకుండా సాగిన ఈ దందా ఇప్పుడు సాగుతూ ఉండడం పై స్థానికులు మండిపడుతున్నారు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

కరీంనగర్ దోపిడీ కేసులో పురోగతి పశ్చిమ బెంగాల్లో నిందితుడి అరెస్ట్

విజేత, కరీంనగర్ : కరీంనగర్ లోని పి ఎం జె జ్యువెలరీ లో జరిగిన భారీ దోపిడీ కేసులో పోలీసులు పురోగతి సాధించారు చోరీకి పాల్పడిన బంగారాన్ని విక్రయిస్తుండగా పశ్చిమ బెంగాల్ లో ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు అతని వద్ద నుంచి కొంత బంగారం స్వాధీనం చేసుకున్నారు నగలు కొనుగోలు చేసిన వ్యక్తిని కూడా అరెస్టు చేశారు పరారీలో ఉన్న మరో ఐదుగురు దొంగల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నారు

మొండోను తోపు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

విజేత,రామసముద్రం : మండలకేంద్రం లోని కుదురుచీమనపల్లె సమీపంలో మొండోని తోపు లో కొలువైన గంగమ్మకు ఆదివారం కృష్ణారెడ్డి లిఖిత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి ఆలయం వద్ద పచ్చని తోరణాలు కట్టి పుష్పాలతో అమ్మవారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలకు విచ్చేసిన భక్తులు, ప్రజలకు కృష్ణారెడ్డి లిఖిత దంపతులు అన్న సంతర్పణ చేశారు.

అనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్న జిటిఆర్

విజేత,సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేటలోని సామాజిక వేత, సంఘసంస్కర్త అయినటువంటి జిటిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మోమిన్ పేటలోని హెల్ప్ హాల్ సొసైటీ లో అనాధ పిల్లల సమక్షంలో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిటిఆర్ మాట్లాడుతూ అనాధాశ్రమంలో అనాధ పిల్లల మధ్యన జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అనాధ పిల్లలు దేవునితో సమానమని, వారికి ఎటువంటి సహాయం కావాలన్నా నేను ముందుటానని అన్నారు.ఈ సందర్భంగా అనాధ పిల్లలకు భోజనాలు సమకూర్చి, వారితో పాటు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అంబులెన్స్ చరణ్, పోలీస్ పుండరీకం, సలీం, రఫీక్ , తిరుపతి, రాజశేఖర్, చంటి, బన్నీ, అరుణ్, అనిల్, ఆకాష్,మాణిక్యం, కాలనీవాసులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో జనసేన యువనేత మండలనేని చరణ్ తేజ ప్రత్యేక పూజలు

విజేతచిలకలూరిపేట : ఆధ్యాత్మిక క్షేత్రమైన శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ నాయకుల సందడి నెలకొంది. నియోజకవర్గ జనసేన పార్టీ యువనేత, ప్రముఖ సేవా దృక్పథం కలిగిన ప్రదాత మండలనేని చరణ్ తేజ ఆదివారం శ్రీకాళహస్తిని సందర్శించారు. వీరితో శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మరియు ప్రముఖ దర్శకులు మెహర్ రమేష్, జనసేన ముఖ్య నేతలు కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మండలనేని చరణ్ తేజ, నియోజకవర్గ ప్రజల క్షేమం కోరి ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. యువతను సమన్వయం చేస్తూ జనసేనాని ఆశయాలను జనంలోకి తీసుకెళ్లడంలో మండలనేని పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లు అందరూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేయించుకోవాలి

నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఓటరు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) మ్యాపింగ్ చేసుకోవాలని కమిషనర్ దిలీప్ కుమార్ కోరారు. ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 2002 ఓటరు జాబితా ఆధారంగా ఇప్పుడు ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. 2002 ఓటర్ జాబితాలో పేరు ఉంటే, ప్రస్తుతం 2025 ఓటరు జాబితాలోని పేరుతో సెల్ఫ్ మ్యాపింగ్ చేసుకోవచ్చని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్ (మునిసిపల్ లో వార్డ్ ఆఫీసర్లు, కొన్ని చోట్ల అంగన్ వాడీ టీచర్లు, ఆర్.పీలు బి ఎల్ ఓ గా ఉన్నారు). వారి ద్వారా మ్యాపింగ్ చేయించుకోవచ్చని అన్నారు. మన ప్రస్తుత ఓటర్ కార్డ్ ని 2002 జాబితాలో ఉన్న వాళ్ళ ఓటర్ కార్డును లింకు చేసుకోవడం లేదా మనకు 2002లో ఓటు ఉంటే దాంతో మనం మనల్ని లింక్ చేసుకోవడం ద్వారా మ్యాపింగ్ చేసుకోవాలని కోరారు. బి ఎల్ ఓ ని కలిసి 2002లో ఓటర్ జాబితాలో తల్లితండ్రి ఎవరి పేరు ఉందో వాళ్ళ ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్ నియోజకవర్గ పేర్లు వివరాలన్నీ అందజేస్తే, ప్రస్తుతం మీరు నివాసం ఉండే ప్రాంతం లో ఓటును మీ పేరుతో మ్యాపింగ్ చేస్తారని తెలిపారు. ప్రస్తుత ఓటు ఎక్కడుందో అక్కడి బి ఎల్ ఓ తోనే మ్యాపింగ్ చేయించుకోవాల్సి ఉంటుందని కమిషనర్ సూచించారు. ఎస్ ఐ ఆర్ అనేది అందరికీ వర్తిస్తుందని, ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా మ్యాపింగ్ చేసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ పూర్తయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రీ మ్యాపింగ్ కొనసాగుతోందని, త్వరలో ఎస్ ఐ ఆర్ ప్రారంభమవుతుందని తెలిపారు. మ్యాపింగ్ ఎన్యూమనరేషన్ ఫామ్ తో పాటు ఈసీ పేర్కొన్న డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. మ్యాపింగ్ పూర్తయిన వాళ్లు ఎటువంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం ఉండదని అన్నారు. 2002 ఓటర్ జాబితాలోని వివరాలకు ప్రస్తుత జాబితాలోని వివరాలకు స్వల్ప తేడాలున్నా మ్యాపింగ్ పూర్తవుతుందని అన్నారు. ఎస్ ఐ ఆర్ ఆవశ్యకతను గుర్తిస్తూ, అందరూ మ్యాపింగ్ చేయించుకోవాలని కోరారు.

పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కు కట్టు దిట్టమైన భద్రతా చర్యలు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మే 13న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ - 2026 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు నగరంలో మొత్తం 15 ఎగ్జామినేషన్ సెంటర్ లలో పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. పరీక్ష జరిగే రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పరీక్షా కేంద్రము పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (పాత సెక్షన్ 144 సి.ఆర్.పి.సి) అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి

మించి గుంపులుగా చేరడం నిషేధమన్నారు. అలాగే మే 13న పరీక్ష కేంద్రాల సమీపంలోని ఇంటర్ నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని సీపీ అన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ సీపీ విద్యార్థులకు " ఆల్ ది బెస్ట్ " తెలిపారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్

విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఈ నెల 13 నుండి 19 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో ఉదయం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టడియన్ లు, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ ల సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులదే ప్రముఖ పాత్ర అని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. సి. ఎస్, డి.ఓ.లు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాల్లో వెంటనే సీ.సీ కెమెరాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రశ్నా పత్రాల బండిల్ లను సీ.సీ కెమెరా ల ముందే ఓపెన్ చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. సెల్ ఫోన్ లను ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలో అనుమతించే ప్రసక్తే లేదని, సి.ఎస్, డి. ఓ లు కూడా పరీక్ష జరుగుతున్న సమయంలో పోలీస్ కస్టడీలోనే ఉంచాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు ముందే ఇన్విజిలేటర్ ల సమావేశం నిర్వహించి తగిన నియమ నిబంధనలు వివరించాలని సి.ఎస్, డి.ఓ లను ఆదేశించారు. ప్రతి రోజు ఫ్లయింగ్, సిట్టింగ్, ఇంటర్ బోర్డు స్క్వాడ్ లతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తారని అన్నారు. సి.ఎస్, డి.ఓ లు ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. పరీక్ష ప్రారంభం అయ్యాక అయిదు నిమిషాల వరకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించవచ్చని తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులను పరీక్షా హాలు లోకి పంపే ముందే క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించే బాధ్యత సీ.ఎస్, డి.ఓ లదేనని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, విద్యా శాఖ, విద్యుత్, ఆర్టీసీ, హెల్త్, పోస్టల్, పోలీస్ అధికారులతో ఇదివరకే సమన్వయ సమావేశం జరిగిందని, పరీక్ష కేంద్రాల వారీగా సి.ఎస్, డి.ఓ లు సంబంధిత స్థానిక అధికారులకు తగిన ఏర్పాట్ల కోసం లెటర్ లు రాయాలని ఆదేశించారు. పరీక్షల

నిర్వహణకు ముందు, పరీక్ష జరుగుతున్న సమయంలో, పరీక్ష పూర్తయిన తరువాత తీసుకోవాల్సిన చర్యలను పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు నుస్రత్ జహాన్, రజియా సుల్తానా, ఖిల్లా బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఖాలిక్, బల్క్ అధికారి చిన్నయ్య లు తెలియజేశారు.

ప్రధాని మోదీ సభకు తరలిన కృష్ణ మండల కాషాయ దళం

విజేత కృష్ణ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జనాగ్రహ భారీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు కృష్ణ మండలానికి చెందిన బీజేపీ కార్యకర్తలు ఆదివారం హైదరాబాద్‌కు బయలుదేరారు కృష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కాషాయ కండువాలు ధరించి, పార్టీ జెండాలు చేతబట్టి టీజీఎస్ఆర్టిసి బస్సులో బయలుదేరారు. పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు అని ప్రధాని మోదీ గారి నాయకత్వాన్ని బలపరిచేందుకు మండలం నుండి కార్యకర్తలం అందరం తరలివెళ్తున్నాం సభ విజయవంతం చేయడమే మా లక్ష్యం అని మండల నాయకుడు నల్లే నర్సప్ప తెలిపారు బస్సు ముందు నిలబడి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ కార్యకర్తలు ఉత్సాహంగా కనిపించారు. సభకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది తరలివచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపారు అని వారు అన్నారు

సహారా ఇండియా ఖాతాదారులకు రావలసిన డబ్బులు వెంటనే పూర్తిగా చెల్లించాలి

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతి

పత్రం అందజేసిన సహారా ఇండియా మేనేజర్లు..

విజేత: జయశంకర్ భూపాలపల్లి జిల్లా : సహారా ఇండియా ఖాతాదారులకు రావాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని అలాగే 2023 ఏప్రిల్ నుండి 2026 మే వరకు మెచ్యూరిటీ పూర్తయిన ఖాతాదారులకు సి ఆర్ సి ఎస్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని సహారా బాధితులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చింతపండు నవీన్/మల్లన్న కి వినతిపత్రం అందజేశారు. కరోనా తర్వాత చెల్లింపులు నిలిచిపోవడంతో వేలాది కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డబ్బులు చెల్లిస్తామని ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ అనేక మంది ఖాతాదారులకు పూర్తి చెల్లింపులు జరగలేదని, విడతల వారీగా కాకుండా మొత్తం ఒకేసారి చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సి ఆర్ సి ఎస్ పోర్టల్ ద్వారా చెల్లింపులు జరుగుతున్న నేపథ్యంలో, గడువు పూర్తయిన అన్ని ఖాతాదారులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సహారా ఇండియా మేనేజర్లు బోనగిరి సమ్మయ్య, తోట రాజయ్య, కారుకూరి చంద్రమౌళిఫీల్డ్ వర్కర్స్ జాలిగపు సదానందం,సబ్బాని శ్రీనివాస్,భాస్కరి తిరుపతి కుమార్, తోట స్వామి, మాయ సమ్మయ్య, సామల చంద్రమూర్తి, ఎండీ సాజిద్, అరబాటి జీజాబాయి, నగేష్, పుల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ పాల్గొనున్న ఎమ్మెల్యే షాజాహాన్ బాషా

విజేత,రామసముద్రం : నేడు రామసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించునున్న పిజిఆర్ఎస్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ తెలిపారు,ఈ సమావేశానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజాహాన్ బాషా అధ్యక్షత వహించనున్నారని, మండలంలోని అన్ని శాఖల అధికారులు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల గ్రామాల నుండి ప్రజలు పాల్గొని వారి వారి సమస్యలను ఎమ్మెల్యే షాజాహాన్ బాషా మరియు అధికారుల దృష్టికి తెచ్చి తక్షణ చర్యలు పరిష్కారములు చేసుకోవాలని ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ తెలియజేసారు.

మడుపతి వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు

విజేత,సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మడుపతి శ్రీదేవి వీరన్న దంపతుల పుత్రిక భవాని సంగమేశ్వర్ ల వివాహము అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడారు.వివాహ వేడుకలో స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అభిమానులు పులిమామిడి రాజు కి ఘన స్వాగతం పలికారు.వివాహ మండపం సందడి వాతావరణంలో కళకళలాడింది. పలువురు ప్రముఖులు వధూవరులకు ఆశీస్సులు అందించారు.సాంప్రదాయ పద్ధతిలో వివాహ కార్యక్రమం నిర్వహించారు. కుటుంబ సభ్యులు అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిసింది. ఇట్టి వేడుకలో గందిగె రాజు, నాగులపల్లి సర్పంచ్ శివానందం, బోడగామ నాగభూషణం, మడుపతి వీరయ్య స్వామి, విట్టల్ రెడ్డి మరియు పి ఎం ఆర్ యు వసేన నాయకులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

10 మంది అరెస్ట్

రూ.5 వేలు నగదు సీజ్

విజేత,ఎడ్లపాడు : గ్రామ శివారు ప్రాంతంలో జరుగుతున్న జూద కార్యకలాపాలపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 5,100 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.ప్రజలెవరూ ఇటువంటి జూద వ్యసనాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని వారు సూచించారు.

గణపురం హనుమాన్ మాల దారణ స్వాముల నగర సంకీర్త

విజేత ,గణపురం : గణపురం మండల కేంద్రంలో హనుమాన్ మాల ధారణ స్వాములు నగర సంకీర్తనలోభాగంగా దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి మొదలై, ఎల్లమ్మ తల్లి, సాయిబాబా గుడి, నాగ వీధిలోని నాగన్న, రెడ్డి గుడి, గ్రామదేవతలు భూలక్ష్మి, రామాలయం, కోటగుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి నగర సంకీర్తన భజన పాటలతో ఘనంగా జరిపారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం

డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల కంటైనర్ ను ఢీ కొట్టిన కారు.

కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి.

విజేత, ఇబ్రహీంపట్నం :- ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ పైన ఘోర రోడ్డు ప్రమాదంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం సుమారుగా 03.20 నిమిషాల సమయంలో ఔటర్ రింగ్ రోడ్డు పైన బొంగులూరు నుంచి తుక్కుగూడ వెళ్ళు మార్గంలో ఎగ్జిట్-12 దగ్గర ఒక కారును దాని డ్రైవర్ తన కారును అతి వేగంగా, నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ అదే మార్గంలో నాలుగో లైన్ లో ముందు వెళుతున్న ఒక కంటైనర్ ట్రాక్ ని వెనుక నుంచి ఢీ కొట్టింది. ఔటర్ రింగ్ రోడ్ పెట్రోలింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ సమాచారం మేరకు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి చూడగా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తలకు బలమైన రక్త గాయాలు అయి అక్కడికక్కడే చనిపోయి ఉన్నారు. వెంటనే పోలీస్ వారి సహాయంతో మృతుల శరీరాలను కారు నుంచి బయటకు తీసి, శవ పరీక్ష నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ కి తరలించడమైనది. తర్వాత మృతుల వివరములు తెలుసుకొనగా వారి పేర్లు కారు డ్రైవరు కత్తి భరత్ కాంత్ తండ్రి మోహన్ రావు, వయస్సు 31 సంవత్సరాలు, గూడ సాయి త్రిలోక్ తండ్రి మాల్యాద్రి, వయస్సు 31 సంవత్సరాలు వారిద్దరూ నెల్లూరు నుంచి హైదరాబాద్ కి వస్తున్నారు అని పోలీసుల విచారణలో తెలిసింది.

దామరగిద్ద వార్డ్ లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

విజేత, చేవెళ్ల : చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల పట్టణం దామరగిద్ద వార్డ్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, కౌన్సిలర్,మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, దామరగిద్ద కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తా,కలసి ఆదివారం నాడు ఘనంగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్. మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, పెద్దోళ్ల దయాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి,మాజీ ఉప్ప సర్పంచ్ మాల వెంకటయ్య,నాయకులు, మహేందర్, ల్యాకత్, అంజయ్య, రాజు, యాదగిరి, స్వామి, రాంచందర్, నవీన్, భీమ్ రాజ్, మారుతీ, శ్రీనివాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

మక్తల్ సీఐ రామ్ లాల్

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో, కొంతమంది యువత తక్కువ సమయంలో, సులువుగా డబ్బులు సంపాదించాలని ఆశించి క్రికెట్ బెట్టింగులకు పాల్పడుతున్నారని మక్తల్ సీఐ రామ్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు ఇలాంటి బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా నష్టపోయి, జీవితాలు నాశనం చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సందర్భాల్లో తీవ్ర నిరాశకు గురై తీవ్రమైన నిర్ణయాలకు దారి తీసే ప్రమాదం కూడా ఉందని, దీంతో కుటుంబాలు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు క్రికెట్ బెట్టింగ్స్ చట్టరీత్యా నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు అలాగే బెట్టింగ్ నిర్వహించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఒకే వేదికపై పీహెచ్‌డీ పట్టాలు అందుకున్న దంపతులు విద్యావేత్తల ప్రశంసలు

విజేత.దేవరకొండ : విద్యా రంగంలో పట్టుదల ఉంటే అసాధ్యమైనది ఏదీ లేదని నిరూపించారు ఈ దంపతులు. ఉన్నత విద్యను అభ్యసించడమే కాకుండా, ఒకేసారి డాక్టరేట్ పీహెచ్‌డీ పట్టాలను అందుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు. లెండాల ప్రవీణ్ కుమార్ ఆయన సతీమణి లెండాల స్రవంతి ఒకే వేదికపై తమ పరిశోధనా పత్రాలను సమర్పించి, సంబంధిత విశ్వవిద్యాలయం నుండి అధికారికంగా పీహెచ్‌డీ పట్టాలను స్వీకరించారు ఒకే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు అత్యున్నత విద్యా శిఖరాలను అధిరోహించడం విశేషం ?ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ తమ పరిశోధనలో ఒకరికొకరు తోడుగా ఉంటూ, కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే లక్ష్యాన్ని చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. వీరికి పట్టాలు లభించడం పట్ల స్థానిక మేధావులు, మిత్రులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు

మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు 6 వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన జోగన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు

విజేత, కోరుట్ల ప్రతినిధి : కోరుట్ల మండలం జోగన్ పల్లి గ్రామంలో స్వర్గీయ మాజీ మంత్రివర్యులు జువ్వాడి రత్నాకర్ రావు 6వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు కోరుట్ల నియోజకవర్గం లో నలుదిక్కుల ఎటు చూసినా రత్నాకర్ రావు చేసినటువంటి అభివృద్ధి కనిపిస్తుందని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు మరవరానివని కొనియాడారు..ఆయన బాటలోనే జువ్వాడి బ్రదర్స్ కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో నిస్వార్థ నాయకులుగా పేరుగాంచారు.. జువ్వాడి రత్నాకర్ రావు జీవితాన్ని స్ఫూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, కోరుట్ల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరిష్, గ్రామ శాఖ అధ్యక్షులు బిట్కూ సహదేవ్, ఉప సర్పంచ్ ఏల్పుల అంబేద్కర్, గ్రామ వార్డు సభ్యులు ఎలేటి గోపాల్, కంపెల్లి రామ్,తెలు రాజు కుమార్,ఇంద్రాల అశోక్, బూర్గుల శేఖర్,సైదు గంగాధర్,బోయిని రమేష్, ముత్తెపు రాజ శేఖర్,కిరణ్, గురుస్వామి,గంగాధర్, భాష గౌడ్, రాజేశం, జైపాల్ రెడ్డి, గంగాధర్, భూమయ్య, గంగా చారి,నవీన్,కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి అభిమానులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయము

కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్.

విజేత, ఇబ్రహీంపట్నం :- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నూతనంగా వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి, చైర్మన్ గా వడ్డెర సామాజికవర్గానికి చెందిన ఆడబిడ్డ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు అయినా గుంజా రేణుక నారాయణని చైర్మన్ గా నియమించిన సందర్భంగా ఆదివారం వారి నివాసములో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, నల్గొండ జిల్లా మీడియా కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్రా బాలు వెళ్లి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వము వడ్డెర జాతిని వడ్డెర్ల కష్టాన్ని గుర్తించి వడ్డెర జాతి కోరిక, కళ అయినా వడ్డెర కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ సర్వత్రిక ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారము మాట నిలబెట్టుకుని వడ్డెర కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి మా వడ్డెర జాతి మహిళా బిడ్డ అయినా గుంజా రేణుక నారాయణని తెలంగాణ తొలి వడ్డెర కార్పొరేషన్ మహిళా చైర్మన్ గా చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బి.సి సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కి మిగతా మంత్రివర్గానికి పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి పార్టీ అధినాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ తనకు వరించినా ఈ పదవితో అత్యంత వెనుకబడిన మన వడ్డెర కుల అభ్యున్నతికి పాటుపడాలని ముక్యంగా వడ్డెర్ల ప్రధాన డిమాండ్ అయినా వడ్డెర్లను ఎస్.టి.జాబితాలో చేర్పించే ప్రధాన డిమాండ్ ను ప్రభుత్వము దృష్టికి తీసుకుపోవాలని, వడ్డెర జాతికి చెందిన ప్రత్యేక నిధులు కేటాయించి వడ్డెర్లకే చెందే విధముగా చూడాలని, వడ్డెర్లకు గుట్టలలో క్వారీలలో క్రషర్ లలో పూర్తి హక్కులు మన వడ్డెర కులస్తులకు మాత్రమే చెందేలా చూడాలని, వడ్డెర్లు పనిచేస్తూ ప్రమాదవ శాత్తు మరణించినచో వారికీ మన ప్రభుత్వము తరుపున వెంటనే ఆ కుటుంబానికి తగిన పారితోదకము ఇప్పించి ఆ కుటుంబములో చదువుకునే వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగము వచ్చేలా ప్రయాతిన్చాలని, మన పేద వడ్డెర పిల్లలకు గురుకుల పాఠశాలలో ప్రత్యేక సీట్లను కేటాయించేవిధంగా ప్రభుత్వము దృష్టికి తీసుకెల్లాలని కోరడమైనది. ఈ సందర్భంగా గుంజ రేణుక తన సంతోషాన్ని వ్యర్థపరుస్తూ సానుకూలంగా మాట్లాడుతూ... మన రాష్ట్రములో ఉన్నటువంటి అత్యంత వెనుకబడిన కులానికి చెందిన మన వడ్డెర కుల అభ్యున్నతికి తాను తప్పకుండ తోడ్పాటు అందిస్తానని వడ్డెర్ల అభివృద్ధికి కృషిచేస్తానని అదేవిధంగా నా వడ్డెర జాతికి నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఎవ్వరికి ఏ ఆపద కష్టము సమస్య వచ్చిన నేను తప్పకుండా వస్థానని మీ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటాని, వడ్డెరుల కష్టాలు డిమాండ్లను తప్పకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నమూ తప్పకుండా చేస్తాను అన్నారు. తాను చేసిన సేవలను గుర్తించి తనకి ఈ పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పొన్నం ప్రభాకర్ కి మిగతా మంత్రి వర్గ సభ్యులకు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.

దుగ్గొండిలో ఎస్సై రణధీర్ అధికార దుర్వినియోగం ఆరోపణలు రైతుల ఆగ్రహం

నల్లబెల్లి విజేత : దుగ్గొండి: స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రణధీర్ వ్యవహారశైలిపై రైతులు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల పేరుతో అనవసరంగా గంటల తరబడి వాహనాలను నిలిపివేయడంతో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారని బాధితులు ఆరోపిస్తున్నారు.

అసలేం జరిగింది:

శనివారం సాయంత్రం దుగ్గొండి శివారులో సుమారు 7 గంటల ప్రాంతంలో ఎస్సై రణధీర్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో మొక్కజొన్న లోడ్లతో వెళ్తున్న 40కి పైగా వాహనాలను పోలీసులు ఆపేశారు. కుటుంబ సభ్యులు, చిన్నపిల్లలు వాహనాల్లో ఉన్నప్పటికీ, భారీ వర్షం వచ్చే సూచనలు కనిపిస్తున్నప్పటికీ దాదాపు 45 నిమిషాల పాటు ఎవరినీ కదలనివ్వలేదని బాధితులు వాపోతున్నారు.

రైతుల ఆవేదన:

"మద్యం సేవించని వారిని కూడా కావాలనే నిలిపి వేధించారు. పరిస్థితిని తెలుసుకుని ఉన్నతాధికారులు ఫోన్ చేసినా ఎస్సై స్పందించలేదు" అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆలస్యం కారణంగా కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న లోడ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయని, తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. "పంటను కాపాడుకునేందుకు తపనపడుతున్న సమయంలో కనీసం మానవత్వం కూడా చూపలేదు" అని మండిపడ్డారు.

డిమాండ్:

మద్యం సేవించకపోయినా డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో గంటల తరబడి నిలబెట్టి అవమానించిన ఘటనపై తక్షణం చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. నష్టపోయిన మొక్కజొన్నలకు ఎవరు బాధ్యత వహిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తనిఖీల పేరుతో జరుగుతున్న ఇబ్బందులను ఆపి, బాధ్యులైన ఎస్సైపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

స్విచ్ ఆఫ్‌లో సబ్‌స్టేషన్. ఫోన్ నంబర్లు

కరెంట్ పోతే ప్రజలకు ఎవరూ అందుబాటులో లేరు

విజేత మెదక్ : ప్రజలకు విద్యుత్ సేవలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం ప్రతి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు ప్రత్యేక మొబైల్ నంబర్లను కేటాయించింది. సప్లై అంతరాయం, ఫ్యూజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, లైన్ ట్రిప్పింగ్ వంటి సమస్యలు వచ్చినప్పుడు గ్రామాల ప్రజలు నేరుగా సబ్‌స్టేషన్‌ను సంప్రదించి సమాచారం తెలుసుకునేలా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసింది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం ఈ విధానం పూర్తిగా నిర్వీర్యమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సబ్‌స్టేషన్లలో విధులు నిర్వహించే ఆపరేటర్లు ప్రభుత్వమే కేటాయించిన మొబైల్ నంబర్లను తరచూ స్విచ్ ఆఫ్ చేసి పెడుతున్నారని పలుచోట్ల ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో లేదా వర్షాలు, గాలివానల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు గ్రామస్తులు ఫోన్ చేసినా నంబర్లు స్విచ్ ఆఫ్ వస్తుండటంతో తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. "కరెంట్ ఎప్పుడు వస్తుంది... లోపం ఏమిటి... లైన్ ఎక్కడ పడిపోయింది..." అనే కనీస సమాచారం కూడా ప్రజలకు అందడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అధికారిక నంబర్లు పనిచేస్తున్నాయా లేదా అనే విషయాన్ని సంబంధిత ఏఈలు అసిస్టెంట్ ఇంజనీర్స్ పర్యవేక్షించకపోవడం మరింత విమర్శలకు దారితీస్తోంది. సబ్‌స్టేషన్ నంబర్లు నిరంతరం అందుబాటులో ఉండాలనే నియమాలు ఉన్నప్పటికీ వాటి అమలుపై అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ప్రజలు గంటల తరబడి ఆందోళనలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. రైతులు మోటార్లు ఎప్పుడు నడుస్తాయో తెలియక ఇబ్బందులు పడుతుండగా, విద్యార్థులు చదువులు, చిన్న వ్యాపారులు పనులు, గృహిణులు దైనందిన కార్యకలాపాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో కూడా సంబంధిత సబ్‌స్టేషన్ సిబ్బంది అందుబాటులో లేకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. "ప్రభుత్వం నంబర్లు ఇచ్చి ప్రజలకు సేవలు అందించాలని చూస్తుంటే, కొంతమంది ఆపరేటర్లు మాత్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టడం ప్రజల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనం" అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రతి సబ్‌స్టేషన్ అధికారిక నంబర్ 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విధుల్లో నిర్లక్ష్యం చూపుతున్న ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మాతృ మూర్తులు అందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పాస్టర్ అరేం చార్లెస్

విజేత, శ్రీశైలంప్రాజెక్ట్ : జీసస్ పవర్ ప్రేయర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ అరేం చార్లెస్ మాతృ మూర్తులు అందరికీ మాతృ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ చార్లెస్ మాట్లాడుతూ మనం ఈ రోజున తల్లిని గౌరవిస్తూ వారికి గిఫ్ట్స్ ఇవ్వడం, వారి త్యాగాన్ని గుర్తించి గిఫ్ట్స్ ఇవ్వడం చేస్తుంటారు. నిజానికీ తల్లి చేసిన త్యాగాల ముందు మనం ఏమిచ్చినా ఆ రుణం తీర్చుకోలేం. అందుకే, వారికి పెద్ద పెద్ద గిఫ్ట్స్ ఇచ్చినా, ఇవ్వకపోయినా ఉన్నన్నీ రోజులు వారిని ఆనందంగా, హ్యాపీగా ఏడవకుండా చూసుకోవడమే తల్లికి మనం ఇచ్చే విలువైన గిఫ్ట్స్.అందుకే, వారిని గౌరవించండి. వారి మాటకి విలువనివ్వండి. నేటి కాలంలో చాలా మంది తమకే అన్నీ తెలుసు అన్నట్లుగా తల్లీదండ్రుల మాట పెడచెవిన పెడుతున్నారు. అలా కాకుండా వారు ఏమనుకుంటున్నారో వారి సలహాలు తీసుకోండి. మీరేమనుకుంటున్నారో వారికి అర్థమయ్యేలా చెప్పి వారి అంగీకారంతో పనులు చేయండి. అదే ఆమెకిచ్చే అరుదైన గౌరవం.చరిత్ర చూసుకుంటే ఈ దినోత్సవం 1900ల ప్రారంభంలో అమెరికాలో అన్నా జార్విస్ అనే మహిళ తన తల్లి జ్ఞాపకార్థం మదర్స్ డే ను ప్రారంభించారు."మీ ప్రేమ, బలం, త్యాగం అపరిమితమైనవి. ఎప్పటికీ మిమ్మల్ని గౌరవిస్తూనే ఉంటాం అమ్మ అంటు చర్చిలో ప్రసంగిస్తు బైబిల్ ప్రకారం మాతృత్వం దేవుని ఆశీర్వాదంగా, గౌరవించదగినదిగా పరిగణించబడుతుంది. తల్లుల ప్రేమ, త్యాగం మరియు జ్ఞానాన్ని కొనియాడే ముఖ్యమైన వచనాలు బోధిస్తూ .రాజాజ్ఞ కన్నా, కన్న తల్లి ప్రేమ గొప్పదని చాటి చెప్పిన గొప్ప స్త్రీ యోకెబెదు. ఐగుప్తు రాజు ఫరో హెబ్రీ మగ బిడ్డలను చంపి నదిలో పార వేయబడాలని ఆజ్ఞాపించినప్పుడు, మోషే తల్లి యోకెబెదు రాజాజ్ఞకు భయపడలేదు. రాజాజ్ఞను ఎదిరించి ఆ తల్లి మూడు నెలలు ఆ బాలుని దాచింది. దాయలేనప్పుడు, ఆమె చిన్న జమ్ము పెట్టెలో, బాలుని పెట్టి, నది ఒడ్డున దాని నుంచి ప్రార్థించినది. మన దేశం లొ కూడా ఇలాంటి తల్లులు ఎంతోమంది వున్నారు అని గుర్తు చేశారు.అనంతరం కేక్ కట్ చేసి మాతృ మూర్తులు అందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాలు

తగ్గేదేలేదంటున్న అక్రమ నిర్మాణదారులు...

నార్సింగిలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న నిర్మాణాలు...

తగ్గేదేలేదంటున్న అక్రమ నిర్మాణదారులు

చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్..

విజేత రాజేంద్రనగర్ : గండిపేట్ మండలం నార్సింగి సర్కిల్ పరిధిలో అడ్డగోలుగా అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలకు పూర్తి అవుతున్నాయి ఆ స్థాయిలో అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇక మనకేంటి మనం గీసిందే గీత.. రాసిందే రాత.. అనేలా నార్సింగి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తున్నారు. కానీ ఆ లక్ష్యం నార్సింగి సర్కిల్ నెరవేరడం లేదు. నార్సింగి సర్కిల్ పరిధిలోని నార్సింగి వైఎస్ఆర్ చౌరస్తా సమీపంలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులలో మాత్రం చలనం కనిపించడం లేదు. ఇంకా అక్రమ నిర్మాణ దారులకు అండగా నిలుస్తూ వారికి పూర్తి సహకారాలు ఇస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణాల వెనుక స్థానిక ప్రజాప్రతిని ధులు ఉండి నడిపిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వార్తా పత్రికల్లో కథనాలు వస్తే అధికారులు మాత్రం అక్కడికి వెళ్లి వాటికి హెచ్ఎండీఏ పర్మిషన్ ఉంది అంటూ వెను తిరుగుతున్నారు. అక్కడ వాస్తవానికి 250 నుంచి 300 గజాలలో నిర్మాణాలు చేపడుతున్నారు.అనుమతులు మాత్రం జీ-ప్లస్ టు ఉండాల్సి ఉండగా కానీ నిర్మాణాలు మాత్రం ఇంకో తీరుగా నిర్మిస్తున్న అధికా రులు చర్యలు ఎందుకు చేపట్టడం లేదని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. ఇక్కడ హెచ్ఎండీఏ అధికా రులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రారు..? చర్యలు తీసుకోరు వాటిపైన విచారణ చేపట్టారు. దీనిపై తీవ్రంగా ప్రజల నుంచి వ్యతిరేకత అర్థమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అక్రమ నిర్మాణాలపై ఉదాసీనత మానుకొని అక్రమార్కులపై చర్యలు తీసు కోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కింది స్థాయి అధికారుల సూచనలు మేరకే పనులు పూర్తి చేస్తున్నారు..?

నార్సింగి సర్కిల్ నార్సింగిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణా లపై ఉన్నతాధికారులు ఎక్కడ చర్యలు తీసుకుంటారు అని కింది స్థాయి అధికా రులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయా నిర్మాణాలను తొందరగా పూర్తి చేసుకొని వాటికి బయటి నుంచి వైట్ పెయింట్ వేయాలని సూచనలు కూడా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ప్రభుత్వ ఆదాయానికి గండి..?

నార్సింగి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కారణంగా ప్రభుత్వం భారీగా ఆదాయం కోల్పోతుంది. సాక్షాత్తు అధికారులు ఈ అక్రమ నిర్మాణాలకు సహ కరిస్తుండగా అనుమతులు, వాటి కోసం చెల్లించాల్సిన డబ్బు సర్కిల్ ఆదాయానికి సమకూర్చడం లేదు. దీంతో నార్సింగి సర్కిల్ ఆదాయం కోల్పోతుంది. ప్రభుత్వ ఆదాయానికి ఎసరు పెట్టడంపై ప్రజలు కూడా ప్రజా ప్రతినిధులపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా పాలనలో పంట కొనే దిక్కులేదు

విజేత ఇల్లంతకుంట : మానకొండూర్ మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ మండల కేంద్రంలో ముస్కాన్ పేట, గ్రామశీలో వడ్లకు నువ్వుల కేంద్రాలను పరిశీలించి అనంతరం రసమయి మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చయకపోవడంతో పాటు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు పోయేగ తూకం వేయకపోవడంతో పాటు లారీలు రాకపోగా రైతులు ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించి నష్టపోతున్నారని అన్నారు.మార్చి చివరి వారంలో వరి కోతలు ప్రారంభమవుతాయని తెలిసినా అధికారులు ఉద్ధేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారు అని అన్నారు.పండించిన పంట కొనుగోలు చేసే నాధుడు లేక ధాన్యం కుప్పల మీదనే రైతన్న ప్రాణాలు విడుస్తున్న దుర్భర పరిస్థితులు మారాలి అని అన్నారు.ఆరుగాలం శ్రమించి, పండించిన పంట కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో పెట్టి రైతులు నానాకష్టాలు పడుతున్నారని అన్నారు.కేసీఆర్ హయాంలో... కరోనా ఆపత్కాలంలో కూడా సరిపడా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల పండించిన ప్రతీ గింజను బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేసిందని గుర్తుకు చేసారు.ధాన్యం దళారులపాలు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రతీ గింజను ప్రభుత్వమే కొంటుండె, ఇప్పుడు పంటలు కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ తప్పించుకుంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పిట్టల్లా రాలుతున్నాఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని రైతులు పండించిన ప్రతీ గింజను ఎటువంటి ఆంక్షలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు, వడ్లను రైస్ మిల్లులు తీసుకోవడం లేదు,కొనుగోలు కేంద్రాల్లో తరుగు పెడుతున్నారు, బీ-గ్రేడ్ పేరుతో ఎకరాకు రూ. 700 రైతులు నష్టపోతున్నారు. బస్తాకు కిలో తరుగు, అటు రైస్ మిల్లుల్లో కటింగ్స్, ఇలా రెండు రకాలుగా రైతులను దోచుకుంటున్నారని అన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇస్తామని నమ్మించి, తీరా ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని మొండి చేయి చూపారని అన్నారు,ఒకవైపు బోనస్ ఎగ్గొట్టారు, మరోవైపు బీ-గ్రేడ్, తరుగు పేరుతో రైతులను నిలువునా దగా చేస్తున్నారని అన్నారు,ఈ ప్రభుత్వంలో ఒక రైతు పంట అమ్ముకోవాలంటే, తేమ చూడ్డానికి వారం, సంచుల కోసం వారం, కాంటాకు వారం, లారీలకు వారం, మిల్లులో దించుకోడానికి వారం అవుతుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వ్యవసాయంపై ఉన్న నిర్లక్ష్యాన్ని విడనాడాలి,యూరియాపై ఉన్న బ్యాన్ ను ఎత్తివేసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు,వడ్లతో పాటు సన్ ఫ్లవర్, జొన్నలు, మక్కలు, శనగలు తక్షణమే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించాలని అన్నారు, లేకపోతే వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బి ఆర్ ఎస్ పార్టీ తరఫున గ్రామ గ్రామాన ధర్నాలు చేపడతామని అన్నారు,ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారు రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, ముదుతల వెంకటేశం, కవటం రాములు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు లో కల్తీ పాల కలకలం

హైడ్రోజన్ పెరాక్సైడ్‌తో పాల కల్తీ

కందుకూరులోని దాసర్ల పల్లి గ్రామంలో బట్టబయలు

విజేత మహేశ్వరం : మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న పాల కల్తీ ముఠాపై కందుకూర్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించి భారీగా కల్తీ పాలను స్వాధీనం చేసుకున్నారు. కందుకూర్ మండలంలోని దాసర్లపల్లి గ్రామంలో ఉన్న యాదవ డైరీ మిల్క్ భూత్‌లో పాలను కల్తీ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో పోలీసులు శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సోదాల్లో మారమోని శ్రీశైలం అనే వ్యక్తి వద్ద హైడ్రోజన్ పెరాక్సైడ్ కెమికల్ బాటిల్‌ను గుర్తించారు. విచారణలో, పాలు త్వరగా చెడిపోకుండా ఉండేందుకు హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను పాలలో కలుపుతున్నట్లు అతడు ఒప్పుకున్నాడు. అక్కడే నిల్వ ఉంచిన సుమారు 80 లీటర్ల పాలను పరిశీలించగా, వాటిలో కూడా కెమికల్ కలిపినట్లు వెల్లడైంది. రాత్రివేళ రైతుల వద్ద పాలను కొనుగోలు చేసి, విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవాలనే ఉద్దేశంతో ఫ్రిజ్‌లో నిల్వ చేయకుండా హైడ్రోజన్ పెరాక్సైడ్ కలిపి మరుసటి రోజు హైదరాబాద్‌కు తరలించి హోటళ్లకు విక్రయిస్తున్నట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నెలకు రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తుండటంతో తక్కువ ఖర్చుతో ఎక్కువకాలం పాలు నిల్వ ఉండేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ ఘటనలో మూడు పాల క్యాన్‌లలో ఉన్న 80 లీటర్ల కల్తీ పాలు, 300 మిల్లీలీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్ డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కందుకూర్ ఇన్‌స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నిషేధిత పదార్థాలతో ఆహార పదార్థాలను కల్తీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం యువతకు క్రీడా ప్రోత్సాహం బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

విన్నర్ కు రూ 45000 రన్నర్ కు రూ 25000

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన

సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్

బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి విజేత

విఎస్ మొదటి విజేత జంగం వీరయ్య

విజేత తాండూరు : యువత క్రీడాల్లో రాణించాలి.. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలోని ఆదివారం గోసైసేన్ గ్రౌండ్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల్లో రాణించి వారి ప్రతిభ చట్టుకోవాలన్నారు.యువతను ప్రోత్సహించేలా మా తండ్రి పి, కిషన్ ప్రసాద్ జ్ఞాపకార్థం బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈటోర్నమెంట్లో సుమారు మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. విజేత జట్టుకు విన్నర్ ప్రైస్ 45 వేల రూపాయలు, రన్నర్ ప్రైస్ 25 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు క్రీడలు యువతలో క్రమశిక్షణ ఐక్యత పెంపొందిస్తాయని ఆయన అన్నారుటోర్నమెంట్ మొదటి రోజు విఎస్ చాంపియన్ విన్నర్ టీం జంగం వీరయ్య అల్లపూర్ సర్పంచ బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మొదటిరోజు విఎస్ ఛాంపియన్ వర్సెస్ అర్జున్ వారియర్స్ రెండు జట్లు తలపడగా ఈ రెండు జట్లలో వి ఎస్ ఛాంపియన్ గెలుపొందడం జరిగింది, టీం కెప్టెన్ అల్లాపూర్ సర్పంచ్ జంగం వీరయ్య, టీం స్పాన్సర్ శ్రీను, శివ, రాములు, బస్వరాజ్ రాజ్. విఎస్ ఛాంపియన్ గెలుపొందడంతో టీం కెప్టెన్ ఆధ్వర్యంలో బిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ వారు గెలుపొందిన టీంకు ట్రోఫీని అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి, ఏఎంసి వైస్ డైరెక్టర్ అనుప్, ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు,

చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారా..?

అయితే ఈ నిజం తెలిస్తే ఇకపై అలా చేయరు..!

ప్రస్తుతం నడుస్తున్నది అంతా ఫాస్ట్ యుగంగా మారింది. ప్రజలు అన్నింట్లోనూ వేగాన్ని కోరుకుంటున్నారు. తమ పనులు వేగంగా జరగాలని ఆశిస్తున్నారు. అందులో భాగంగానే ఆహారం విషయంలోనూ వారు ఎక్కువగా ఫాస్ట్ ఫుడ్ ను తీసుకుంటున్నారు. సమయం ఉండడం లేదని లేదా వంట చేయలేదని చాలా మంది బయటకు వెళ్లి ఫాస్ట్ ఫుడ్స్‌ను లాగించేస్తున్నారు. ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడుల్స్ వంటి చైనీస్ ఫాస్ట్ ఫుడ్‌ను తినడం ఎక్కువైపోయింది. అయితే ఈ ఫుడ్స్‌ను ఎప్పుడో ఒకసారి తింటే ఫర్వాలేదు. శరీరానికి కలిగే హాని ఏమీ ఉండదు. కానీ చాలా మంది ఫాస్ట్ ఫుడ్స్‌ను తరచూ తింటున్నారు. ఇది ఆరోగ్యానికి చాలా హాని చేస్తుందని, అనేక వ్యాధులను, అనారోగ్య సమస్యలను తెచ్చి పెడుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫాస్ట్ ఫుడ్‌ను తరచూ తినే వారు జాగ్రత్తగా ఉండాలని వారు సూచిస్తున్నారు.

ప్రధాని మోదీ సభకు చేవెళ్ల నుంచి భారీగా తరలిన భాజపా శ్రేణులు

విజేత చేవెళ్ల : హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు చేవెళ్ల నుంచి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాల్లో ఉదయం నుంచే కార్యకర్తలు సభా ప్రాంగణానికి చేరుకుని ప్రధానమంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించారు. చేవెళ్ల నుంచి బయలుదేరిన వాహనాలను పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా.మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కూడా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, భవిష్యత్తులో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి ప్రజలు మరింత ఆదరణ చూపుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి సభ విజయవంతం కావడం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

విజేత చిలకలూరిపేట : పట్టణంలోని 22వ వార్డులో యలగాల బజార్ లో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, పట్టణ నాయకులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ.8 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డును సకాలంలో నిర్మించాలని, నాణ్యతలో ఎక్కడా రాజీ లేకుండా పనులు చేయాలని ప్రత్తిపాటి గుత్తేదారుకు స్పష్టంచేశారు. రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత పరీక్షలు జరిపి, వివరాలు తనకు తెలియచేయాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, గాలం కోటి, కూనల ప్రమీల, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల వద్ద పిల్లల భద్రతపై అప్రమత్తంగా ఉండాలి ఎస్సై సాయి ప్రసన్న కుమార్

నల్లబెల్లి, విజేత : వేసవికాల సెలవుల నేపథ్యంలో విద్యార్థులు ఈత నేర్చుకోవడానికి చెరువుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు పెరుగుతున్నాయని నల్లబెల్లి ఎస్సై సాయి ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి చెరువుల వద్దకు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రజలను పోలీస్ శాఖ తరఫున కోరారు. చెరువుల్లో జాతీయ ఉపాధి హామీ పనులకు సంబంధించిన గుంతలు ఉండడం వల్ల బాలబాలికలు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ఆ గుంతల్లో పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు తల్లిదండ్రులు పోలీస్ శాఖకు సహకరించాలని, పిల్లలను ఒంటరిగా చెరువుల వద్దకు పంపవద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదాలను అరికట్టవచ్చని ఎస్సై తెలిపారు.

సత్తుపల్లిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఆగడాలు

చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖలు

చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణ పరిధిలోని వేశ్యకాంతల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వందలాది ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ కొందరు అక్రమంగా భారీగా సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ అక్రమ తవ్వకాలపై ప్రశ్నించిన వారిపై దాడులకు కూడా వెనుకాడటం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల మౌనానికి కారణమేమిటన్నది ప్రస్తుతం స్థానికంగా బహిరంగ చర్చకు దారితీసింది. చెరువు పరిరక్షణతో పాటు అక్రమ మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మీరు తెలివైన వారేనా..? ఎలాంటి పెట్టుబడి లేకుండా సంపాదించే సూపర్ బిజినెస్!

మీకు ఒక విషయం గురించి లోతైన అవగాహన ఉంటే మీరు ఒక విషయం బోధించడానికి, దానిని ఆస్వాదించడానికి ఇష్టపడితే మీరు ఆన్‌లైన్ పాఠాలు చెప్పవచ్చు. జూమ్ లేదా గూగుల్ మీట్‌లో తరగతిని ప్రారంభించడం చాలా సులభం.. డిజిటల్ యుగంలో వ్యాపారాన్ని ప్రారంభించడానికి ఎక్కువ ఖర్చు చేయవలసిన అవసరం లేదు. కొన్ని ఆన్‌లైన్ పనులను జీరో ఇన్వెస్ట్‌మెంట్, మీ వద్ద ఉన్న వనరులతో చేయవచ్చు. అయితే దీని కోసం మీ నైపుణ్యాలు, సమయం, కృషి, స్థిరత్వం చాలా అవసరం. జీరో ఇన్వెస్ట్‌మెంట్ ఐడియాస్ ద్వారా మీరు మీ స్వంత వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. దీని కోసం కొన్ని ఆన్‌లైన్ విషయాలు అవసరం.

బ్లాగింగ్: బ్లాగింగ్ అనేది అత్యంత సులభమైన, చౌకైన వ్యాపారం. మీరు %ఔశీతీఃూతీవంం% లేదా %దీశ్రీశ్రస్త్రవతీ% వంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉచితంగా బ్లాగును ప్రారంభించవచ్చు. మంచి అంశాన్ని ఎంచుకుని దానిపై నిజంగా తెలివైన కథనాలను రాయండి. వార్తలను సృష్టించండి. మీరు టెక్నాలజీ, ఆహారం, పర్యాటకం, ఆర్థిక శాస్త్రం వంటి అంశాలపై పని చేసి డబ్బు సంపాదించవచ్చు.

ఆన్‌లైన్ ట్యూటరింగ్: మీకు ఒక విషయం గురించి లోతైన అవగాహన ఉంటే మీరు ఒక విషయం బోధించడానికి, దానిని ఆస్వాదించడానికి ఇష్టపడితే మీరు ఆన్‌లైన్ పాఠాలు చెప్పవచ్చు. జూమ్ లేదా గూగుల్ మీట్‌లో తరగతిని ప్రారంభించడం చాలా సులభం. మీరు గణితం, సైన్స్ లేదా భాషలో మంచివారైతే ఈ వ్యాపారం మీకు ఆదాయ వనరుగా ఉంటుంది. ఇందులో ఎలాంటి ఇన్వెస్ట్‌మెంట్ చేయాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ రోజుల్లో చాలా మంది వద్ద ల్యాప్‌టాప్, కంప్యూటర్లు ఉంటున్నాయి. వీటి ద్వారా మీరు సులభంగా డబ్బును సంపాదించుకోవచ్చు.

కంటెంట్ సృష్టి: మార్కెట్ విపరీతంగా పెరిగింది. 1000 మంది సబ్‌స్క్రైబర్లు, 4000 వాచ్ అవర్స్ పూర్తి చేసిన తర్వాత ప్రకటనల ప్రవాహం ప్రారంభమవుతుంది. దాని ద్వారా ఆదాయం ప్రారంభమవుతుంది. దీనితో పాటు, స్పాన్సర్‌షిప్‌లు, బ్రాండ్ ప్రమోషన్ నుండి బలమైన ఆదాయం ఉంది.

సోషల్ మీడియా కన్సల్టింగ్: చాలా మంది నిపుణులకు సమయం ఉండదు. అప్పుడు వారికి వారి లలో కంటెంట్‌ను ఉంచడానికి ఒక ప్రత్యేక వ్యక్తి అవసరం. ఈ ప్లాట్‌ఫారమ్‌ల అల్గోరిథంలు, కంటెంట్ వ్యూహాలను అర్థం చేసుకుని, వారికి ప్రయోజనం చేకూర్చే వ్యక్తి. వారు అవసరం. ఈ వ్యక్తులు మంచి డబ్బు సంపాదిస్తారు.

ఈ టాటా కారు కొత్త రికార్డు.. 29 కి.మీ మైలేజీ.. బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు!

ఈ రికార్డు వెనుక టాటా కొత్త 1.5-లీటర్ హైపెరియన్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది అద్భుతమైన మైలేజ్, మృదువైన పరుగు, శక్తి, డ్రైవింగ్ సౌలభ్యం కోసం రూపొందించినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ఇంజిన్ పెరిగిన టార్క్‌ను అందించే, ఇంజిన్ లోపల.. టాటా మోటార్స్ కొత్త సియెర్రా %ాఖఎ% ఒకదాని తర్వాత ఒకటి సంచలనాలు సృష్టిస్తోంది. ఇటీవల ఈ %ాఖఎ% గంటకు 222 కిలోమీటర్ల గరిష్ట వేగాన్ని సాధించడం ద్వారా దాని వేగం, పనితీరును నిరూపించుకుంది. ఇప్పుడు ఇది మిమ్మల్ని ఆశ్చర్యపరిచే మరో రికార్డును నెలకొల్పింది. టాటా సియెర్రా 12 గంటల్లో అత్యధిక మైలేజీని సాధించడం ద్వారా కొత్త రికార్డును సృష్టించింది. ఇది ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు అయ్యింది. ఈ రికార్డు లీటరుకు 29.9 కిలోమీటర్లు. ఇది దేశంలోని మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. ఇండోర్‌లోని హై-స్పీడ్ టెస్టింగ్ ఫెసిలిటీ అయిన %చీూ=ూశ%లో పిక్సెల్ మోషన్ అనే బృందం, టాటా మోటార్స్ నుండి వచ్చిన సరికొత్త సియెర్రాతో కలిసి, నవంబర్ 30, 2025న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిరంతరం డ్రైవింగ్ చేయడం ద్వారా ఈ ఘనతను సాధించింది. డ్రైవర్ మార్పు కోసం వాహనం కొద్దిసేపు నిలిపివేశారు. ఈ సమయంలో టాటా సియెర్రా లీటరుకు 29.9 కిలోమీటర్ల మైలేజీని ఇచ్చింది. ఈ రికార్డు వెనుక టాటా కొత్త 1.5-లీటర్ హైపెరియన్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఇది అద్భుతమైన మైలేజ్, మృదువైన పరుగు, శక్తి, డ్రైవింగ్ సౌలభ్యం కోసం రూపొందించినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ఇంజిన్ పెరిగిన టార్క్‌ను అందించే, ఇంజిన్ లోపల ఘర్షణను తగ్గించే ప్రత్యేకమైన మండే వ్యవస్థను కలిగి ఉంది. సియెర్రా విడుదలైన వెంటనే ఇంత జాతీయ సామర్థ్య రికార్డును సాధించడం పట్ల చాలా గర్వపడుతున్నామ ని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ మోహన్ సావ్కర్ అన్నారు. హైపెరియన్ ఇంజిన్ పెట్రోల్ ఇంజిన్ల సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించారు. ఈ రికార్డు దానిని రుజువు చేస్తుంది. ఇది సియెర్రాను కస్టమర్లకు మరింత ప్రత్యేకంగా చేస్తుంది.

ఆఫర్ అస్సలు మిస్సవ్వకండి.. ఐఫోన్ 15 ప్రోపై రూ.71,000 వరకు తగ్గింపు..!

అత్యంత విశ్వసనీయమైన, అద్భుతమైన ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లలో ఒకటిగా ఉంది. ఆపిల్ అధికారికంగా దానిని నిలిపివేసినప్పటికీ, జియోమార్ట్‌లో గణనీయమైన తగ్గింపు తర్వాత ఐఫోన్ 15 ప్రో తిరిగి వార్తల్లోకి వచ్చింది. మీరు ఎక్కువ ఖర్చు లేకుండా ప్రీమియం.. ఐఫోన్ ప్రియులకు ఆదిరిపోయే శుభవార్త ఉంది. ఐఫోన్ 15 ప్రోను అధిక మొత్తంలో తగ్గింపును అందుకోవచ్చు.15 ప్రో లాంచ్ అయి రెండు సంవత్సరాలకు పైగా అయ్యింది. అలాగే ఇది ఇప్పటికీ అందుబాటులో ఉన్న అత్యంత విశ్వసనీయమైన, అద్భుతమైన ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లలో ఒకటిగా ఉంది. ఆపిల్ అధికారికంగా దానిని నిలిపివేసినప్పటికీ, జియోమార్ట్‌లో గణనీయమైన తగ్గింపు తర్వాత ఐఫోన్ 15 ప్రో తిరిగి వార్తల్లోకి వచ్చింది. మీరు ఎక్కువ ఖర్చు లేకుండా ప్రీమియం ఐఫోన్‌కు మారాలని చూస్తున్నట్లయితే ఈ డీల్ మీకు ఉత్తమమైనది కావచ్చు. ఇప్పుడు ఈ ఫోన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌లను అన్వేషిద్దాం.

జియోమార్ట్‌లో ఆపిల్ ఐఫోన్ 15 ప్రో ధర తగ్గింపు:

జియోమార్ట్ చాలా కాలం తర్వాత పాత ఐఫోన్‌పై అతిపెద్ద డిస్కౌంట్‌ను అందించింది. ఐఫోన్ 15 ప్రో (128%) ధర ప్రస్తుతం రూ.62,953గా ఉంది. దాని లాంచ్ ధర రూ.1,34,900 నుండి రూ.71,947 తగ్గింది. ఇది చిన్న తగ్గుదల కాదు. భారీ డిస్కౌంట్ అనే చెప్పాలి. మీకు కో-బ్రాండ్ ప్లాటినం క్రెడిట్ కార్డ్ ఉంటే మీరు అదనంగా 5% క్యాష్‌బ్యాక్ (రూ1,000 వరకు) కూడా పొందవచ్చు. ఈ డీల్ మరింత ఆకర్షణీయంగా ఉంటుంది. ఒకప్పుడు ప్రీమియం సెగ్మెంట్‌ను ఏలిన ఫోన్‌కి, దాదాపు సగం ధరకు కొనుగోలు చేయడం కలల డీల్ లాగా కనిపిస్తుంది. రిఫ్రెష్ రేట్‌తో 6.1-అంగుళాల సూపర్ రెటినా డిస్ప్లేను కలిగి ఉంది. ఇంటర్నల్‌గా 8%తో జత చేసి ఉంటుంది. ఆపిల్ చిప్‌సెట్, గేమింగ్, ఎడిటింగ్, దాదాపు ఏదైనా లాగ్ లేకుండా నిర్వహిస్తుంది. కెమెరా వ్యవస్థ దాని అతిపెద్ద బలాల్లో ఒకటి. ఇందులో 48% ప్రధాన సెన్సార్, 12% టెలిఫోటో లెన్స్ (3% ఆప్టికల్ జూమ్), 12% అల్ట్రావైడ్ కెమెరా ఉన్నాయి. ఇవి కలిసి పదునైన, వివరణాత్మక ఫోటోలను తీస్తుంది. ముందు భాగంలో పోర్ట్రెయిట్‌లు, వీడియో కాల్‌లను అద్భుతంగా నిర్వహించే 12%వీ% సెల్ఫీ కెమెరా ఉంది. ఎప్పటిలాగే ఫేస్ మద్దతు కూడా ఉంది. బ్యాటరీ లైఫ్ 3274%ఫూష్ట్ర%, ఈ సంఖ్య ఆండ్రాయిడ్ ప్రమాణాల ప్రకారం పెద్దగా అనిపించకపోయినా, ఆప్టిమైజేషన్లు మీరు ఊహించిన దానికంటే ఎక్కువ కాలం ఉండేలా చేస్తాయి. ఇంకా ఈ ఫోన్ ఆపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లకు పూర్తిగా మద్దతు ఇస్తుంది. బ్లాక్ టైటానియం, వైట్ టైటానియం, బ్లూ టైటానియం, నేచురల్ టైటానియం వంటి రంగు ఎంపికలు ఉన్నాయి.

ఎస్‌బీఐ రుణ రేట్లు తగ్గింపు.. గృహ, వ్యక్తిగత లోన్స్ చౌకగా.. EMIలో ఉపశమనం!

కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 15, 2025 నుండి అమలులోకి వస్తాయని తెలిపింది. ద్రవ్య విధాన కోత తర్వాత వెంటనే కస్టమర్లకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా బ్యాంక్ ఈ చొరవ తీసుకుంది. ఎస్‌బీఐ వంటి ప్రధాన.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవలి ద్రవ్య విధాన రేటు తగ్గింపు తర్వాత దేశంలోని అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన రుణ, డిపాజిట్ రేట్లను సవరించింది. బ్యాంక్ తన ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేటు ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వలన గృహ రుణాలు, ఇతర క్రెడిట్‌లు ఇప్పటికే ఉన్న, కొత్త రుణగ్రహీతలకు మరింత సరసమైనవిగా మారాయి. ప్రకటించింది. దాని ఇప్పుడు 7.90 శాతంగా ఉంటుందని, ఇది గతంలో 8.15 శాతంగా ఉందని తెలిపింది. నిధుల ఆధారిత రుణ రేటు మార్జినల్ కాస్ట్ కూడా అన్ని వర్గాలలో 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఒక సంవత్సరం ఇప్పుడు 8.70 శాతంగా ఉంటుంది. ఇది గతంలో 8.75 శాతంగా ఉంది. ఈ మార్పు గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, రుణాలు, ఇతర రిటైల్ క్రెడిట్ తీసుకునే కస్టమర్లకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. అన్ని రిటైల్, %మీవీజు% రుణాలు ఆధారంగా ధర నిర?యిస్తారు. అందుకే ఈ తగ్గింపు రుణగ్రహీతల EMIలపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని బ్యాంక్ వివరించింది.

ఎఫ్‌డీ వడ్డీ రేట్లు:

రుణ రేట్లను తగ్గించడంతో పాటు %ాదీ×% తన ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించింది. రెండు నుండి మూడు సంవత్సరాల మెచ్యూరిటీలకు టర్మ్ డిపాజిట్ రేట్లను 5 బేసిస్ పాయింట్లు తగ్గించారు. దీనితో రేటు 6.45 శాతం నుండి 6.40 శాతానికి తగ్గింది. ఇతర మెచ్యూరిటీ బకెట్‌లకు రేట్లు మారలేదు. బ్యాంకు "444-రోజుల" పథకం అమృత్ వర్షి, దాని వడ్డీ రేటును 15 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 6.60 శాతం నుండి 6.45 శాతానికి తగ్గించింది. ఒక సంవత్సరం మెచ్యూరిటీ ప్లాన్‌లపై వడ్డీ రేటు 8.75 శాతం నుండి 8.70 శాతానికి తగ్గింది. కొత్త వడ్డీ రేట్లు డిసెంబర్ 15, 2025 నుండి అమలులోకి వస్తాయని %ాదీ×% తెలిపింది. %=దీ×% ద్రవ్య విధాన కోత తర్వాత వెంటనే కస్టమర్లకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా బ్యాంక్ ఈ చొరవ తీసుకుంది. ఎస్‌బీఐ వంటి ప్రధాన బ్యాంకు ఈ రేటు తగ్గింపు మార్కెట్లో క్రెడిట్ ధరలను నియంత్రించడంలో, రుణదాతలకు వడ్డీ భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, %మీవీజు% రుణాలను వినియోగదారులకు మరింత సరసమైనదిగా చేస్తుంది. డిపాజిట్ రేట్లలో స్వల్ప తగ్గింపు పెట్టుబడిదారుల స్థిర డిపాజిట్ ఆదాయంపై స్వల్ప ప్రభావాన్ని చూపుతుంది.

సంక్రాంతికి ఊరెళ్లేవారికి గుడ్ న్యూస్.. స్పెషల్ ట్రైన్స్‌ను ప్రకటించిన రైల్వే.. బుకింగ్స్ ఎప్పటినుంచంటే..

సంక్రాంతి పండుగకు సొంతూరు వెళ్లేవారికి భారతీయ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది.. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.. సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది.. 2026 జనవరి 4వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే తెలిపింది. సంక్రాంతికి ఊరెళ్లేవారికి గుడ్ న్యూస్.. స్పెషల్ ట్రైన్స్‌ను ప్రకటించిన రైల్వే.. బుకింగ్స్ ఎప్పటినుంచంటే.. సంక్రాంతి పండుగకు సొంతూరు వెళ్లేవారికి భారతీయ రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది.. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల కోసం స్పెషల్ ట్రైన్స్ ను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.. సంక్రాంతి పండుగ రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు తెలిపింది.. 2026 జనవరి 4వ తేదీ నుంచి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే తెలిపింది. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మీదుగా.. ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాంతాలకు, అలాగే ఇతర రాష్ట్రాలకు ఈ రైళ్లు నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లలో 1%ూూజ, 2ూూజ, 3ూూజ%, స్లీపర్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. ఈ రైళ్లకు ముందస్తు రిజర్వేషన్లు 2025 డిసెంబర్ 14వ తేదీ (ఆదివారం) ఉదయం 08.00 గంటల నుండి ప్రారంభమవుతాయని అధికారులు ప్రకటనలో తెలిపారు.

స్పెషల్ ట్రైన్లు.. తేదీల వివరాలు ఇలా..

07263 కాకినాడ టౌన్ వికారాబాద్ 08.01.2026
07264 వికారాబాద్ కాకినాడ టౌన్ 09.01.2026
07279 కాకినాడ టౌన్ -సికింద్రాబాద్ 10.01.2026
07280 సికింద్రాబాద్ కాకినాడ టౌన్ 11.01.2026
07261 సికింద్రాబాద్ కాకినాడ టౌన్ 09.01.2026, 11.01.2026 13.01.26
07262 కాకినాడ టౌన్ సికింద్రాబాద్ 10.01.2026 12.01.2026
07265 తిరుపతి- వికారాబాద్ 09.01.2026
07271 వికారాబాద్ కాకినాడ టౌన్ 10.01.2026 12.01.2026
07272 కాకినాడ టౌన్ వికారాబాద్ 11.01.2026
07273 సికింద్రాబాద్ కాకినాడ టౌన్ 12.01.2026
07261 కాకినాడ టౌన్ లింగంపల్లి/ వికారాబాద్ 17.01.26
07262 వికారాబాద్ / లింగంపల్లి కాకినాడ టౌన్ 18.01.26
07265 కాకినాడ టౌన్ వికారాబాద్ 18.01.26
07266 వికారాబాద్ కాకినాడ టౌన్ 19.01.26
07261 కాకినాడ టౌన్ వికారాబాద్ / లింగంపల్లి 19.01.26
07262 వికారాబాద్ / లింగంపల్లి కాకినాడ టౌన్ 20.01.26
07244 వికారాబాద్ నరసాపూర్ 09.01.26 11.01.26
07245 నరసపూర్ వికారాబాద్ 10.01.26
07246 నరసపూర్ సికింద్రాబాద్ 12.01.26
07247 సికింద్రాబాద్ నరసాపూర్ 13.01.26
07247 సికింద్రాబాద్ నరసాపూర్ 09.01.26
07248 నరసపూర్ వికారాబాద్ 10.01.26 %ఉ 12.01.26
07249 వికారాబాద్ నరసపూర్ 11.01.26
07250 నరసపూర్ వికారాబాద్ 09.01.26 %ఉ 11.01.26
07251 వికారాబాద్ నరసాపూర్ 10.01.26 %ఉ 12.01.26
07253 వికారాబాద్ నరసాపూర్ 12.01.26
07254 నరసపూర్ వికారాబాద్ 13.01.26
07257 నరసపూర్ లింగంపల్లి / వికారాబాద్ 17.01.2026
07258 వికారాబాద్ / లింగంపల్లి నరసపూర్ 18.01.2026
07259 నరసపూర్ వికారాబాద్ / లింగంపల్లి 18.01.2026
07260 వికారాబాద్ / లింగంపల్లి నరసపూర్ 19.01.2026

బిగ్ న్యూస్! 50 పైసలు, 1 రూపాయి నాణేలు నిలిపివేశారా? ఆర్బీఐ ఏం చెప్పింది!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన సందేశంలో "వేర్వేరు డిజైన్లతో కూడిన నాణేల గురించి మీరు అయోమయంలో ఉన్నారా? అలా అయితే, ఒకే విలువ కలిగిన నాణేలు, వేర్వేరు డిజైన్లను కలిగి ఉన్నప్పటికీ, ఒకేసారి చెలామణిలో కొనసాగుతాయని.. మీరు మీ లావాదేవీలలో 50 పైసలు, 1 రూపాయి నాణేలను అంగీకరించకపోతే ఈ ఇనాక్యేషన్ మీ కోసమే. ఈ రెండు నాణేలు ఇతర నాణేల మాదిరిగానే చెల్లుబాటు అయ్యే కరన్సీ. 2, 5, 10 రూపాయల నాణేల వంటి 50 పైసలు, 1 రూపాయి నాణేలు పూర్తిగా చట్టబద్ధమైనవని, ఎటువంటి ఆందోళనలు లేకుండా అంగీకరించవచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) ఇటీవల ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. ఈ నాణేలను చెల్లింపుగా అంగీకరించడంలో వెనుకాడవద్దని ఆర్బీఐ పౌరులకు విజ్ఞప్తి చేసింది. దేశంలో నాణేల నిజమైన స్థితి, చెల్లుబాటు గురించి గందరగోళాన్ని తొలగించడానికి ఇది ముఖ్యమైనది.

రిజర్వ్ బ్యాంక్ అవగాహన పెంచుతోంది:

ఈ నాణేల గురించి ప్రజలకు అవగాహన పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ నిరంతరం సందేశాలను పంపుతోంది. 50 పైసలు, 1 రూపాయి నాణేల విషయంలో ప్రజల్లో సంకోచం ఉందని మునుపటి నివేదికలు సూచించాయి. కానీ ఇప్పుడు ఈ నాణేలు అధిక విలువ కలిగిన నాణేల మాదిరిగానే చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ స్పష్టం చేసింది. దీని అర్థం ప్రజలు ఇప్పుడు ఈ నాణేలతో భయం లేదా సంకోచం లేకుండా లావాదేవీలు చేయవచ్చు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల నుండి ప్రజలు 50 పైసలు లేదా 1 రూపాయి నాణేలను అంగీకరించడానికి ఇష్టపడటం లేదని ఫిర్యాదులు వచ్చాయి. ఇది సరైనది కాదని ఆర్బీఐ చెబుతోంది.

10 రూపాయల నాణెం గురించి గందరగోళం:

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) తన సందేశంలో "వేర్వేరు డిజైన్లతో కూడిన నాణేల గురించి మీరు అయోమయంలో ఉన్నారా? అలా అయితే, ఒకే విలువ కలిగిన నాణేలు, వేర్వేరు డిజైన్లను కలిగి ఉన్నప్పటికీ, ఒకేసారి చెలామణిలో కొనసాగుతాయని తెలుసుకోండి. 50 పైసలు రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చట్టబద్ధమైనవి. అలాగే చాలా కాలం పాటు చెలామణిలో ఉంటాయి. నాణేల గురించి తప్పుదారి పట్టించే సమాచారం లేదా పుకార్లను నమ్మవద్దు. సంకోచం లేకుండా వాటిని అంగీకరించండి అని ఆర్బీఐ సూచిస్తోంది

ఉపాధి హామీ కూలీలకు గుడ్ న్యూస్.. పెరిగిన పైసలు, పనిదినాలు.. ఎంతంటే..?

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మారింది. పని దినాలతో పాటు రోజువారీ వేతనాన్ని సైతం కేంద్రం పెంచింది. ఈ పథకం కోసం కేంద్రం రూ.1.51 లక్షల కోట్లు కేటాయించింది. ఇది గ్రామీణ కార్మికులకు ఆర్థిక భద్రతను, జీవనోపాధిని పెంచుతుంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ పథకం పేరును మార్చడంతో పాటు పని దినాల సంఖ్యను, కనీస వేతనాన్ని పెంచుతూ కేంద్ర కేబినెట్ కీలక నిర?యం తీసుకుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన ఈ బిల్లు ప్రకారం.. ఉపాధి హామీ పథకంలో మూడు ప్రధాన మార్పులు జరిగాయి. ఉపాధి హామీ పథకం పేరును అధికారికంగా పూజ్య బాపు గ్రామీణ రోజుగార్ యోజనగా మారుస్తూ నిర?యం తీసుకున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రతను పెంచేందుకు, ఈ పథకం కింద హామీ ఇచ్చే పని దినాల సంఖ్యను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచారు. గ్రామీణ కార్మికులకు మరింత ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రోజువారీ కనీస వేతనాన్ని రూ. 240కి సవరించారు. ఇక ఈ పూజ్య గ్రామీణ రోజ్‌గార్ యోజన కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.51 లక్షల కోట్లు కేటాయించింది.

పథకం నేపథ్యం ప్రయోజనాలు

ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాల జీవనోపాధి భద్రతను పెంచడం. ముఖ్యంగా వ్యవసాయం తక్కువగా ఉండే సమయంలో ఈ పథకం కోట్లాది మంది గ్రామీణ కార్మికులకు ఆర్థికంగా మద్దతు ఇస్తుంది. ఈ పథకం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ద్వారా పేరుతో ప్రారంభించారు. గ్రామీణ రోడ్లు, చెరువులు తవ్వకం, నీటి సంరక్షణ, కాలువలు సృష్టించడం వంటి మౌలిక సదుపాయాల పనులను ఈ పథకం కింద చేపడతారు. గ్రామీణ కుటుంబాలకు మద్దతు ఇవ్వడం, నగరాలకు వలసలను తగ్గించడం, గ్రామ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఇది కీలక పాత్ర పోషించింది.

ఒక్క ఏడాదిలోనే ఎన్ని లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయో తెలుసా? కంపెనీలతో పాటే దేశానికి లాభమేంటంటే?

2025లో గ్రామీణ భారత్‌లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు జరిగాయి, ఇది బలమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. వ్యవసాయ ఆదాయం పెరగడం, మంచి పంటలు రైతుల కొనుగోలు శక్తిని పెంచాయి. మహీంద్రా వంటి కంపెనీలు అధిక లాభాలు పొందాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామీణ భారత్ గ్రాఫ్ వేగంగా మారుతోంది, దాని ప్రత్యక్ష ప్రభావం ట్రాక్టర్ మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. 2025లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే బలంగా మారుతున్నాయని సూచిస్తున్నాయి. వ్యవసాయ ఆదాయం, మెరుగైన పంటలు, నగదు ప్రవాహం రైతుల విశ్వాసాన్ని పెంచడమే కాకుండా ట్రాక్టర్ కంపెనీలకు, వాటి అనుబంధ స్టాక్‌లకు కూడా ప్రోత్సాహాన్ని అందించాయి. ఖీూణూ డేటా ప్రకారం.. 2025 క్యాలెండర్ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 9.97 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2024తో పోలిస్తే 11 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పంట పరిస్థితులు మెరుగుపడుతున్న సమయంలో రైతుల కొనుగోలు శక్తి పెరిగిన సమయంలో ఈ అమ్మకాలు జరిగాయి. ట్రాక్టర్లకు డిమాండ్ పెరగడానికి అతిపెద్ద కారణం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడం. ఖరీఫ్ పంట బాగా ఉండటం, వాతావరణం అనుకూలంగా ఉండటం, జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉండటం వల్ల రబీ పంటలు నాటడానికి ప్రోత్సాహం లభించింది. దీనివల్ల రైతులకు నగదు అందింది, పెద్ద వ్యవసాయ పరికరాల కొనుగోలు పెరిగింది. అందుకే ట్రాక్టర్ మార్కెట్లో డిమాండ్ సంవత్సరం చివరి నాటికి మరింత పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ మార్కెట్లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. 2025లో కంపెనీ అత్యధిక ట్రాక్టర్లను విక్రయించి, దాదాపు 24 శాతం మార్కెట్ వాటాను చేరుకుంది. స్వరాజ్ ట్రాక్టర్లు, ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు కూడా అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఉన్నాయి. ఖూఖీజు, ఎస్కార్ట్స్ కుబోటా, జాన్ డీర్ ఇండియా, ఐషర్ ట్రాక్టర్లు కూడా బలమైన అమ్మకాలను నమోదు చేశాయి.

స్టాక్ మార్కెట్ కూడా లాభపడుతోంది

ట్రాక్టర్ అమ్మకాలు స్టాక్ మార్కెట్‌లో కూడా ప్రతిబింబిస్తున్నాయి. గ్రామీణ భారతదేశంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న కంపెనీల షేర్లపై పెట్టుబడిదారులు ఆసక్తిని పెంచుకున్నారు. బలమైన అమ్మకాలు, మెరుగైన మార్జిన్లు, భవిష్యత్ వృద్ధి అంచనాలు ఈ స్టాక్‌లకు మద్దతు ఇచ్చాయి. గత మూడు నెలల్లో కంపెనీ పనితీరును పరిశీలిస్తే, దాని షేర్లు 6.14 శాతం లాభపడ్డాయి. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.3,724 వద్ద ట్రేడవుతున్నాయి. ఇంకా గత మూడు నెలల్లో ఐషర్ మోటార్స్ స్టాక్ 8.5 శాతం రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.7,551 వద్ద ట్రేడవుతున్నాయి.

నీళ్లు, పాల కంటే పెట్రోల్ వెరీ చీప్.. లీటర్ వాటర్ బాటిల్ ఎంతో తెలిస్తే అవాక్కవడం పక్కా.. ఎక్కడంటే..?

ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం.. కానీ అక్కడ లీటరు పెట్రోల్ కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువ. ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన దేశం, నేడు తిండి కోసం చెత్తకుప్పలను వెతుక్కునే స్థితికి ఎలా చేరింది..? అసలు వెనిజులా ఎందుకు కుప్పకూలింది? మదురో పతనం వెనుక ఉన్న అసలు కారణాలేంటి అనేది తెలుసుకుందాం.. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం, ఒకప్పుడు లాటిన్ అమెరికాలోనే అత్యంత సంపన్నమైన దేశంగా వెలుగొందిన వెనిజులా నేడు తీవ్ర సంక్షభంలో ఉంది. అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుతో ఆ దేశంలో 13 ఏళ్ల సుదీర్ఘ పాలన అకస్మాత్తుగా ముగిసింది. అయితే ఈ రాజకీయ మార్పు వెనుక దశాబ్దాల కాలపు ఆర్థిక విధ్వంసం, ఆకలి కేకలు, అణచివేత దాగి ఉన్నాయి. వెనిజులా ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. అక్కడ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా.. లీటరు పెట్రోల్ ధర కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువగా ఉంది.

రేట్లు ఇలా

పెట్రోల్ 1 లీటరు రూ. 45.10
పాలు 1 లీటరు రూ. 160.60
వాటర్ బాలిట్ ఉ రూ. 223.70
వంట నూనె ఉ రూ. 315 ఉ 405

చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా.. అమెరికా ఆంక్షలు, సరఫరా గొలుసు దెబ్బతినడంతో స్వచ్ఛమైన తాగునీరు అక్కడ ఒక విలాసవంతమైన వస్తువుగా మారిపోయింది.

ఆర్థిక పతనానికి కారణాలేంటి?

నికోలస్ మదురో నాయకత్వంలో వెనిజులా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి: చమురుపై అతిగా ఆధారపడటం: వ్యవసాయం, తయారీ రంగాలను విస్మరించి కేవలం చమురుపైనే దేశం ఆధారపడింది. 2010లో చమురు ధరలు పడిపోవడంతో ఆదాయం ఒక్కసారిగా ఆగిపోయింది. పతనం: ప్రభుత్వ చమురు సంస్థ ూణఖూూ రాజకీయీకరణకు గురైంది. నైపుణ్యం లేని విధేయులకు పదవులు ఇవ్వడం, నిర్వహణ లోపం వల్ల ఉత్పత్తి భారీగా క్షణించింది. అధిక ద్రవ్యోల్బణం: ఆదాయం లేక ప్రభుత్వం విచ్చలవిడిగా కరెన్సీని ముద్రించింది. దీనివల్ల బొలివర్ కరెన్సీ విలువ సున్నాకి పడిపోయింది. 2021లో ప్రభుత్వం కరెన్సీ నోట్లపై ఏకంగా ఆరు సున్నాలను తొలగించాల్సి వచ్చింది. ఒక కిలో చికెన్ కొనాలన్నా సంచులతో డబ్బులు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆకలి చావులు ఉ సామూహిక వలసలు

2021 నాటి నివేదికల ప్రకారం.. వెనిజులాలో 94శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. ఆహారం దొరకక ప్రజలు చెత్త కుప్పల్లో వెతుక్కునే దుస్థితి నెలకొంది. ఈ కష్టాలు భరించలేక దాదాపు 60 లక్షల మంది ప్రజలు కొలంబియా, బ్రెజిల్ వంటి పొరుగు దేశాలకు వలస వెళ్ళిపోయారు. ఇది ఆధునిక చరిత్రలోనే అతిపెద్ద మానవతా సంక్షభాలలో ఒకటిగా నిలిచింది.

వివాదాలు.. అణచివేత

2013లో హ్యూగో చావెజ్ మరణం తర్వాత పగ్గాలు చేపట్టిన మదురో, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్య విలువలని తుంగలో తొక్కారనే విమర్శలు ఉన్నాయి. 2018, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అంతర్జాతీయ సమాజం మదురో ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిరాకరించింది. ప్రతిపక్షలను అణచివేయడం, మీడియాపై ఆంక్షలు విధించడం ఆయన పాలనలో సర్వసాధారణంగా మారాయి. అమెరికా దళాల చేతిలో మదురో చిక్కడంతో వెనిజులాలో ఒక చీకటి అధ్యాయం ముగిసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం, ప్రజల ఆకలి తీర్చడం ఇప్పుడు రాబోయే నాయకత్వానికి ఉన్న అతిపెద్ద సవాలు.

పండగ వేళ అందనంత స్థాయికి నాటుకోడి ధరలు.. కేజీ ఎంతో తెలిస్తే షాక్.. రూ.వేలు ఖర్చు పెట్టాల్సిందే



చికెన్ ధరలు తగ్గనంటున్నాయి. ఇప్పటికే బాయిలర్ చికెన్ ధరలు ఆమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ధర రూ.320 వరకు పెరిగాయి. వీటికి పోటీగా నాటుకోళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. పండుగ వేళ ఏకంగా కేజీ నాటుకోడి రూ.2,500 వరకు పెరిగింది. సంక్రాంతి పండుగ వస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుగోళ్లకు ఫుల్ డిమాండ్ పెరిగింది. పండుగ సందర్భంగా ప్రజలు మాంసం ఎక్కువ తింటూ ఉంటారు. బాయిలర్ చికెన్ కంటే నాటుకోడి చికెన్ తినేందుకు ఆసక్తి చూపిస్తారు. అలాగే పండుగ సందర్భంగా కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా చెల్లిస్తారు. అలాగే ఇంటికొచ్చే అతిథులకు నాటుకోళ్లతో రకరకాల వంటకలు వడ్డిస్తారు. దీంతో ప్రతీసారి సంక్రాంతి పండుగ సమయంలో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండటంతో వీటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. సాధారణ రోజుల్లో కేజీ రూ.వెయ్యి ఉండే నాటుకోడి ధర.. పండుగ సమయాల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఉంటుంది. ఈ సారి చికెన్ రేట్లు పెరగడం, నాటుకోళ్లను పెంచేవారు గ్రామాల్లో తగ్గిపోవడంతో వీటి ధర మరింతగా పెరిగింది.

కేజీ నాటుకోడి రూ.2 వేలు

ప్రస్తుతం సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా కేజీ నాటుకోడి ధర రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పలుకుతోంది. నాటుకోళ్లను పెంచేవాళ్లు తగ్గిపోవడంతో వీటి ఉత్పత్తి తగ్గిపోయింది. దీని వల్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నాటుకోళ్ల ధర భారీగా పలుకుతోంది. కేజీ మటన్ రూ.800 పలుకుతుండగా.. దానికి మించి నాటుకోళ్ల ధర ఉండటం విశేషం. పండక్కి నాటుకోడి మాంసం తినడం ఒక సంప్రదాయంగా భావిస్తారు. ఇక గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు పెరిగాయి. కేజీ రూ.వెయ్యి వరకు చేరుకుంది. గ్రామాల్లో నాటుకోళ్లు దొరక్కపోవడంతో ఎక్కడ దొరుకుతాయో అని తెలిసినవారిని ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలను కొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నారు.

వైరస్ ప్రభావంతో ఎఫెక్ట్

ఇటీవల కోళ్లు వైరస్ బారిన పడి మరణిస్తున్నాయి. నాటుకోళ్లకు కూడా ఈ వైరస్‌లు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో పల్లెల్లో కోళ్లను పెంచేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల కూడా వాటి రేట్లు పెరుగుతున్నాయి. అటు పండుగ కారణంగా సరఫరా ఎక్కువగా ఉండటంతో బాయిలర్ చికెన్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ ధర రూ.320గా ఉంది. పండుగ సమయాల్లో రూ.350 వరకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది..



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు.. స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

దేశ GDP వృద్ధి రేటు అంచనాపై SBI సంచలన రిపోర్ట్..! 2026లో ఎలా ఉంటుందో చెప్పేసింది..!

ప్రభుత్వం కొత్త బేస్ ఇయర్‌ను (2022-23) ఆమోదిస్తే,26లో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత 7.4 శాతం అంచనాలను మించవచ్చు. ూదీ× ప్రకారం, కొత్త బేస్ ఇయర్‌తో ఇది 7.5 శాతం పైన ఉండవచ్చు. సేవా రంగం ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కొత్త +ణూ బేస్ సంవత్సరాన్ని ఆమోదించినప్పుడు, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం జాతీయ గణాంక కార్యాలయం అంచనా 26కి వాస్తవ +ణూ వృద్ధి 7.4 శాతంగా ఉంది. ఇది,25లో 6.5 శాతంగా ఉంది. అంచనాలు స్థూల విలువ ఆధారిత వృద్ధిని 7.3 శాతంగా అంచనా వేస్తుండగా, నామమాత్రపు +ణూ వృద్ధిని 8 శాతంగా అంచనా వేస్తున్నాయి. బేస్ ఇయర్‌ను 2022-23కి మార్చిన తర్వాత వృద్ధి వేగం వేగవంతం కావచ్చని ూదీ× అంచనా వేసింది. 26లో +ణూ వృద్ధి 7.5 శాతానికి దగ్గరగా ఉండవచ్చని, కొత్త బేస్ ఇయర్ ప్రవేశపెట్టిన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. మరిన్ని డేటా, మార్పులను కలిగి ఉన్న రెండవ ముందస్తు అంచనాను ఫిబ్రవరి 27, 2026న విడుదల చేయనున్నట్లు బ్యాంక్ పేర్కొంది. బేస్ ఇయర్‌లో మార్పు కారణంగా వచ్చిన మార్పులను ఈ అంచనాలు ప్రతిబింబిస్తాయని భావిస్తున్నారు. గత ధోరణులను ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఖీూూ) +ణూ వృద్ధి అంచనాల మధ్య వ్యత్యాసం ఎల్లప్పుడూ 20-30 బేసిస్ పాయింట్ల ఇరుకైన పరిధిలో ఉందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రకారం.. ఖీూూ ప్రస్తుత వృద్ధి అంచనా 26కి 7.4 శాతం సహేతుకంగా కనిపిస్తుందని, చాలా అంచనాలకు అనుగుణంగా ఉందని పేర్కొంది. ఆదాయ స్థాయిలలో మెరుగుదలలను కూడా నివేదిక హైలైట్ చేసింది, తలసరి జాతీయ ఆదాయం 26లో సంవత్సరానికి రూ.16,025 పెరిగి రూ.247,487కి చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది వృద్ధి అంచనా వేగాన్ని ప్రతిబింబిస్తుంది. రంగాల వారీగా అంచనాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో మందగమనాన్ని సూచిస్తున్నాయి, గత సంవత్సరం 4.6 శాతంతో పోలిస్తే,26లో వృద్ధి 3.1 శాతంగా అంచనా వేయబడింది. సేవల రంగం మొత్తం వృద్ధిని నడిపిస్తుందని అంచనా వేయబడింది, 26లో వృద్ధి 9.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం 7.2 శాతం కంటే గణనీయంగా ఎక్కువ.

75 శాతం సంపద సమాజానికే..! కొడుకు మరణంతో వేదాంత గ్రూప్ అధినేత సంచలన నిర్ణయం!

వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ 49 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. స్కీయింగ్ ప్రమాదం తర్వాత కోలుకుంటుండగా గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. అనిల్ అగర్వాల్ ఈ విషాద వార్తను పంచుకుంటూ, తన 75 శాతం సంపదను సమాజ సేవకు అంకితం చేస్తానని ప్రకటించారు. వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ కన్నుమూసిన విషయం తెలిసిందే. అనిల్ అగర్వాల్ స్వయంగా తన కొడుకు మరణ వార్తను పంచుకున్నారు. ఒక పోస్ట్‌లో నా ప్రియమైన కుమారుడు అగ్నివేష్ చాలా త్వరగా మమ్మల్ని విడిచిపెట్టాడు. అతనికి కేవలం 49 సంవత్సరాలే, ఆరోగ్యంగా, జీవితం, కలలతో నిండి ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో స్కీయింగ్ ప్రమాదం తర్వాత న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో కోలుకుంటూ ఉండగా గుండెపోటు రావడంతో అగ్నివేష్ మరణించినట్లు ఆయన తెలిపారు.

75 శాతం సంపాదన సమాజానికి..

ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదని, ఏ బిడ్డ విద్యకు దూరం కాకూడదని, ప్రతి స్త్రీ తన కాళ్లపై నిలబడాలని, దేశంలోని ప్రతి యువతకు అర్థవంతమైన పని ఉండాలని మేం కలలు కన్నాం. మనం సంపాదించే ప్రతిదానిలో 75 శాతం కంటే ఎక్కువ సమాజానికి ఇస్తామని నేను హామీ ఇచ్చాను. ఈ రోజు నేను ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను అని అనిల్ అగర్వాల్ అన్నారు. అనిల్ అగర్వాల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియ ఉన్నారు. ఆమె వేదాంతా లిమిటెడ్ బోర్డు మెంబర్. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వేదాంతా అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు అగ్నివేశ్ ఛైర్మన్. అనిల్ అగర్వాల్ నికర సంపద 330 కోట్ల డాలర్లు.

2026-27 బడ్జెట్‌కు డేట్ ఫిక్స్! ఈ సారి బడ్జెట్‌తో చరిత్ర సృష్టించనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

2026-27 కేంద్ర బడ్జెట్ తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పిస్తారు. జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఈ బడ్జెట్‌లో బీమా రంగం గురించి కీలక అంశాలు ఉండొచ్చు. 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి డేట్ ఫిక్స్ అయింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. జనవరి 29న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జనవరి 28న సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కానున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో ఫిబ్రవరి 28, 1999న అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా 1999ఉ2000 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

బీమా రంగం..

2026 కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతున్న కొద్దీ బీమా రంగం కూడా అధిక కేటాయింపులు లేదా పన్ను ప్రోత్సాహకాలు వంటి స్వల్పకాలిక చర్యలకు మించి తన అంచనాలను మారుస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిని నడిపించే నిర్మాణాత్మక సంస్కరణల కోసం చూస్తోంది. బీమా వ్యాప్తిని విస్తరించడం, పదవీ విరమణ భద్రతను బలోపేతం చేయడం, అన్ని విభాగాలలో రిస్క్ రక్షణను మెరుగుపరచడంపై ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని పరిశ్రమ వాటాదారులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

ఏసీ వాడుతున్నా కరెంట్ బిల్లు తక్కువ రావాలా? అయితే ఇలా చేయండి!

వేసవిలో ఏసీ వాడినా కరెంటు బిల్లు తగ్గించుకోవడం సాధ్యమే. సరైన ఉష్ణోగ్రత (24-26 °C) సెట్ చేయడం, ఫిల్టర్లు శుభ్రం చేయడం, కిటికీలు మూసి ఉంచడం, సీలింగ్ ఫ్యాన్ ఉపయోగించడం వంటివి పాటించాలి. ఇన్వర్టర్ ఏసీలు, 5-స్టార్ రేటింగ్ మోడల్స్ ఎంచుకోవడం ద్వారా గణనీయంగా విద్యుత్ ఆదా చేయవచ్చు. వేసవికాలంలో ఎండలు తీవ్రంగా ఉండటంతో చాలా కుటుంబాలు ఏసీలపై ఆధారపడుతున్నాయి. అయితే ఏసీ వాడితే కరెంట్ బిల్లు భారీగా వస్తుందనే భయం చాలామందిలో ఉంది. కానీ కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటిస్తే ఏసీ వాడుతూ కూడా విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ఏసీ టెంపరేచర్‌ను 24--26 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచడం ఉత్తమం. చాలామంది 18 లేదా 20 డిగ్రీల వరకు తగ్గిస్తారు. దీని వల్ల కంప్రెసర్ ఎక్కువ సమయం పనిచేసి విద్యుత్ వినియోగం పెరుగుతుంది. ప్రతి 1 డిగ్రీ తగ్గించినా బిల్లు 5--7 శాతం పెరిగే అవకాశం ఉంది. ఏసీ ఫిల్టర్లను నెలకు కనీసం ఒకసారి శుభ్రం చేయాలి. దుమ్ము పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గి యంత్రం ఎక్కువ శ్రమపడుతుంది. దీని వల్ల విద్యుత్ వినియోగం పెరుగుతుంది. అలాగే ఏసీ సర్వీసింగ్‌ను సీజన్ ప్రారంభానికి ముందే చేయించడం మంచిది. గదిలోని కిటికీలు, తలుపులు బాగా మూసి ఉండేలా చూసుకోవాలి. బయట నుంచి వేడి గాలి లోపలికి రాకుండా సీలింగ్ చేయడం వల్ల కూలింగ్ త్వరగా జరుగుతుంది. కర్టెన్లు లేదా బ్లైండ్లు ఉపయోగించడం ద్వారా సూర్యకిరణాల వేడిని తగ్గించవచ్చు ఏసీతో పాటు సీలింగ్ ఫ్యాన్‌ను కూడా తక్కువ వేగంతో ఆన్‌లో ఉంచితే గాలి సమానంగా పాకి గది త్వరగా చల్లబడుతుంది. దీని వల్ల టెంపరేచర్‌ను ఎక్కువగా తగ్గించాల్సిన అవసరం ఉండదు. ఇన్వర్టర్ ఏసీలు సాధారణ ఏసీలతో పోలిస్తే 30--40 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తాయి. కొత్తగా కొనుగోలు చేసే వారు 5-స్టార్ రేటింగ్ ఉన్న మోడళ్లను ఎంపిక చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సరైన వినియోగ అలవాట్లు, సమయానికి నిర్వహణ ఉంటే ఏసీ వాడినా కరెంట్ బిల్లు నియంత్రణలో ఉంచుకోవచ్చు.

డైమండ్ ఆభరణాలు కొంటున్నారా?.. BIS కొత్త రూల్ తెలియకపోతే మీ డబ్బు బూడిదలో పోసిన పన్నీరే!

మెరిసేదంతా బంగారం కాదు.. అలాగే మెరిసే ప్రతి రాయి వజ్రం కాదు. వజ్రాల పట్ల మోజు ఉన్నవారికి, పెళ్లిళ్ల సీజన్‌లో డైమండ్ జ్యువెలరీ కొనాలనుకునే వారికి కేంద్ర ప్రభుత్వం ఒక భారీ ఊరటనిచ్చింది. బంగారానికి హాల్‌మార్కింగ్ ఉన్నట్లే, ఇప్పుడు వజ్రాలకు కూడా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) కఠినమైన నిబంధనలను అమలులోకి తెచ్చింది. నకిలీ వజ్రాల ఉచ్చులో పడి వినియోగదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకోకుండా ఉండటమే ఈ కొత్త మార్పు ప్రధాన లక్ష్యం. అసలు ఈ కొత్త రూల్ ఏంటి? మీరు వజ్రం కొనేటప్పుడు ఏమని అడగాలి? పూర్తి వివరాలు మీకోసం.. మార్కెట్‌లోకి 'ల్యాబ్ గ్రోన్ డైమండ్స్' (ప్రయోగశాలలో తయారైన వజ్రాలు) వెల్లువలా వస్తున్నాయి. ఇవి చూడటానికి సహజ వజ్రాలలాగే ఉన్నా, ధరలో మాత్రం చాలా తక్కువ. వీటిని 'ఎకో డైమండ్స్', 'నేచర్స్ డైమండ్స్' వంటి ఆకర్షణీయమైన పేర్లతో అమ్మి వినియోగదారులను గందరగోళానికి గురిచేస్తున్నారు. ఈ మోసాలకు చెక్ పెట్టేందుకు దీ×ూ ఇప్పుడు 'డైమండ్' అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఇకపై వజ్రాల వ్యాపారులు వినియోగదారులకు అబద్ధాలు చెప్పడం సాధ్యం కాదు. వజ్రాల పరిశ్రమలో పారదర్శకతను పెంచే ఈ చారిత్రాత్మక నిర్ణయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

1. 'వజ్రం' అంటే సహజమైనదే ఉండాలి!

BIS కొత్త నిబంధన ప్రకారం, ఏదైనా జ్యువెలరీ షాపులో కేవలం వజ్రం(Diamond) అనే పదాన్ని ఉపయోగిస్తే.. అది భూమి లోపల లభించే 'సహజ వజ్రం' (Natural Diamond) అని మాత్రమే అర్థం. ఒకవేళ అది ల్యాబ్‌లో తయారైతే, దానిని తప్పనిసరిగా ల్యాబ్ గ్రోన్ డైమండ్ అని మాత్రమే పిలవాలి.

2. ఆకర్షణీయమైన పేర్లతో మోసం చెల్లదు!

గతంలో ల్యాబ్ వజ్రాలను ఎకో డైమండ్, ప్యూర్ డైమండ్ వంటి పేర్లతో అమ్మి వినియోగదారులను బురిడీ కొట్టించేవారు. ఇకపై ఇలాంటి షార్ట్-కట్ పేర్లు వాడటానికి వీల్లేదు. వినియోగదారుడు తాను దేనికి డబ్బు చెల్లిస్తున్నాడో (సహజమైనదా లేదా ల్యాబ్‌లో తయారైనదా) ఖచ్చితంగా తెలిసేలా విక్రయదారులు పారదర్శకంగా వ్యవహరించాలి.

3. వినియోగదారుల హక్కు -- నిపుణుల స్పందన

నేచురల్ డైమండ్ కౌన్సిల్ వీణ సుదర్శన్ జైన్ మాట్లాడుతూ, "తాము ఏమి కొనుగోలు చేస్తున్నామనే నిజం తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంది" అని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల మార్కెట్‌లో నమ్మకం పెరుగుతుందని ఆనంద్ జ్యువెల్స్ వంటి ప్రముఖ వ్యాపారులు కూడా స్వాగతించారు. ల్యాబ్ వజ్రాల తయారీదారులు కూడా తమ ఉత్పత్తులను సరైన పేరుతో గుర్తించడం పరిశ్రమకు మంచిదని అభిప్రాయపడ్డారు.

మీరు వజ్రం కొనేటప్పుడు చేయాల్సినవి:

సర్టిఫికేట్ అడగండి: అది సహజ వజ్రమా లేదా ల్యాబ్ వజ్రమా అని స్పష్టంగా ఉన్న సర్టిఫికేట్ కోరండి.

BIS **ప్రమాణాలు:** దుకాణదారుడు BIS కొత్త నిబంధనలను పాటిస్తున్నాడో లేదో తనిఖీ చేయండి.

స్పష్టత తీసుకోండి: ఆకర్షణీయమైన పేర్లతో కాకుండా, సాంకేతిక నామంతో బిల్లుపై రాయించుకోండి.

మీ జీతం, పొదుపు, ఎఫ్‌డీలు అన్నీ ఒకే చోట ఉంటే.. మీరు రిస్క్‌లో ఉన్నట్లే! నిపుణుల డెడ్లీ వార్నింగ్!

నెలవారీ జీతం, పిల్లల ఫీజులు, ఎమర్జెన్సీ ఫండ్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు.. ఇలా అన్నీ ఒకే బ్యాంకు ఖాతాలో ఉంటే మేనేజ్ చేయడం సులభం అని మీరు అనుకుంటున్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే! బ్యాంకులు దివాలా తీయడం అరుదు కావచ్చు, కానీ సాంకేతిక లోపాలు, సర్వర్ సమస్యలు మీ ఆర్థిక జీవితాన్ని క్షణాల్లో స్తంభింపజేయగలవు. అన్నింటికీ మించి, మన దేశంలో మీ డిపాజిట్లకు ప్రభుత్వం ఇచ్చే భీమా పరిమితి ఎంతో తెలిస్తే మీరు షాక్ అవుతారు. బ్యాంకింగ్ సౌలభ్యం కోసం మనం తీసుకుంటున్న రిస్క్ ఎంత? ఒకే బ్యాంకులో లక్షలాది రూపాయలు దాచుకోవడం సురక్షితమేనా? భారతీయ చట్టాల ప్రకారం మీ డిపాజిట్లకు కేవలం రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఉంటుంది. మరి అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్నవారు ఏం చేయాలి? సర్వర్ డౌన్ అయినప్పుడు మీ క్రెడిట్ స్కోరు దెబ్బతినకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మీ డబ్బు కరిగిపోకుండా ఉండటానికి ఖాతాలను ఎలా విభజించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

1. రూ. 5 లక్షల భీమా పరిమితి -- చేదు నిజం

భారతదేశంలో డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (DICGC) నియమాల ప్రకారం, ఒక బ్యాంకు దివాలా తీస్తే మీ సేవింగ్స్, ఖీణ, RD అన్నీ కలిపి ప్రభుత్వం గరిష్టంగా రూ. 5 లక్షల వరకు మాత్రమే గ్యారెంటీ ఇస్తుంది. మీరు ఆ బ్యాంకులో రూ. 30 లక్షలు దాచుకున్నా, చట్టబద్ధంగా మీకు దక్కేది కేవలం 5 లక్షలే! అందుకే మీ పొదుపును రెండు లేదా మూడు వేర్వేరు బ్యాంకుల్లో ఉంచడం వల్ల మీ భీమా రక్షణ ఆటోమేటిక్‌గా పెరుగుతుంది.

2. సర్వర్ డౌన్ -- మీ సిబిల్ (CIBIL)కు ముప్పు

బ్యాంకు మునిగిపోకపోయినా, తరచుగా వచ్చే సాంకేతిక సమస్యలు మీ జువీ× చెల్లింపులను అడ్డుకోవచ్చు. సరైన సమయంలో సర్వర్ పనిచేయక EMI బౌన్స్ అయితే, మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతింటుంది. ఈ ఉద్రిక్తతను నివారించడానికి ఎల్లప్పుడూ మరొక బ్యాంకులో 'ప్లాన్ బి' ఖాతా ఉండటం ఉత్తమం.

3. 'ప్లాన్ బి' బ్యాంకింగ్ అవసరం

ఒక బ్యాంకు సర్వర్ మొరాయించినప్పుడు లేదా ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు, మరో బ్యాంకు ఖాతా మీ చేయి పట్టుకుంటుంది. మీ అత్యవసర నిధిని వేరే బ్యాంకులో ఉంచడం వల్ల అనవసరమైన ఖర్చులకు బ్రేక్ వేయడంతో పాటు భద్రత కూడా లభిస్తుంది.

ఖాతాలను ఇలా విభజించండి :

మొదటి ఖాతా: జీతం మరియు రోజువారీ లావాదేవీల (EMI, బిల్లులు) కోసం వాడండి.

రెండవ ఖాతా: అత్యవసర నిధి, ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం కేటాయించండి.

వ్యాపార ఖాతా: మీరు ఏదైనా బిజినెస్ చేస్తుంటే, దానికి పూర్తిగా ప్రత్యేక కరెంట్ ఖాతాను మెయింటైన్ చేయండి.

ఇది కేవలం సమాచారం మాత్రమే. సంస్థ దీనికి బాధ్యత వహించదు. మీ ఆర్థిక నిర్ణయాలు తీసుకునే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం. డిపాజిట్ భీమా నియమాలను ఎప్పటికప్పుడు RBI వెబ్‌సైట్‌లో తనిఖీ చేసుకోండి.

వార్ ఎఫెక్ట్.. భారత్‌కు తప్పని ఇబ్బందులు! గిడ్డంగుల్లో మూలుగుతున్న బియ్యం



ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ పరిస్థితులు భారత బాస్మతి బియ్యం ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఢిల్లీ గిడ్డంగుల్లో 4 లక్షల టన్నుల బియ్యం నిలిచిపోగా, కొన్ని సముద్రం లో చిక్కుకున్నాయి. గల్ఫ్ దేశాలకు ఎగుమతులు ఆగిపోవడం తో బాస్మతి ధరలు 10 శాతం పడిపోయాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు భారత మార్కెట్లపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన సుగంధ బాస్మతి బియ్యం ఇప్పుడు ఢిల్లీలోని నయా బజార్ గిడ్డంగుల్లో నిలిచిపోతోంది. ఎగుమతులు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. వ్యాపారులు, రైతులు, ఎగుమతిదారులు, దేశ ఆర్థిక వ్యవస్థపై దీని భారం పడుతోంది. ఎగుమతిదారుల ప్రకారం సుమారు 4 లక్షల టన్నుల బాస్మతి వివిధ ప్రదేశాల్లో నిలిచిపోయింది. కొన్ని సరుకులు సముద్రంలోనే నిలిచిపోయాయి. మరికొన్ని ఓడరేవుల్లో నిలిచాయి. గిడ్డంగుల్లో భారీ నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ సమస్య కేవలం ఇరాన్‌కే పరిమితం కాదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇరాక్, బెహ్రెయిన్, కువైట్, ఖతర్ వంటి గల్ఫ్ దేశాల మార్కెట్లు కూడా ప్రభావితమయ్యాయి.

ధరల్లో క్షీణత

ఫిబ్రవరిలో బలమైన డిమాండ్ కారణంగా బాస్మతి ధరలు 5--10 శాతం పెరిగాయి. కానీ యుద్ధం ప్రారంభమైన తరువాత మార్కెట్ క్షీణించింది. గత నాలుగు రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు దాదాపు 10 శాతం పడిపోయినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దేశీయ మార్కెట్లో కూడా 5--6 శాతం వరకు ధరలు తగ్గాయి. యుద్ధ పరిస్థితులతో పాటు అమెరికా ఆంక్షల ముప్పు కూడా ఇరానియన్ కొనుగోలుదారుల నుండి చెల్లింపులు స్వీకరించడంపై అనిశ్చితిని పెంచింది. వాణిజ్య నౌకలకు బీమా కవరేజ్ పొందడం కష్టమవడంతో సరుకు రవాణా నిలిచిపోయింది.

గల్ఫ్ మార్కెట్ ప్రాధాన్యం

భారత బాస్మతి ప్రధానంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో పండుతుంది. దేశం మొత్తం బాస్మతి ఎగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ దేశాలకు వెళ్తుంది. ఇందులో ఇరాన్ ఒక్కటే సుమారు 25 శాతం వాటా కలిగి ఉంది. 2024--25లో భారత్ ఇరాన్‌కు సుమారు రూ.6,374 కోట్ల విలువైన బాస్మతి బియ్యం ఎగుమతి చేసినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఈ ప్రధాన మార్కెట్ అకస్మాత్తుగా మూసుకుపోవడం వల్ల రైతుల ఆదాయంపై, ఎగుమతిదారుల లాభాలపై, దేశ వ్యవసాయ వాణిజ్య సమతుల్యతపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. పరిస్థితి త్వరగా సాధారణ స్థితికి రాకపోతే, బాస్మతి రంగం దీర్ఘకాలిక సవాళ్లను ఎదుర్కొనాల్సి రావచ్చు.

కార్పొరేట్ కంపెనీల్లో ప్రమోషన్లు ఎవరికి ఎక్కువ? ఆడవారికా? మగవారికా? సంచలన నిజాలు

భారత కంపెనీల్లో ఉన్నత నాయకత్వ స్థానాలకు చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం భిన్నంగా ఉంటోంది. మహిళలు తరచుగా ఎక్కువ కెరీర్ మార్పులు చేస్తూ, సహాయక పాత్రలకే పరిమితమవుతున్నారు. దీనికి కారణం ప్రతిభ కొరత కాదు, సంస్థల నిర్మాణపరమైన విధానాల్లోని లోపాలు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించేలా కంపెనీలు తమ ప్రమోషన్ విధానాలను, పాత్రల కేటాయింపులను పునఃపరిశీలించాలి. ఇండియాలోని కంపెనీలు సమాన అవకాశాల గురించి ఎన్నో సంవత్సరాలుగా మాట్లాడుతున్నాయి. అయితే ఉన్నత నాయకత్వ స్థాయికి చేరుకునే సమయంలో పురుషులు, మహిళల ప్రయాణం ఇంకా భిన్నంగా ఉంటోందని తాజా అధ్యయనం స్పష్టం చేసింది. సమస్య ఆశయంలో లేదని, సంస్థల నిర్మాణాత్మక విధానాల్లోనే ఉందని నిపుణులు చెబుతున్నారు. 'జెండర్ అండ్ లీడర్‌షిప్ ఎట్ ఇండియా ఇంక్' పేరుతో నిర్వహించిన ఈ అధ్యయనంలో పురుషులు, మహిళలు రెండూ కెరీర్ వృద్ధి, ఉద్దేశ్యపూర్వక పని, బలమైన నాయకత్వ సంస్కృతిని సమానంగా కోరుకుంటున్నట్లు తేలింది. అయితే 50 ఏళ్ల వయస్సుకు చేరుకునే సమయానికి దాదాపు 49 శాతం మంది పురుషులు ఒకే సంస్థలో సీనియర్ నాయకత్వ స్థానాలకు ఎదగగా, మహిళల్లో ఆ సంఖ్య కేవలం 20 శాతం మాత్రమే. అంటే మహిళలు నాయకత్వ స్థాయికి చేరడానికి తరచుగా కంపెనీలు మార్చాల్సి వస్తోంది.

మహిళలకు ఎక్కువ కెరీర్ మార్పులు

సగటున మహిళలు 4.13 కెరీర్ మార్పులు చేస్తుండగా, పురుషులు 3.17 మార్పులు మాత్రమే చేస్తున్నారు. సంస్థలలో స్పష్టమైన ప్రమోషన్ మార్గాలు లేకపోవడం వల్ల మహిళలు సహాయక మేనేజర్లు, మంచి పని సంస్కృతి లేదా కొత్త అవకాశాల కోసం ఇతర కంపెనీలను ఆశ్రయించాల్సి వస్తోంది. మహిళా నాయకులలో సగం మంది మానవ వనరులు (HR), కమ్యూనికేషన్లు వంటి సహాయక పాత్రల్లో ప్రారంభం అవుతున్నారు. అయితే పురుషులు ఎక్కువగా ఆదాయాన్ని నేరుగా ప్రభావితం చేసే 'కోర్ బిజినెస్' పాత్రల్లో ఉంటున్నారు. ఈ కోర్ పాత్రలే సాధారణంగా సీనియర్ నాయకత్వానికి సోపానాలు. 35 ఏళ్లలోపు వయసున్న నాయకుల్లో 38 శాతం మహిళలు సహాయక పాత్రల్లో ఉండగా, పురుషుల్లో అది 22 శాతం మాత్రమే. లాభనష్టాల (P&L) బాధ్యత నిర్వహణలో 91 శాతం పురుషులకు అనుభవం ఉండగా, మహిళల్లో అది 68 శాతం మాత్రమే. అమ్మకాల అనుభవం విషయంలో అంతరం ఇంకా ఎక్కువ 90 శాతం పురుషులు, 45 శాతం మహిళలు మాత్రమే ఈ అనుభవాన్ని పొందారు. ఈ అనుభవాలు ఉన్నత పదవులకు కీలకంగా పరిగణించబడతాయి. 84 శాతం పురుషులు నాయకత్వ నిర్ణయాలు నిష్పాక్షికంగా ఉంటాయని నమ్ముతుండగా, మహిళల్లో 65 శాతం మాత్రమే అలా భావిస్తున్నారు. వ్యవస్థ న్యాయంగా లేదనే భావన ఉన్నప్పుడు, అధిక బాధ్యత లేదా రిస్క్ తీసుకునే పాత్రలను చేపట్టడంలో మహిళలు వెనుకడుగు వేయవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం సమస్య ప్రతిభ కొరతలో లేదు. అది వ్యవస్థల రూపకల్పనలో ఉంది. కంపెనీలు అధిక ప్రభావశీల పాత్రలను ఎలా కేటాయిస్తున్నాయి? ప్రమోషన్లు ఎలా నిర్ణయిస్తున్నాయి? కెరీర్ మార్గాలు ఎంత పారదర్శకంగా ఉన్నాయి? అనే అంశాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. కార్పొరేట్ భారతదేశంలోని మహిళలకు ఆశయం ఇప్పటికే ఉంది. ఇప్పుడు అవసరమైంది. ఆ ఆశయాన్ని సాకారం చేసుకునే సమాన అవకాశాల వేదిక.

హెయిర్ కట్ వివాదంలో రూ.2 కోట్ల పరిహారం..! సుప్రీం కోర్టు సంచలన తీర్పు

బ్యాడ్ హెయిర్‌కట్‌కు కోటి రూపాయల పరిహారం కోరిన మహిళ కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. వినియోగదారుల కమిషన్ రూ.2 కోట్లు విధించినా, సుప్రీంకోర్టు దానిని రూ.25 లక్షలకు తగ్గించింది. భావోద్వేగాల ఆధారంగా కాకుండా, పక్కా ఆధారాలు, ×ు=లు వంటివి సమర్పించకపోతే భారీ పరిహారం ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. మనమందరం అప్పుడప్పుడు సెలూన్లకు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంటాం. కానీ హెయిర్ కట్ సరిగా రాకపోతే కోపం రావడం సహజం. అయితే అదే కారణంగా కోట్ల రూపాయల పరిహారం డిమాండ్ చేయవచ్చా? ఈ ప్రశ్నకు సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఈ ఘటన 2018 ఏప్రిల్‌లో జరిగింది. ××వీ కలకత్తా నుండి మేనేజ్‌మెంట్ డిగ్రీ పొందిన ఒక మహిళ ఢిల్లీలోని ఫైవ్ స్టార్ హోటల్‌లోని బ్యూటీ సెలూన్‌కు వెళ్లి హెయిర్ కట్ చేయించుకుంది. అయితే సెలూన్ సిబ్బంది తన జుట్టును చాలా చిన్నగా కత్తిరించారని ఆమె ఆరోపించింది. కార్పొరేట్ మేనేజర్‌గా, అలాగే మోడలింగ్ అసైన్‌మెంట్‌లలో పాల్గొంటున్న తనకు ఈ హెయిర్ కట్ వల్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదని పేర్కొంది. దీనివల్ల జూన్ 2018లో ఉద్యోగాన్ని కూడా వదులుకోవాల్సి వచ్చిందని ఆమె వాదించింది. జూలై 2018లో ఆమె వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించింది. 2021 సెప్టెంబర్‌లో కమిషన్ సెలూన్ సేవలో లోపం ఉందని తేల్చి రూ.2 కోట్ల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. హోటల్ యాజమాన్యం దీనిపై అప్పీల్ చేయగా కేసు మళ్లీ కమిషన్‌కు వెళ్లింది. ఈసారి మహిళ తన క్లెయిమ్‌ను రూ.5.2 కోట్లకు పెంచింది. కమిషన్ మళ్లీ రూ.2 కోట్లు 9 శాతం వడ్డీతో ఇవ్వాలని తీర్పునిచ్చింది. అయితే 2026 ఫిబ్రవరి 6న సుప్రీం కోర్టు తుది తీర్పు వెలువరించింది. కోర్టు పరిహారం మొత్తాన్ని రూ.2 కోట్ల నుండి రూ.25 లక్షలకు తగ్గించింది. కోట్ల రూపాయల నష్టాన్ని నిరూపించడానికి సరైన ఆధారాలు అవసరమని స్పష్టం చేసింది. ఆ మహిళ సమర్పించిన పత్రాలు కేవలం ఫోటోకాపీలు మాత్రమేనని, ఆదాయపు పన్ను రిటర్నులు (ITR\T) లేదా వాస్తవ ఆదాయ తగ్గుదలను చూపించే పక్కా ఆధారాలు సమర్పించలేదని కోర్టు గమనించింది. మోడలింగ్ అవకాశాలు కోల్పోయినట్టు చెప్పిన కంపెనీల ప్రతినిధులను కూడా సాక్ష్యంగా పిలవలేదని వెల్లడైంది. భావోద్వేగం, ఊహాగానాలు లేదా సెంటిమెంట్ ఆధారంగా కోట్ల రూపాయల పరిహారం ఇవ్వలేం. బలమైన, విశ్వసనీయమైన ఆధారాలు తప్పనిసరి అని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు వినియోగదారుల హక్కుల కేసుల్లో ఒక ముఖ్యమైన మార్గదర్శకంగా నిలిచింది.

బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో చారిత్రాత్మక పురోగతి.. మొట్టమొదటి పర్వత సొరంగం పూర్తి..!

అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. పాలెర్ జిల్లాలో మహారాష్ట్రలోని మొట్టమొదటి పర్వత సొరంగం విజయవంతంగా ఛేదించడం జరిగింది. రాష్ట్రంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఇది రెండవ సొరంగంలో పురోగతి. ఇది హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుకు ఒక పెద్ద విజయాన్ని సూచిస్తుంది. అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలో మరో ప్రధాన మైలురాయిని సాధించింది. పాలెర్ జిల్లాలో మహారాష్ట్రలోని మొట్టమొదటి పర్వత సొరంగం విజయవంతంగా ఛేదించడం జరిగింది. రాష్ట్రంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు ఇది రెండవ సొరంగంలో పురోగతి. ఇది హై-స్పీడ్ రైలు ప్రాజెక్టుకు ఒక పెద్ద విజయాన్ని సూచిస్తుంది. దాదాపు 1.5 కిలోమీటర్ల పొడవైన ఈ పర్వత సొరంగం విరార్, బోయిసర్ బుల్లెట్ రైలు స్టేషన్ల మధ్య ఉంది. ఇది పాలెర్ జిల్లాలోని అతి పొడవైన సొరంగాలలో ఒకటి. గతంలో, దేశంలోని మొట్టమొదటి భూగర్భహై-స్పీడ్ రైలు సొరంగం. దాదాపు 5 కిలోమీటర్ల పొడవు, సెప్టెంబర్ 2025లో థానే బికెసి మధ్య పూర్తయింది. ఉద్ధవ్ థాకరే ప్రభుత్వం కారణంగా బుల్లెట్ రైలు 2.5 సంవత్సరాలు ఆలస్యమైందని అశ్విని వైష?వ్ పేర్కొన్నారు. నిర్మాణంలో 90,000 నుండి 100,000 మంది వరకు ఉపాధి పొందుతున్నారు. బుల్లెట్ రైలు పనిచేస్తున్నప్పుడు, ఇది మరింత ఎక్కువ ఉపాధిని సృష్టిస్తుంది. రోడ్లతో పోలిస్తే, ఇది కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను 95% తగ్గిస్తుంది. మొత్తం 508 కిలోమీటర్ల కారిడార్‌లో శబ్ద అవరోధాలను ఏర్పాటు చేస్తారు. ఈ ట్రాక్ 350 కిలోమీటర్ల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ముంబై-అహ్మదాబాద్ కారిడార్‌కు కీలకమైన ఈ ప్రాజెక్టు పురోగతిలో ఇది ఒక ప్రధాన మైలురాయి.

హై-స్పీడ్ రైలు కారిడార్ మొత్తం పొడవు ఎంత?

ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్ మొత్తం పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 27.4 కిలోమీటర్లు సొరంగాలుగా నిర్మిస్తున్నారు. వీటిలో 21 కిలోమీటర్లు భూగర్భసొరంగాలు, 6.4 కిలోమీటర్లు భూమి పైన ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో భాగంగా మొత్తం ఎనిమిది పర్వత సొరంగాలను నిర్మిస్తున్నారు. ఈ పర్వత సొరంగాలలో ఏడు మహారాష్ట్రలో ఉన్నాయి, మొత్తం 6 కిలోమీటర్ల పొడవు, గుజరాత్‌లోని ఒక పర్వత సొరంగం 350 మీటర్ల పొడవు ఉంది.

మహారాష్ట్రలో పర్వత సొరంగాల పురోగతిః

1 (820 మీటర్లు): 15% పని పూర్తయింది
2 (228 మీ): ప్రాథమిక పనులు జరుగుతున్నాయి.
3 (1,403 మీటర్లు): 35.5 శాతం పూర్తయింది
4 (1,260 మీటర్లు): 31% పనులు పూర్తయ్యాయి
5 (1,480 మీటర్లు): 55% పూర్తయింది, జనవరి 2, 2026న పురోగతి
6 (454 మీటర్లు): 35% పని పూర్తయింది
7 (417 మీటర్లు): 28% పూర్తయింది

5 సొరంగం పని ఎన్ని నెలల్లో పూర్తవుతుంది?

5 సొరంగం రెండు చివర్ల నుండి తవ్వడం జరిగింది. దాదాపు 18 నెలల్లో పూర్తయింది. సొరంగం నిర్మాణంలో ఆధునిక డ్రిల్, బ్లాస్ట్ టెక్నాలజీని ఉపయోగించారు. తవ్వకం సమయంలో నేల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించడానికి వీలు కల్పించింది. అవసరమైన విధంగా షాట్‌క్రీట్, రాక్ బోల్ట్‌లు, లాటిస్ గిర్డర్‌లు వంటి భద్రతా మద్దతులను ఏర్పాటు చేశారు. సొరంగం నిర్మాణ సమయంలో వెంటిలేషన్, అగ్ని భద్రత, సురక్షితమైన కదలికతో సహా అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించబడ్డాయి. బ్రేక్‌త్రూ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్విని వైష?వ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన "భారత్ మాతా కీ జై" నినాదాలు చేశారు. మహారాష్ట్రలో గత థాకరే ప్రభుత్వ హయాంలో బుల్లెట్ రైలు ప్రాజెక్టుపై అడ్డంకులు ఏర్పడ్డాయని, దీనివల్ల ఆలస్యమైందని, కానీ ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే మంత్రి పేర్కొన్నారు.

భయపెట్టేస్తోన్న గోల్డ్, సిల్వర్ ధరలు.. గోల్డ్ ప్రియులకు ఇక ద..ద..దరువు..దరువే.! ఇప్పుడే కొనకపోతే

గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు గమనిస్తున్నారా? ఒక్కోరోజు ధరలు అమాంతం పెరుగుతున్నాయ్. ఒక్కోరోజు అనూహ్యంగా ఢమాల్‌మంటున్నాయి. ఈ కన్‌ఫ్యూజన్‌లో లక్షో, పదిలక్షలో పెట్టి బంగారమో, వెండో కొన్నాక వాటి రేటు పడిపోతే గుండెల్లో ఎక్కడో చివుక్కుమంటుంది. మరి ఇంతకీ తాజాగా గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయంటే.? ఒకరోజు ఎగుడు.. ఒకరోజు దిగుడు.. పబ్లిక్ బ్రెయిన్‌తో గోల్డ్, సిల్వర్ రేట్స్ గేమ్స్ ఆడుతున్నాయి. అమాంతం ఎందుకు స్పీడ్ అందుకుంటున్నాయ్? అంతలోనే ఎందుకు బ్రేక్ పడుతున్నాయ్? పదిరోజుల్లోనే ఫజిల్‌గా మారిన లోహాల ధరలు కొత్త సంవత్సరంలో ఎలా ఉండబోతున్నాయి. అలాగే ఇవాళ బులియన్ మార్కెట్‌లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయి. ఇప్పుడు చూసేద్దాం. సాధారణంగా అంతర్జాతీయ పరిణామాలు సరిగ్గా ఉండి ఉంటే.. ఈ మెటల్స్ ధరల్లో మార్పులు పెద్దగా ఉండేవి కాదు. కానీ అమెరికాలో ఆర్థిక పరిణామాలు, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు ఈ మెటల్స్ ధరల పెరుగుదలకు ఊతం అందిస్తున్నాయి. రెండు రోజుల క్రితం ఇన్వెస్టర్లు లాభాలు స్వీకరించంతోపాటు లాంగ్ పొజిషన్ల నుంచి వెనక్కి తగ్గడంతో ఈ గోల్డ్, సిల్వర్ ధరలు యూటర్న్ తీసుకున్నాయి. అయితే ఇప్పుడు మరోసారి ధరలు ఆకాశాన్ని చూస్తున్నాయ్. తాజాగా ఒక్క రోజులోనే భారీగా పెరిగాయి. శుక్రవారం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1140 మేరకు పెరగగా.. కిలో వెండి ధర రూ. 4 వేలు పెరిగింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో వెండి, బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.? హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,36,200 ఉండగా.. 22 క్యారెట్ల బంగారం రూ. 1,24,850గా కొనసాగుతోంది. బెంగళూరు, ముంబై, కోల్‌కతాలోనూ ఇదే ధరలు ఉన్నాయి. ఇక చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1,37,240గా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 1,25,800గా ఉంది. అటు ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,36,350గా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 1,25,000గా కొనసాగుతోంది. ఇక సిల్వర్ ధరల విషయానికొస్తే.. ఇప్పటికే కేజీపై రూ. 4 వేలు పెరిగిన ధర.. రూ. 3 లక్షల దగ్గరకు క్రమంగా చేరుతోంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ. 2.60 లక్షలు కాగా.. చెన్నైలోనూ ఇదే ధర కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, పూణేలో కిలో వెండి ధర రూ. 2.42 లక్షలుగా ఉంది. మరోవైపు 2026 చివరికి 10 గ్రాముల బంగారం ధర లక్షన్నరకు చేరుతుందని.. లక్షా 60వేలు కూడా దాటే చాన్స్ ఉందని గోల్డ్‌మన్ శాక్స్ సంస్థ చెప్తోంది. అంతర్జాతీయ అనిశ్చితులు, అమెరికా టారిఫ్‌లు, గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడుల పెరుగుదల లాంటి కారణాలతో బంగారం ధరలు పెరగనున్నాయి. వాస్తవానికి.. గోల్డ్ రేట్ ఈ ఏడాది 70శాతం పైగానే పెరిగింది. ఈ రేంజ్‌లో 1979లో 120 శాతం పెరిగినట్లు రికార్డులు చెప్తున్నాయి. 2024 డిసెంబర్ 31న పది గ్రాముల బంగారం 78వేల 950రూపాయలు ఉంటే 2025 ఏప్రిల్ 22న లక్ష రూపాయలు దాటి రికార్డ్‌లు సృష్టించింది.

రూ.18 సిగరెట్ ఇకపై రూ.72.. ఫిబ్రవరి నుంచి కొత్త ధరలు..

తాగాలంటే పది సార్లు ఆలోచించాల్సిందే బాసూ

ఫిబ్రవరి 1వ తేదీ నుంచి సిగరెట్ తాగాలంటే ఇక ఒకసారి ఆలోచించాల్సిందే. సిగరెట్ల ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, జీఎస్టీ రేట్లు పెంచడమే దీనికి కారణం. వీటిని ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. సిగరెట్లు, బీడీలు తాగే అలవాటు మీకు ఉందా..? అయితే వాటికి మీరు ఖర్చు పెట్టే బడ్జెట్ భారీగా పెరగనుంది. ఎందుకంటే త్వరలో సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు భారీగా పెరగనున్నాయి. పొగాకు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పెంచడం, దీనికి సంబంధించి ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల్లో ఎక్సైజ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడంతో వాటి ధరలు ఆమాంతం పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నంచి కొత్త జీఎస్టీ రేట్లను కేంద్రం అమలు చేయనున్నట్లు నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి నుంచి ధరలు ఆకాశాన్నంటనున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక పెద్ద మొత్తంలో వదిలించుకోవాల్సిందే.

ఎక్సైజ్ సుంకం భారీగా పెంపు

పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం 25 శాతం నుంచి 100 శాతానికి పెరగనుంది. సిగరెట్లపై వెయ్యి కర్రలకు రూ.200 నుంచి రూ.735 వరకు ఎక్సైజ్ సుంకం పెరగనుంది. సిగరెట్ రకం, పొడవును బట్టి ఈ ధర రూ.2,700 నుంచి రూ.11 వేల వరకు ఉంటుంది. దీని వల్ల సిగరెట్లు, సిగార్లు, గుట్కా, నమిలే పొగాకు లాంటి ధరలన్నీ ఊహించనంతగా పెరగనున్నాయి. ఇక నమిలే పొగాకుపై పన్నులు 25 శాతం నుంచి 100 శాతం వరకు, గుట్కా, పొగాకుపై 25 శాతం నుంచి 40 శాతం వరకు, ధూమాపానం కోసం ఉపయోగించే పైపులు, పొగాకు మిశ్రమాలపై 60 శాతం నుంచి 300 శాతం వరకు పన్ను రేట్లు పెరగనున్నాయి.

సిగరెట్ ధర ఎంత పెరుగుతుందంటే..?

జీఎస్టీ, ఎక్సైజ్ సుంకం రేట్లు పెంచడం వల్ల ప్రస్తుతం రూ.18గా ఉన్న సిగరెట్ ధర ఏకంగా రూ.72కు పెరుగుతుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో సిగరెట్ తాగాలంటే ఇక ఆలోచించాల్సిందే. ఇప్పటివరకు ఒక్కొ సిగరెట్ ధర రూ.20లోపే ఉంటుండటంతో తక్కువ ధరే కదా అని చాలామంది తాగుతున్నారు. కొత్తగా దీనిని చాలామంది అలవాటు చేసుకుంటున్నారు. ఇప్పుడు భారీగా రేట్లు పెరగనుండటంతో సిగరెట్ తాగాలంటే భారీగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీంతో చాలామంది అలవాటు మానుకునే పరిస్థితి కూడా ఏర్పడే అవకాశముంది. ఎక్సైజ్ సుంకం, జీఎస్టీ రేట్లు ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుండటంతో కంపెనీలన్నీ సిగరెట్ల ధరలను పెంచేందుకు సిద్ధమవుతున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి మారిన సిగరెట్ల ధరలను మనం చూడవచ్చు.

రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలో డబ్బులు పడేది అప్పుడే.. ఒక్కొక్కరికి..

పీఎం కిసాన్ 22వ విడత నిధుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ స్కీమ్ 22వ విడత నిధులు త్వరలో విడుదల కానున్నాయి. ఫిబ్రవరి 2026 నాటికి మీ ఖాతాల్లో రూ.2,000 జమ అయ్యే అవకాశం ఉంది. అయితే మీ %వ-ఖ్జ%, భూమి రికార్డుల అప్‌డేట్ పూర్తి కాకపోతే డబ్బులు రావు. పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దేశంలోని కోట్లాది మంది చిన్న, సన్నకారు రైతులకు ఆర్థిక ఆసరాగా నిలుస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం తదుపరి విడతకు రంగం సిద్ధమవుతోంది. 2026 కొత్త సంవత్సరం ప్రారంభమైన వేళ, రైతులందరూ ఇప్పుడు 22వ విడత నిధుల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ప్రకటించనప్పటికీ, గత రికార్డులను పరిశీలిస్తే ప్రతి నాలుగు నెలలకు ఒక విడతను విడుదల చేస్తారు. దీని ప్రకారం.. 2026 ఫిబ్రవరి నెలలో 22వ విడత నగదు రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం విజయవంతంగా 21 వాయిదాలను పంపిణీ చేసింది.

పథకం నేపథ్యం ప్రయోజనాలు

2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6,000 ఆర్థిక సాయం అందుతుంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. దాదాపు 9 కోట్ల మందికి పైగా రైతులకు లబ్ది చేకూరనుంది. విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు ఖర్చుల కోసం రైతులకు సాయం అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం

మీ ఖాతాలో డబ్బులు జమ కావాలంటే ఇవి పాటించండి

చాలా సందర్భాల్లో చిన్న చిన్న పొరపాట్ల వల్ల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావు. 22వ విడత ఎటువంటి ఆటంకం లేకుండా అందాలంటే రైతులు ఈ క్రింది పనులు పూర్తి చేయాలి పూర్తి చేయడం: మీ %భూవీ% కిసాన్ ఖాతాకు %వ-ఖ్జ% తప్పనిసరిగా పూర్తి చేయాలి. ఇది ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని సీఎస్సీ కేంద్రాల్లో చేయవచ్చు.

ఆధార్ సీడింగ్: మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ కార్డ్ లింక్ అయి ఉండాలి.

భూమి రికార్డుల ధృవీకరణ : మీ భూమి వివరాలు పోర్టల్‌లో అప్‌డేట్ అయి ఉండాలి.

వివరాల తనిఖీ: PM కిసాన్ అధికారిక పోర్టల్‌లో మీ పేరు, బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోండి. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, పారదర్శకంగా సాగుతున్న ఈ పథకం గురించి ఏవైనా సందేహాలుంటే అధికారిక వెబ్‌సైట్ ``pmkisan.gov.in`` ను సందర్శించవచ్చు. పెరుగుతున్న సాగు ఖర్చుల దృష్ట్యా, కేంద్రం అందించే ఈ రూ.2,000 సాయం రైతులకు గొప్ప ఊరటనిస్తుంది. ఫిబ్రవరి నాటికి నిధులు విడుదలయ్యే సూచనలు కనిపిస్తుండటంతో రైతులు తమ %ఖ్జ%, ఇతర ఫార్మాలిటీలను ముందే పూర్తి చేసుకోవడం ఉత్తమం.

అప్పట్లో 5 పైసలే.. లక్షను రూ. 6 కోట్లు చేసిన లచ్చిందేవి స్టాక్.. ఈ పెన్నీ స్టాక్ మీ దగ్గరుందా..

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు అనేవి కచ్చితంగా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే, ఆచితూచి అడుగులు వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం కళ్లు చెదిరే లాభాలు అందుతుంటాయి. ఇందుకోసం ఎన్నో ప్రణాళికలు, నిపుణుల సలహాలు తీసుకోవాల్సి ఉంటుంది. తాజాగా ఓ పెన్నీ స్టాక్ మైండ్ బ్లోయింగ్ లాభాలతో పెట్టుబడుదారులకు షాకచ్చింది. స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని మ్యాజిక్స్ జరుగుతుంటాయి. అప్పట్లో కేవలం 5 పైసలు మాత్రమే ఉన్న ఒక షేర్, కేవలం ఐదేళ్లలోనే ఇన్వెస్టర్ల తలరాతను మార్చేసింది. అదే ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్. ఒకప్పుడు చిల్లర నాణెం విలువ కూడా లేని ఈ స్టాక్, నేడు మల్టీబ్యాగర్‌గా మారి లక్షాధికారులను కోటీశ్వరులుగా మార్చేసింది. ఆ అదుతే ప్రయాణం తాలూకు విశేషాలు చూస్తే కచ్చితంగా కళ్లు చెదరాల్సిందే.

ముఖ్యమైన గణాంకాలు (The Mind-Boggling Stats):

ఒక చిన్న పెట్టుబడి ఐదేళ్లలో ఎలా పెరిగిందో ఈ గణాంకాలు చూస్తే ఆశ్చర్యం కలగక మానదు:

5 ఏళ్ల క్రితం (2020-21) ఈ షేర్ ధర కేవలం రూ. 0.05 (5 పైసలు)గా ఉంది. అయితే, ఇందులో ఆనాడు ఓ వ్యక్తి రూ.1,00,000 (లక్ష) పెట్టుబడి పెట్టి వదిలిస్తే.. ప్రస్తుతం (2025-26) ఈ షేర్ ధర విలువ రూ. 30.00లుగా మారింది.అంటే సదరు వ్యక్తి పెట్టిన రూ. 1 లక్ష పెట్టుబడి ఏకంగా రూ. 6,00,00,000 (6 కోట్లు)గా మారేదన్నమాట.

గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?

గమనిక: ఇది కేవలం షేర్ ధర పెరగడమే కాకుండా, మధ్యలో కంపెనీ ప్రకటించే స్టాక్ స్ప్లిట్స్ బోనస్ షేర్ల వల్ల కలిగే ప్రయోజనం కూడా ఉందని గమనించాలి.

ఆసక్తికరమైన విషయాలు (Interesting Facts):

అనూహ్య వృద్ధి: ఈ కంపెనీ షేర్ విలువ ఐదేళ్లలో దాదాపు 60,000% పైగా పెరిగింది. సాధారణంగా బ్లూచిప్ కంపెనీలు ఇలాంటి వృద్ధి సాధించడానికి దశాబ్దాల కాలం పడుతుంది. రంగం మార్పు: ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ తొలుత ఒక రకమైన వ్యాపారంలో ఉన్నప్పటికీ, తర్వాత ఆహార శుద్ధి సేంద్రీయ ఉత్పత్తుల రంగంలోకి ప్రవేశించి తన వ్యాపారాన్ని విస్తరించింది. నిలకడైన లాభాలు: కేవలం ఊహాగానాలతోనే కాకుండా, కంపెనీ ఆర్థిక ఫలితాలు కూడా మెరుగుపడటంతో ఇన్వెస్టర్లలో నమ్మకం పెరిగింది. మల్టీబ్యాగర్ ప్రయాణం: 2023-24 కాలంలో ఈ స్టాక్ వరుసగా అప్పర్ సర్క్యూట్లను తాకుతూ వార్తల్లో నిలిచింది.

ఇన్వెస్టర్లు నేర్చుకోవాల్సిన పాఠాలు:

1. ఓపికే పెట్టుబడి: 5 పైసల వద్ద ఉన్నప్పుడు కొన్న ఇన్వెస్టర్లు, మధ్యలో వచ్చే ఒడిదుడుకులకు భయపడకుండా ఐదేళ్ల పాటు హోల్డ్ చేయడం వల్లే ఈ స్థాయిలో లాభాలు పొందారు.

2. పెన్నీ స్టాక్ రిస్క్: ఇలాంటి లాభాలు చూసి అన్ని పెన్నీ స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరం. 100 పెన్నీ స్టాక్స్‌లో ఒకటి మాత్రమే ఇలాంటి 'మల్టీబ్యాగర్' అవుతుంది, మిగిలినవి కనుమరుగయ్యే అవకాశం ఉంది.

3. ఫండమెంటల్స్ ముఖ్యం: కంపెనీ అప్పులు తీర్చుకుంటూ, లాభాల బాటలో పయనిస్తుంటేనే ఆ స్టాక్ ఎక్కువ కాలం రాణిస్తుంది.

ఇంటిగ్రేటెడ్ ఇండస్ట్రీస్ కథ స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక అదుతేం. సరైన సమయంలో సరైన స్టాక్‌ను గుర్తించి, మొండిగా వేచి ఉంటే మార్కెట్ కల్పవృక్షంలా మారుతుందని ఈ షేర్ నిరూపించింది. అయితే, కొత్త ఇన్వెస్టర్లు ఇలాంటి స్టాక్స్‌లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం శ్రేయస్కరం.

రూ.24 వేల SIPతో రూ.6 కోట్లు సంపాదించాలంటే.. ఎంత టైమ్ పడుతుంది? ఎలా ఇన్వెస్ట్ చేయాలంటే?

దీరికాలికంగా సంపదను సృష్టించడానికి మ్యూచువల్ ఫండ్లలో SIPలు ఉత్తమ మార్గం. ద్రవ్యోల్బణ ప్రభావాన్ని అధిగమించడానికి స్టెప్-అప్ SIP లను ఉపయోగించడం ముఖ్యం. నెలవారీ చిన్న పెట్టుబడులు, క్రమశిక్షణతో కూడిన విధానం ద్వారా, మీ ఆర్థిక లక్ష్యాలను సాధించవచ్చు. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. దీరికాలంలో సంపదను నిర్మించడం అంటే కేవలం అధిక రాబడి ఇచ్చే వాటిలో పెట్టుబడి పెట్టడం మాత్రమే కాదు. క్రమశిక్షణ కలిగిన పెట్టుబడి అలవాట్లను అవలంబించడం. పదవీ విరమణ వంటి దీరికాలిక లక్ష్యాల కోసం పెట్టుబడి పెట్టాలనుకునే వారికి మ్యూచువల్ ఫండ్లలో %ూ్రా%లు (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు) ప్రాధాన్యతనిచ్చే పద్ధతిగా మారాయి. ఈక్విటీలతో కొద్ది మొత్తంలో బంగారాన్ని కలిపి, పెట్టుబడిని చాలా కాలం పాటు నిర్వహిస్తే, నెలవారీగా చేసే చిన్న పెట్టుబడి కూడా కాలక్రమేణా గణనీయమైన మూలధనాన్ని పెంచుతుంది. మీరు ప్రతి నెలా రూ.24,000 పెట్టుబడి పెడుతుంటే, ఈ మొత్తాన్ని ఆరు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో దాదాపు సమానంగా విభజించారు. పరాగ్ పారిఖ్ ఫ్లెక్సికాప్, కోటక్ మల్టీక్యాప్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ రిటైర్మెంట్ ప్యూర్ ఈక్విటీ ఫండ్, ఇన్వెస్కో ఇండియా లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్, బంధన్ స్మాల్ క్యాప్. ప్రతి ఫండ్‌లోని %ూ్రా% దాదాపు రూ.4,001లో ఇన్వెస్ట్ చేశారు. ఆప్టిమా మనీ మేనేజర్స్ %వీణ% పంకజ్ మథ్‌పాల్ ప్రకారం 22 సంవత్సరాలు ఈక్విటీ పెట్టుబడికి అనువైనది. ఈ లెక్కన సగటు వార్షిక రాబడి 12 శాతం అని ఊహిస్తే, మీ ప్రస్తుత %ూ్రా% రూ.24,000, 22 సంవత్సరాలలో సుమారు రూ.3 కోట్లు కావచ్చు. అయితే ద్రవ్యోల్బణం ఇంత సుదీరె కాలంలో డబ్బు వాస్తవ విలువను గణనీయంగా తగ్గిస్తుంది. ఇక్కడే స్టెప్-అప్ %ూ్రా%ల ప్రాముఖ్యత వస్తుంది. ప్రతి సంవత్సరం %ూ్రా% మొత్తాన్ని 10 శాతం పెంచితే, అదే పెట్టుబడి 22 సంవత్సరాలలో సుమారు రూ.6 కోట్లకు చేరుకుంటుంది. ఆదాయం సాధారణంగా కాలక్రమేణా పెరుగుతుంది, కాబట్టి %ూ్రా%లను పెంచడం ఒక ముఖ్యమైన భాగం.

పాకిస్థాన్ కంటే రెట్టింపు బంగారం ఆర్‌బీఐ కంటే ఎక్కువగా కొనుగోలు చేస్తూ రికార్డు సృష్టిస్తున్న కంపెనీ!

క్రిప్టో మార్కెట్‌లో ట్రేడింగ్ చేసేవారికి ఇది ఒక 'సేఫ్ హెవెన్' (సురక్షిత ప్రాంతం) లాంటిది. లాభాలను దాచుకోవడానికి.. ఉదాహరణకు, మీరు బిట్‌కాయిన్ కొన్నారు.. దాని ధర పెరిగింది. ఆ లాభం పోకుండా ఉండాలంటే, వెంటనే దానిని ఖాణులోకి మార్చుకుంటారు.. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేబుల్‌కాయిన్ జారీ చేసే క్రిప్టో సంస్థ 'టీథర్' తన గోల్డ్ రిజర్వ్‌తో ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. టీథర్ వద్ద ఉన్న బంగారు నిల్వలు ఇప్పుడు రికార్డు స్థాయిలో 132 టన్నులకు చేరుకున్నాయి. గత ఏడాది కాలంలోనే ఈ కంపెనీ తన బంగారు నిల్వలను రెట్టింపు చేసుకోవడం విశేషం.

రికార్డు స్థాయిలో కొనుగోళ్లు:

ఈ ఏడాది మార్చి త్రైమాసికంలో టీథర్ సుమారు 6 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయగా, అంతకుముందు త్రైమాసికంలో ఏకంగా 27 టన్నుల బంగారాన్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ స్థాయిలో బంగారం సేకరించడంలో టీథర్.. భారతదేశ సెంట్రల్ బ్యాంక్ ఆర్‌బీఐ (=దీ×)ని కూడా మించిపోయింది. గతేడాది భారతీయ రిజర్వ్ బ్యాంక్ కేవలం 4 టన్నుల బంగారం కొనుగోలు చేయగా, 2024లో ఇప్పటివరకు 72.6 టన్నులను సేకరించింది. అయితే దేశాల సెంట్రల్ బ్యాంకులతో పోలిస్తే ఒక ప్రైవేట్ సంస్థ ఇంత భారీగా బంగారం నిల్వ చేయడం చర్చనీయాంశంగా మారింది.

పాకిస్థాన్ కంటే రెట్టింపు:

టీథర్ వద్ద ఉన్న 132 టన్నుల బంగారం విలువ సుమారు 19.8 బిలియన్ డాలర్లు. మన పొరుగు దేశమైన పాకిస్థాన్ వద్ద ప్రస్తుతం కేవలం 65 టన్నుల బంగారం మాత్రమే ఉండగా, టీథర్ వద్ద దానికి రెట్టింపు నిల్వలు ఉన్నాయి. ఒకవేళ టీథర్ కనుక ఒక దేశం సెంట్రల్ బ్యాంక్ అయి ఉంటే, ప్రపంచంలోనే అత్యధిక బంగారు నిల్వలు కలిగిన టాప్ 20 దేశాల జాబితాలో నిలిచేది. టీథర్ అనేది అమెరికన్ డాలర్ విలువకు సమానంగా ఉండేలా రూపొందించిన ఒక స్టేబుల్‌కాయిన్. దీనిని 'డిజిటల్ డాలర్' అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం మార్కెట్‌లో సుమారు 189.5 బిలియన్ డాలర్ల విలువైన టీథర్ టోకెన్లు చెలామణిలో ఉన్నాయి. కేవలం బంగారం మాత్రమే కాకుండా ఈ కంపెనీ వద్ద 7 బిలియన్ డాలర్ల విలువైన బిట్‌కాయిన్లు (దీ‰ఎశీఱఅ) కూడా ఉన్నాయి.

టెథర్ ఎలా పనిచేస్తుంది?

మీరు ఒక 'టెథర్' కాయిన్ కొనాలంటే, ఆ కంపెనీకి ఒక డాలర్ ఇవ్వాలి. వారు ఆ డాలర్‌ను తమ బ్యాంకు రిజర్వులో భద్రపరిచి, మీకు ఒక డిజిటల్ టోకెనఇస్తారు. మీ వద్ద ఉన్న డిజిటల్ టోకెన్‌ను ఎప్పుడైనా తిరిగి ఇచ్చేసి, మీ డాలర్‌ను మీరు తీసుకోవచ్చు. ఇటీవలి వార్తల ప్రకారం, ఈ కంపెనీ తమ వద్ద ఉన్న డాలర్లకు భద్రతగా కేవలం నగదునే కాకుండా భారీగా బంగారం (+శీశ్రీ.ఎ), బిట్‌కాయిన్లను కూడా నిల్వ చేస్తోంది.

దీనిని ఎందుకు ఉపయోగిస్తారు?

క్రిప్టో మార్కెట్‌లో ట్రేడింగ్ చేసేవారికి ఇది ఒక 'సేఫ్ హెవెన్' (సురక్షిత ప్రాంతం) లాంటిది. లాభాలను దాచుకోవడానికి.. ఉదాహరణకు, మీరు బిట్‌కాయిన్ కొన్నారు.. దాని ధర పెరిగింది. ఆ లాభం పోకుండా ఉండాలంటే, వెంటనే దానిని ఖాణులోకి మార్చుకుంటారు.ఒక దేశం నుండి ఇంకో దేశానికి డాలర్లు పంపాలంటే బ్యాంకుల ద్వారా చాలా సమయం పడుతుంది. అలాగే ఫీజులు ఎక్కువగా ఉంటాయి. కానీ ఖాణు ద్వారా ప్రపంచంలో ఎక్కడికైనా నిమిషాల్లో పంపవచ్చు.

దీనిని 'డిజిటల్ డాలర్' అని ఎందుకు అంటారు?

ఇది ఫిజికల్ నోటు రూపంలో ఉండదు. కేవలం కంప్యూటర్ కోడ్ రూపంలో (బ్లాక్‌చైన్ నెట్‌వర్క్‌పై) ఉంటుంది. కానీ దీని విలువ డాలర్‌తో సమానం కాబట్టి, దీనిని క్రిప్టో ప్రపంచంలో డిజిటల్ డాలర్‌గా పిలుస్తారు. టెథర్ అనేది ఒక ప్రైవేట్ కంపెనీ ద్వారా నిర్వహించబడుతుంది. ప్రభుత్వ సెంట్రల్ బ్యాంకులు జారీ చేసే కరెన్సీకి ఉన్నంత గ్యారెంటీ దీనికి ఉండదు. అయితే, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రిప్టో లావాదేవీల్లో అత్యధికంగా వాడబడుతున్న కాయిన్ ఇదే. ఒక్క మాటలో చెప్పాలంటే క్రిప్టో ప్రపంచంలో ఎప్పుడూ విలువ తగ్గని, డాలర్‌తో సమానమైన కరెన్సీయే ఈ 'టెథర్ (USDT)µ.

త్రీ వీలర్ ఎలక్ట్రిక్ స్కూటర్.. మైలేజీ చూస్తే ఆశ్చర్యపోతారు!

సురక్షితమైన, సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కోరుకునే వారికి ఈ మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక గొప్ప ఎంపిక. ముఖ్యంగా స్కూటర్ నడపడం కొత్తగా నేర్చుకునే వారికి, తక్కువ అనుభవం ఉన్నవారికి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక.. ఈ రోజుల్లో ఎలక్ట్రిక్ స్కూటర్లు బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. అంతేకాకుండా అన్ని వయసుల వారు సులభంగా, సౌకర్యవంతంగా నడపగలిగే మోడళ్లను కంపెనీలు పరిచయం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో హిందుస్థాన్ పవర్ కేలా సన్స్, స్కూటర్ నడపడం కొత్తగా నేర్చుకునేవారి కోసం, వృద్ధుల కోసం, సాధారణ స్కూటర్లు నడపడం కష్టంగా భావించే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక ప్రత్యేకమైన మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఈ స్కూటర్‌కు రెండు వెనుక చక్రాలు ఉండటం వల్ల ఇది ఇతర స్కూటర్ల కంటే భిన్నంగా ఉంటుంది. దీని ప్రయోజనం ఏమిటంటే, దీనికి బ్యాలెన్స్ అవసరం లేదు. అందువల్ల ఈ స్కూటర్‌ను ఎవరైనా సులభంగా నడపవచ్చు. ఇది పాఠశాల విద్యార్థుల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ ఈ స్కూటర్‌ను అత్యవసరమైనదిగా చేస్తుంది.

సౌకర్యవంతమైన స్కూటర్:

ఈ ఎలక్ట్రిక్ స్కూటర్‌లో అత్యంత ఆకర్షణీయమైన అంశం దాని సౌకర్యవంతమైన సీటు. వెనుక సీటును సోఫా లాగా, ఇరువైపులా ఆర్మ్‌రెస్ట్‌లతో రూపొందించారు. ఈ సీటు చాలా సౌకర్యవంతంగా ఉండి, సుదీర్ఘ ప్రయాణాలలో కూడా అలసటను తగ్గిస్తుంది. అంతేకాకుండా ఇది సామాను పెట్టుకోవడానికి కూడా తగినంత స్థలాన్ని అందిస్తుంది.

డిజైన్, ఫీచర్లు:

డిజైన్, ఫీచర్ల పరంగా చూస్తే ఇందులో రాజుణ హెడ్‌లైట్, ఫైబర్‌గ్లాస్ బాడీ, 10-అంగుళాల అల్లాయ్ వీల్స్, డిస్క్ బ్రేకులు ఉన్నాయి. ఈ స్కూటర్‌లో ముందు వెనుక వేర్వేరు సీట్లు ఉన్నాయి. వీటిని అవసరాన్ని బట్టి సర్దుబాటు చేసుకోవచ్చు. రెండు సీట్లకు ఆర్మ్‌రెస్ట్‌లు, సౌకర్యవంతమైన కుషనింగ్ ఉండటం వల్ల ప్రయాణం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.

పూర్తిగా ఛార్జ్ చేస్తే ఎంత దూరం వెళ్తుంది?

బ్యాటరీ, పనితీరు విషయానికి వస్తే.. ఇది 60ఎ 32ఖూష్ట్ర బ్యాటరీతో వస్తుంది. కావాలనుకుంటే దీనిని లిథియం-అయాన్ బ్యాటరీకి అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఈ స్కూటర్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే సుమారు 50 నుండి 60 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదు. అలాగే దీనికి దాదాపు 4 గంటల సమయం పడుతుంది. దీని ధర సుమారు రూ.1.20 లక్షలు ఉంటుందని అంచనా. ఇలాంటి పరిస్థితిలో సురక్షితమైన, సులభమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కోరుకునే వారికి ఈ మూడు చక్రాల ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక గొప్ప ఎంపిక. ముఖ్యంగా స్కూటర్ నడపడం కొత్తగా నేర్చుకునే వారికి, తక్కువ అనుభవం ఉన్నవారికి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక అద్భుతమైన ఎంపిక.

పీఎం కిసాన్ 23వ విడత ఎప్పుడు? రూ.2,000 మీ అకౌంట్‌లో పడాలంటే ఈ పనులు తప్పనిసరి!

పీఎం కిసాన్ 22వ విడతను మార్చి 13, 2026న ప్రధానమంత్రి విడుదల చేశారు. సాధారణంగా ప్రతి నాలుగు నెలలకు ఒక విడత విడుదలవుతుంది. అయితే ఇప్పుడు రాబోయే విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ విడత.. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద దేశంలోని కోట్లాది మంది రైతులు తదుపరి విడత కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే 22 విడతల డబ్బును రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఇప్పుడు 23వ విడత (23rd Installment) వంతు వచ్చింది. అయితే ఈ డబ్బులు మీ ఖాతాలోకి సజావుగా రావాలంటే కొన్ని నిబంధనలు పాటించడం తప్పనిసరి.

23వ విడత ఎప్పుడు రావచ్చు?

పీఎం కిసాన్ 22వ విడతను మార్చి 13, 2026న ప్రధానమంత్రి విడుదల చేశారు. సాధారణంగా ప్రతి నాలుగు నెలలకు ఒక విడత విడుదలవుతుంది. ఆ లెక్కన 23వ విడత నిధులు జూన్ లేదా జూలై 2026 మధ్యలో రైతుల ఖాతాల్లో జమ అయ్యే అవకాశం ఉంది.

డబ్బులు ఆగిపోకుండా ఉండాలంటే ఏం చేయాలి?

చాలామంది రైతులకు కొన్ని చిన్న పొరపాట్ల వల్ల రూ.2,000 జమ కావడం లేదు. మీ ఖాతాలోకి డబ్బులు రావాలంటే ఈ కింది పనులు పూర్తి చేశారో లేదో ఒకసారి చూసుకోండి:

ఇ-కేవైసీ (వ-KYC) తప్పనిసరి:

పీఎం కిసాన్ పోర్టల్‌లో ఇ-కేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే నిధులు అందుతాయి. మీరు దీన్ని పీఎం కిసాన్ వెబ్‌సైట్ ద్వారా లేదా దగ్గరలోని సీఎస్‌సీ (జూజ) సెంటర్‌కు వెళ్లి బయోమెట్రిక్ ద్వారా పూర్తి చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాకు ఆధార్ కార్డు లింక్ అయి ఉండాలి. అంతేకాకుండా, మీ ఆధార్‌లోని వివరాలు, బ్యాంక్ ఖాతాలోని వివరాలు ఒకేలా ఉండాలి. అలాగే భూమి రికార్డుల ధృవీకరణ తప్పనిసరి. రైతులు తమ భూమికి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. ల్యాండ్ సీడింగ్ 'నో' (చీశీ) అని ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులను సంప్రదించి దాన్ని సరిచేసుకోవాలి.

మీ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి:

పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ జూఎఎఅయిఅ.స్త్రశీజ.అఅ సందర్శించండి.

»Know Your Status పై క్లిక్ చేయండి.

మీ రిజిస్ట్రేషన్ నంబర్ ఎంటర్ చేసి, గెట్ డేటా (Get Data) క్లిక్ చేస్తే మీ విడతల వివరాలు కనిపిస్తాయి.

డీమార్ట్ బంపర్ ఆఫర్స్ వేసవి సెలవుల షాపింగ్ ఇక మీ బడ్జెట్‌లోనే ఒకటి కొంటే ఒకటి ఉచితం!

కిరాణా సామాగ్రిపై ఎంఆర్‌పీ కంటే దాదాపు 50% వరకు తగ్గింపు లభిస్తోంది. కూల్ డ్రింక్స్, పానీయాలపై కూడా ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయి. ఈ వేసవిలో మీ బడ్జెట్‌ను దాటకుండా షాపింగ్ చేయాలనుకుంటే డీమార్ట్ మీకు సరైన వేదిక. మధ్యతరగతి ప్రజల షాపింగ్ అడ్డా డీమార్ట్ (D Mart). వేసవి సెలవుల సందర్భంగా భారీ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. కిరాణా సామాగ్రి నుంచి మొదలుకొని లగేజీ బ్యాగులు, దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువుల వరకు అన్నింటిపై అదిరిపోయే డీల్స్ అందిస్తోంది.

సెలవుల షాపింగ్ కోసం ప్రత్యేక ఆఫర్లు:

వేసవి సెలవుల్లో ప్రయాణాలు చేసే వారి కోసం లగేజీ బ్యాగులు, ట్రాలీ బ్యాగులపై డీమార్ట్ భారీ తగ్గింపునిస్తోంది.

ట్రాలీ బ్యాగులు: వీటి ధరలు కేవలం రూ.1799 నుంచే ప్రారంభమవుతున్నాయి. అలాగే కాలేజీ బ్యాగులు కూడా తక్కువలోనే లభిస్తున్నాయి. విద్యార్థుల కోసం స్టైలిష్ బ్యాగులు రూ.699 ప్రారంభ ధరతో లభిస్తున్నాయి.

ఆట వస్తువులు: పిల్లల కోసం టాయ్స్, ఆట వస్తువుల ఎంఆర్‌పీ (MRP)పై కనీసం 12% తగ్గింపు లభిస్తోంది.

వేసవి ప్రత్యేక వస్తువులు:

ఎండల తీవ్రత దృష్ట్యా నీళ్ల బాటిళ్లు, ఐస్ క్రీమ్ ట్రేలు, కూలర్లు వంటి వేసవి అవసరమైన వస్తువులను డీమార్ట్ అతి తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చింది. ఇక దుస్తులపై కూడా భారీ డిస్కౌంట్లు లభిస్తున్నాయి. మార్కెట్ ధరలతో పోలిస్తే డీమార్ట్‌లో వస్త్రాల ధరలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇక చిన్నపిల్లల దుస్తులు కేవలం 149

నుంచే ప్రారంభం అవుతుండగా, పెద్దల దుస్తులు రూ.199 ప్రారంభ ధరతో కాటన్, లేత రంగు దుస్తులు అందుబాటులో ఉన్నాయి.

ఒకటి కొంటే ఒకటి ఫ్రీ (Buy 1 Get 1 Free):

డీమార్ట్ ఈసారి కొన్ని బ్రాండెడ్ వస్తువులపై 'ఒకటి కొంటే ఒకటి ఉచితం' ఆఫర్ ప్రకటించి కస్టమర్లను ఆకట్టుకుంటోంది:

డవ్ (Dove) హెయిర్ ఫాల్ రెస్క్యూ షాంపు.

పార్క్ అవెన్యూ పర్ఫ్యూమ్ స్ప్రేలు.

సబ్బులు: డర్మీ కూల్ మెంతోల్, లిరిల్ లైమ్ రష్ సోపులపై ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి. అలాగే స్నాక్స్ ఐటమ్స్‌పైతో పాటు మరికొన్ని వస్తువులను కూడా ఒకటి కొంటే ఒకటి ఫ్రీగా అందిస్తున్నారు.

కిరాణా సామాగ్రిపై ఎంఆర్‌పీ కంటే దాదాపు 50% వరకు తగ్గింపు లభిస్తోంది. కూల్ డ్రింక్స్, పానీయాలపై కూడా ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయి. ఈ వేసవిలో మీ బడ్జెట్‌ను దాటకుండా షాపింగ్ చేయాలనుకుంటే డీమార్ట్ మీకు సరైన వేదిక.

ఏపీ లిక్కర్ స్కామ్‌లో విస్తుపోయే వాస్తవాలు మధ్యం మాఫియా మైండ్ బ్లాక్ రంగంలోకి ఐటీ!

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. రాష్ట్ర పోలీసుల దర్యాప్తు, ఈడీ విచారణల తర్వాత ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ రంగంలోకి దిగడంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భారీ స్థాయిలో పన్ను ఎగవేత, నగదు అక్రమ మళ్లింపు జరిగిందన్న పక్కా సమాచారంతో అధికారులు లోతైన విచారణ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు ఇప్పుడు కీలక మలుపు తిరిగింది. రాష్ట్ర పోలీసుల దర్యాప్తు, ఈడీ ఎస్ఎఫ్ఐఓ విచారణల తర్వాత ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ (×ు) రంగంలోకి దిగడంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భారీ స్థాయిలో పన్ను ఎగవేత, నగదు అక్రమ మళ్లింపు జరిగిందన్న పక్కా సమాచారంతో అధికారులు లోతైన విచారణ ప్రారంభించారు. ఈ కుంభకోణం విలువ దాదాపు రూ. 3,500 కోట్లు ఉంటుందని ప్రాథమిక అంచనా. ఇందులో సుమారు రూ. 2,000 కోట్ల వరకు లెక్కల్లో చూపని నగదు సృష్టించినట్లు ఆదాయపన్ను శాఖ అనుమానిస్తోంది. ప్రతి మద్యం బ్రాండ్‌పై 15 నుంచి 20 శాతం వరకు కిక్‌బ్యాక్స్ వసూలు చేసినట్లు సమాచారం. కేవలం ఈ కమీషన్ల రూపంలోనే నెలకు 70 నుంచి ?80 కోట్ల వరకు అక్రమ సొమ్ము చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిందితులు నగదు తరలింపు కోసం అత్యంత రహస్య పద్ధతులను పాటించినట్లు దర్యాప్తు సంస్థలు నిర్ధారణకు వచ్చాయి. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, నానక్రామ్‌గూడ వంటి విలాసవంతమైన ప్రాంతాలను కేంద్రాలుగా మార్చుకున్నారు. అక్రమ నగదును హవాలా మార్గాల్లో దుబాయ్ వంటి విదేశాలకు మళ్లించినట్లు ఆధారాలు లభిస్తున్నాయి. ముడి సరుకుల మోసం: బాటిళ్లు, క్యాప్‌ల కొనుగోలులో మార్కెట్ ధర కంటే 3 నుండి 5 రెట్లు ఎక్కువ రేటు చూపించి, ఆ అదనపు మొత్తాన్ని బ్లాక్ మనీగా మార్చినట్లు దర్యాప్తులో తేలింది. డిజిటల్ ఆధారాలు దొరక్కుండా నిందితులు అంతర్జాతీయ నంబర్లు, సిగ్నల్, వాట్సాప్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లను వాడారు. అయినప్పటికీ, కొరియర్ నెట్‌వర్క్, మధ్యవర్తుల ద్వారా జరిగిన నగదు కదలికలను ఐటీ అధికారులు గుర్తించారు. నకిలీ ఇన్వాయిసులు సృష్టించిన డిస్టిల్లరీలు, ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెషనల్స్, మధ్యవర్తులకు ఐటీ శాఖ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. భారీగా ఎగవేసిన పన్నుతో పాటు పెనాల్టీలను వసూలు చేసేందుకు ఆదాయపు పన్ను శాఖ సిద్ధమవుతోంది. దీంతో ఈ స్కామ్‌లో మరిన్ని పెద్ద తలకాయల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద ఈ లిక్కర్ స్కామ్ నిందితులకు ఐటీ శాఖ నోటీసులు జారీ చేసి కీలక నిందితులపై పన్ను వసూళ్లకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.

ఉత్కంఠ రేపుతూన్న ముంబై బెట్టింగ్ మార్కెట్ అంచనాలు ఐదు రాష్ట్రాల్లో ట్రెండ్ ఏమిటి?

ఎన్నికల ఫలితాల వేళ, దేశవ్యాప్తంగా రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు గడువు దగ్గరపడుతున్న కొద్దీ, అటు ఎగ్జిట్ పోల్స్, ఇటు ముంబై బెట్టింగ్ మార్కెట్ అంచనాలు హీటెక్కిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో నెలకొన్న ఉత్కంఠ ఇప్పుడు దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. ఎన్నికల ఫలితాల వేళ, దేశవ్యాప్తంగా రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కు గడువు దగ్గరపడుతున్న కొద్దీ, అటు ఎగ్జిట్ పోల్స్, ఇటు ముంబై బెట్టింగ్ మార్కెట్ అంచనాలు హీటెక్కిస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో నెలకొన్న ఉత్కంఠ ఇప్పుడు దేశం దృష్టిని ఆకర్షిస్తోంది.

బెంగాల్‌లో కాషాయ దళం చరిత్ర సృష్టించేనా?

పశ్చిమ బెంగాల్‌లో మొత్తం 294 స్థానాలకు గాను మెజారిటీ మార్కు 148. ముంబై బెట్టింగ్ మార్కెట్ అంచనాల ప్రకారం, ఈసారి భారతీయ జనతా పార్టీ 175-185 స్థానాలు గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసే దిశగా ఉంది. అదే జరిగితే, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ పదేళ్ల పాలనకు ముగింపు పలకడమే కాకుండా, బెంగాల్ మట్టిపై బీజేపీ సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. మమతా బెనర్జీ 127-132 స్థానాలకే పరిమితమవుతారని బుకీలు పందాలు కాస్తున్నారు. నందిగ్రామ్ వంటి కీలక స్థానాల్లో సువేందు అధికారి హవా కొనసాగుతుందని బెట్టింగ్ రాయుళ్లు నమ్మకంగా ఉన్నారు.

తమిళనాడులో 'దలపతి' ఎంట్రీ..?

తమిళనాడు రాజకీయాల్లో ఎప్పుడూ లేని విధంగా ముక్కోణపు పోటీ కనిపిస్తోంది. మొత్తం 234 స్థానాల్లో డీఎంకే 145-155 స్థానాలతో మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అంచనాలు చెబుతున్నాయి. అయితే, ఈసారి అందరి కళ్లు నటుడు విజయ్ స్థాపించిన టీవీకే పైనే ఉన్నాయి. విజయ్ పార్టీ 7-9 స్థానాలు సాధిస్తుందని ప్రాథమిక అంచనాలు ఉన్నప్పటికీ, యువత ఓట్లు చీలితే ఫలితాలు తలకిందులయ్యే అవకాశం ఉంది. అటు ఏఐఏడీఎంకే కేవలం 45-65 సీట్లకే పరిమితం కావొచ్చని మార్కెట్ జోస్యం చెబుతోంది.

అస్సాం, కేరళలో పాత రికార్డుల ప్రక్షాళన!

అస్సాంలో బీజేపీ ఆధిపత్యం చెక్కుచెదరనట్లు కనిపిస్తోంది. ముఖ్యమంత్రి హిమంత బిస్వ శర్మ నేతృత్వంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం దిశగా దూసుకెళ్తోంది. 126 స్థానాల్లో బీజేపీ కూటమికి 85-92 సీట్లు వచ్చే అవకాశం ఉండగా, కాంగ్రెస్ 34-38 స్థానాలకే

సరిపెట్టుకోవచ్చని బుకీలు అంచనా వేస్తున్నారు. ఈ దిశగా బెట్టింగ్ జోరందుకుంది. మరోవైపు, దశాబ్దాల సంప్రదాయాన్ని కొనసాగిస్తూ కేరళ ఓటరు మళ్లీ మార్పు కోరుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఎల్‌డీఎఫ్‌కు షాక్ ఇస్తూ, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 78-85 స్థానాలతో అధికారాన్ని చేజిక్కించుకోనుందని బుకీలు అంచనా వేస్తున్నారు. ఇక్కడ బీజేపీ 2-3 స్థానాలు గెలుచుకుంటాయని భావిస్తున్నారు.

రామ్ పోతినేని నెక్స్ట్.. సరైన ప్లాన్ తోనే రంగంలోకి దిగుతున్నారా?

వరుస ప్రయోగాలు చేసినప్పటికీ అనుకున్న రేంజ్ లో సక్సెస్ లు అందుకోలేకపోయిన టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్.. ఇప్పుడు తన నెక్స్ట్ మూవీపై చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ఆంధ్రా కింగ్ తాలుకా సినిమా తర్వాత రామ్ పూర్తిగా కొత్త వేలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఆంధ్రా కింగ్ తాలుకా సినిమా కథ పరంగా ప్రశంసలు అందుకున్నా.. బాక్సాఫీస్ వద్ద మాత్రం ఆశించిన ఫలితం ఇవ్వలేకపోయింది. దీంతో రామ్ తన కెరీర్ పై మరింత ఫోకస్ పెట్టినట్లు సమాచారం. గతంలో మాస్, యాక్షన్, కమర్షియల్ ఫార్ములాలతో వరుస సినిమాలు చేసిన ఆయన.. ఇప్పుడు కేవలం హీరోగా మాత్రమే కాకుండా కథల ఎంపిక, మేకింగ్ విషయంలో కూడా కంప్లీట్ గా ఇన్వాల్వ్ అవుతున్నారట. ఆ గ్యాప్ లో పలువురు దర్శకులు చెప్పిన కథలు విన్న రామ్.. చివరకు తనకిష్టమైన దిశలో కథను తానే సిద్ధం చేసుకున్నారని టాక్ వినిపిస్తోంది. మొదటగా లోకేష్ కనగరాజ్ శిష్యుడు విఘ్నేశ్ దర్శకత్వంలో ఓ సినిమా చేసే ఆలోచన జరిగినట్లు ప్రచారం సాగింది. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా మొదలయ్యాయని వార్తలు వచ్చాయి. అయితే ఆ తర్వాత ఆ సినిమా ముందుకు సాగలేదని, విఘ్నేశ్ తప్పుకున్నారని వినికిడి. దీంతో ఇప్పుడు రామ్ పూర్తిగా తన సొంత ఆలోచనతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తన స్ట్రెంత్స్, ప్రేక్షకులు తనలో చూడాలనుకునే అంశాలు ఏంటో బాగా అర్థం చేసుకున్న రామ్.. అదే దిశగా యాక్షన్ థ్రిల్లర్ జోనర్ లో కథను సిద్ధం చేశారట. అంతేకాదు ఆ సినిమాకు తానే దర్శకత్వం వహించే అవకాశాలు కూడా ఉన్నాయని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు హీరోగా మాత్రమే కనిపించిన రామ్.. ఇప్పుడు మెగాఫోన్ పట్టేందుకు ఆసక్తి చూపుతున్నారనే వార్త అభిమానుల్లో ఆసక్తి పెంచుతోంది. ఎందుకంటే గత కొన్నేళ్లుగా స్టార్ హీరోలు కూడా తమ సినిమాల మేకింగ్ లో కీలక పాత్ర పోషిస్తున్నారు. అదే తరహాలో రామ్ కూడా తన విజన్ ను తెరపై చూపించాలని భావిస్తున్నారట. కొత్త ప్రాజెక్ట్ ను భారీ స్థాయిలో తెరకెక్కించే ప్లాన్ జరుగుతోందని సమాచారం. స్టైలిష్ యాక్షన్ ఎలిమెంట్స్, కొత్త టెక్నికల్ ట్రీట్మెంట్ తో రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట. ముఖ్యంగా రామ్ తన నెక్స్ట్ సినిమాలో పూర్తిగా కొత్త లుక్ లో కనిపించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. పాత్ర కోసం ఫిజికల్ ట్రాన్స్ఫార్మేషన్ పై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు టాక్. ఇక సినిమాను స్రవంతి మూవీస్ బ్యానర్ పై నిర్మించే అవకాశాలు కనిపిస్తున్నాయి. రామ్ సోదరుడు కృష్ణ చైతన్య నిర్మాణ బాధ్యతలు చూసే అవకాశం ఉందని సమాచారం. గతంలో కూడా రామ్ తన సినిమాల విషయంలో ప్రొడక్షన్ టీమ్ తో కలిసి చాలా యాక్టివ్ గా పనిచేసిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు కూడా అలాగే మరింత కంట్రోల్ తో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నారట. ఆ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన మే 15న వచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. దీంతో అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది. వరుస ఫ్లాప్స్ తర్వాత రామ్ కెరీర్ కు ఆ సినిమా చాలా కీలకమని చెప్పాలి. అందుకే ఈసారి ఎలాంటి తొందరపడకుండా.. పక్కా ప్లానింగ్ తోనే రంగంలోకి దిగుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

దృశ్యం ఫ్రాంచైజీ ప్లానేంటి? మరింత ఇంట్రెస్టింగ్ కంటెంట్ ఉందా?

సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్ లో ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ప్రత్యేక స్థానం సంపాదించిన దృశ్యం ఫ్రాంచైజీ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ఇప్పటికే ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేసిన రెండు పార్టుల తర్వాత.. ఇప్పుడు దృశ్యం 3పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ తో ఆసక్తి మరింత పెరిగింది. అదే సమయంలో ఆ ఫ్రాంచైజీ ఇక్కడితో ముగుస్తుందా? లేక ఇంకా కొనసాగుతుందా? మరింత ఇంట్రెస్టింగ్ కంటెంట్ డైరెక్టర్ వద్ద ఉందా? అనేది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. దర్శకుడు జీతూ జోసెఫ్ తెరకెక్కిస్తున్న దృశ్యం 3 ఈసారి మరింత డార్క్, ఇంటెన్స్ మోడ్‌లో ఉండబోతుందనే ట్రైలర్ ద్వారా క్లియర్ గా తెలుస్తోంది. గత రెండు భాగాల్లో పోలీసుల దర్యాప్తు చుట్టూ కథ తిరిగితే.. ఈసారి మీడియా ఇన్వెస్టిగేషన్ కథలో కీలక అంశంగా మారింది. వరుణ్ ప్రభాకర్ కేసు వెనుక నిజాలు వెలికితీయడానికి ఇద్దరు యంగ్ జర్నలిస్టులు రంగంలోకి దిగినట్లు చూపించడం ఆసక్తి రేకెత్తిస్తోంది. జార్జ్ కుట్టి కుటుంబంపై మళ్లీ అనుమానాలు మొదలవుతుండగా.. మీడియా విచారణతో పరిస్థితులు మరింత క్లిష్టంగా మారినట్లు ట్రైలర్ లో హైలైట్ చేశారు. కుటుంబాన్ని కాపాడుకోవడానికి జార్జ్ కుట్టి మరోసారి ఎంత దూరమైనా వెళ్లేందుకు సిద్ధమవుతున్నాడనే విషయం స్పష్టమవుతోంది. ప్రతి సీన్ ను ఉత్కంఠభరితంగా కట్ చేయడంతో ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది.మోహన్ లాల్ పుట్టినరోజు సందర్భంగా మే 21న సినిమాను గ్రాండ్ గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ డబ్బింగ్ వెర్షన్లు కూడా అదే రోజు విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక హిందీలో అజయ్ దేవగన్ హీరోగా రూపొందుతున్న దృశ్యం 3ని అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు బాలీవుడ్ లో టాక్ వినిపిస్తోంది. తెలుగు ప్రేక్షకుల్లో కూడా ఆ సినిమాపై ఆసక్తి తక్కువేమీ కాదు. వెంకటేష్, మీనా కాంబినేషన్‌లో వచ్చిన దృశ్యం, 'దృశ్యం 2కు మంచి ఆదరణ లభించింది. అయితే మూడో భాగం విషయంలో మాత్రం ఇంకా స్పష్టత లేదు. వెంకటేష్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో తెలుగు రీమేక్ ఆలస్యమవుతోందని వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ముందుగా మలయాళ వెర్షన్ డబ్బింగ్ రూపంలో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఇక ఇప్పుడు అసలు చర్చ అంతా దృశ్యం ఫ్రాంచైజీ భవిష్యత్తుపైనే నడుస్తోంది. మొదటి భాగం థియేటర్లలో సంచలనం సృష్టించగా.. రెండో భాగం ఓటీటీలో విడుదలై కూడా అదే స్థాయిలో ప్రేక్షకాదరణ దక్కించుకుంది. ఇప్పుడు మూడో భాగాన్ని మళ్లీ థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించడం ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే.. ఆ నిర్ణయం వర్కౌట్ అయ్యే అవకాశాలు గట్టిగా కనిపిస్తున్నాయి.

అయితే దృశ్యం 3తో కథ ముగుస్తుందా? అన్న ప్రశ్నకు మాత్రం ఇంకా స్పష్టమైన సమాధానం లేదు. దర్శకుడు జీతూ జోసెఫ్ ఇప్పటివరకు ఆ విషయంపై అధికారికంగా స్పందించలేదు. కానీ మోహన్ లాల్ మాత్రం ఇది చివరి భాగమని ఇప్పుడే అనుకోవద్దని చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో బట్టి ఫ్రాంచైజీ కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అయితే ఫ్రాంచైజీని కొనసాగించాలంటే కేవలం ట్విస్టులు మాత్రమే కాదు.. అదే స్థాయి ఎమోషన్, కథలో బలం కూడా అవసరం. ఇంట్రెస్టింగ్ పాయింట్స్ ఇంకా అవసరం. ఆడియన్స్ అంచనాలకు తగ్గట్టు మరింత ఉత్కంఠ రేపే స్టోరీ రాసుకుంటే క్లిక్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు దృశ్యం సినిమాలకు అదే పెద్ద బలంగా నిలిచింది. మరి మూడో పార్ట్ తర్వాత మేకర్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి లేక ఇప్పటికే తీసుకున్నారేమో అన్నది తెలియాల్సి ఉంది.

పొట్టి ఫ్రాకులో గుబులు గుబులుగా ఆ చూపులేంటి?

సోగ కళ్లతో సూటిగా చూస్తూ.. చిట్టి పొట్టి ఫ్రాకులో సెగలు పుట్టిస్తూ.. ఉత్తరాది సోయగం సయీ మంజ్రేకర్ చేస్తున్న హంగామా మామూలుగా లేదు. ట్రెడిషనల్ గాళ్ లా కనిపిస్తూనే హీట్ పెంచడంలో ఈ బ్యూటీ తర్వాతేనని ప్రూవ్ అవుతోంది. తాజాగా సోషల్ మీడియాలో ఈ భామ షేర్ చేసిన ఫోటోలు వైరల్ గా మారుతున్నాయి. థై అందాలతో మైమరిపిస్తూ.. గుబులు రేపే చూపులతో కుర్రకారు మతులు చెడగొడుతోంది. అటు ట్రెడిషనల్ లుక్ లో పద్ధతిగా కనిపిస్తూనే.. ఇటు గ్లామర్ షోలోనూ తగ్గేదేలే అన్నట్లుగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో సందడి చేస్తోంది. ప్రణవ్ ఫోటోగ్రఫీలో వచ్చిన ఈ ఫోటోలు చూస్తుంటే సయీ తన అందంతో కొత్త గ్లామర్ గోల్స్ సెట్ చేస్తోందనిపిస్తోంది. సయీ మంజ్రేకర్ సినీ ప్రయాణం 2012లో -కాక్‌స్పర్శ- అనే మరాఠీ చిత్రంతో ప్రారంభమైంది. అయితే ఈ భామకు అసలైన బ్రేక్ ఇచ్చింది మాత్రం బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్. 2019లో వచ్చిన -దబాంగ్ 3- చిత్రంలో ఖుషీ చౌతాలా పాత్రలో మెరిసి అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినా సయీ నటనకు మంచి మార్కులే పడ్డాయి. ఫలితంగా ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ నటి (డెబ్యూ) విభాగంలో నామినేషన్‌ను కూడా దక్కించుకుని తన సత్తా చాటుకుంది. టాలీవుడ్ విషయానికి వస్తే.. 2022లో వరుణ్ తేజ్ సరసన -గని- చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినా.. నటిగా మంచి గుర్తింపు తెచ్చింది. ఆ తర్వాత రామ్ పోతినేని నటించిన -స్కంద- చిత్రంలోనూ నటించింది. అయితే ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడటంతో సయీకి తెలుగులో ఒక సాలిడ్ హిట్ అవసరమైంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవాలని నేర్చుకుంది. సయీ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన ఏకైక తెలుగు చిత్రం -మేజర్-. అడివి శేష్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ బయోపిక్‌లో ఇషా అగర్వాల్‌గా సయీ అద్భుతమైన నటనను కనబరిచింది. విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా 2022లో అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాలలో ఒకటిగా నిలిచి తన కెరీర్‌కు గట్టి పునాది వేసింది. ఈ చిత్రంతో తెలుగు, హిందీ భాషల్లో మంచి క్రేజ్ లభించింది. తన సహజసిద్ధమైన నటనతో ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేయడంలో సయీ ఎల్లపుడూ సఫలమైంది.- డైరెక్టర్ సయీ మంజ్రేకర్ సింగర్ గురు రంధావా సరసన -కుచ్ ఖట్టా హో జాయ్- అనే చిత్రంలోను నటించింది. అటు గ్లామర్ ఫోటో షూట్లతో సోషల్ మీడియాలో ఫాలోయింగ్‌ను పెంచుకుంటూనే.. ఇటు విభిన్నమైన ప్రాజెక్టులతో తన కెరీర్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తోంది. కేవలం అందం మాత్రమే కాదు.. అభినయం కూడా ఉన్న నటిగా ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. భవిష్యత్తులో ఈ ఉత్తరాది భామ మరిన్ని తెలుగు చిత్రాల్లో మెరిసే అవకాశం ఉంది. అయితే తన కెరీర్ బెస్ట్ ఇంకా అందుకోవాల్సి ఉంది. టాలీవుడ్ లేదా బాలీవుడ్ లో అగ్ర హీరోల సరసన వరుస చిత్రాలలో మెరవడమే గాక సరైన బ్లక్ బస్టర్లు అందుకుంటే సయీ కెరీర్ నెక్స్ట్ లెవల్ కి చేరుకుంటుంది. అప్పటివరకూ కాస్త ఓపిగ్గా వేచి చూడల్సిందే.

మిల్కీ వైట్ బ్యూటీ.. జస్ట్ వ్వావ్ స్టన్నింగ్

మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వైట్ టాప్ - డెనిమ్ జీన్స్‌లో ఈ ముంబై భామ అదిరిపోయే ఫోజులతో చెలరేగిపోయింది. లూజ్‌గా వదిలేసిన ఫ్రీస్టైల్ హెయిర్.. క్రీగంటి చూపులతో కవ్విస్తూ.. అలా సొగసుగా గోళ్లు కొరుకుతూ మిల్కీ ఇచ్చిన ఫోజులు కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తున్నాయి. నడుము సొగసును ఎలివేట్ చేసేలా టాప్‌ను నెమ్మదిగా జరుపుతూ.. వెనక్కి చేతులు మడిచి సోగ్గా నిలబడి తమన్నా ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆ చినుగుల డెనిమ్ జీన్.. నడుము - థై భాగంలో కర్వ్‌లను హైలైట్ చేసేలా కత్తిరించిన తీరు ఆ ఫ్యాషనిస్టా ఐడియాకు ఫిదా అవ్వాల్సిందే. ఈ ఫోటోలపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. తమన్నా స్వయంగా -మై మామా గేవ్ ఇట్ టు మీ- అంటూ క్యాప్షన్ ఇవ్వగా... సెలబ్రిటీలు కూడా ఫిదా అయిపోతున్నారు. ప్రముఖ నటి కుశా కపిల, షిబానీ అక్తర్ వంటి వారు తమన్నా లుక్‌ను చూసి -అబ్సెస్డ్-, -జస్ట్ వ్వావ్.. స్టన్నింగ్- అంటూ కామెంట్లతో ముంచెత్తారు. ప్రియుడు విజయ్ వర్మతో బ్రేకప్ అయ్యాక తమన్నా తన పూర్తి సమయాన్ని కెరీర్‌పైనే వెచ్చిస్తోందని.., ఈ గ్లామర్ ఫోటోషూట్లు తన కొత్త ప్రయాణానికి సంకేతాలని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. వృత్తిపరంగా చూస్తే... తమన్నా ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ఆసక్తికరమైన దశలో ఉంది. ఒకవైపు కమర్షియల్ సినిమాలతో మెప్పిస్తూనే.. మరోవైపు నటిగా తనలోని కొత్త కోణాలను ఆవిష్కరించే ప్రయోగాత్మక చిత్రాలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా సిద్ధాంత్ చతుర్వేది సరసన నటిస్తున్న -వి. శాంతారాం- బయోపిక్‌లో అలనాటి నటి జయశ్రీ పాత్రలో తమన్నా కనిపించబోతుండటం విశేషం. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన తమన్నా లుక్ పాతకాలపు సౌందర్యాన్ని గుర్తుచేస్తూ భారీ అంచనాలను పెంచింది. 2026 తమన్నాకు అత్యంత కీలకమైన ఏడాది. సిద్ధార్థ్ మల్హోత్రాతో చేస్తున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ -వీ-వన్ - ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్- పై చాలా హోప్స్ పెట్టుకుంది. తమిళ సినిమా పురుషన్ చిత్రీకరణ దశలో ఉంది. వి.శాంతారామ్ టైటిల్ తో రూపొందుతున్న బయోపిక్ లోను తమన్నా కీలక పాత్రను పోషిస్తోంది. ఇప్పటికే విడుదలైన -ఓ రోమియో- బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని సాధించకపోయినా ఇందులో తమన్నా అందచందాలకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. ప్రస్తుతం కొన్ని చిత్రాలు షూటింగ్ పూర్తయినప్పటికీ విడుదలకు ఆలస్యం కావడం అభిమానులను కొంత నిరీక్షణకు గురిచేస్తోంది. హిందీ -క్వీన్- చిత్రానికి రీమేక్‌గా తెరకెక్కిన -దట్ ఈజ్ మహాలక్ష్మి-, నవాజుద్దీన్ సిద్ధిఖీతో కలిసి నటించిన -బోలే చుడియాన్-' వంటి సినిమాలు పలు కారణాల వల్ల ల్యాబ్‌కే పరిమితమయ్యాయి. అయినా నిరుత్సాహపడకుండా ప్రస్తుతం తమిళంలో విశాల్ సరసన -పురుషన్- అనే చిత్రంతో పాటు మరికొన్ని భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2026లో ఈ చిత్రాలన్నీ వరుసగా థియేటర్లలో సందడి చేయనున్నాయి.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com